కమ్యూనిజం


సంపుటి 45

సంచిక 10

2020 అక్టోబరు

సైద్ధాంతిక మాసపత్రిక

533



ఈ సంచికలో . . .

హుకుంచంద్ జెయిన్

బ్రిటిష్ వారు అణచివేసిన ప్రథమ భారత స్వాతంత్ర్య యుద్ధం నిజమైన "జాతీయ" స్వాతంత్ర్య సమరమని చెప్పడానికి మరొక ఉదాహరణను పేర్కొనవచ్చు. ఆ పోరాటంలో పాల్గొన్న హిందూ విప్లవనాయకుల అంగరక్షకులో, మంత్రులో, ముస్లింలు; ముస్లిం విప్లవ నాయకుల మంత్రులో, సేనానులో హిందువులు. దీన్ని బట్టి ఆ పోరాటం మన జాతీయ సమైక్య భావానికి ప్రతీక అని చెప్పవచ్చు.

ఆ పోరాటంలో పాల్గొన్న మరొక హిందూ- ముస్లిం జంట లాలా హుకుంచంద్ జెయిన్, మీరా మునీర్‌బేగ్. స్వాతంత్ర్య పోరాటంలో వీరిద్దరిపై కసివల్ల, వీరిని ఉరితీసిన తరువాత వీరిద్దరి అంత్యక్రియలను కూడా విచిత్రమైన పద్ధతిలో బ్రిటిష్ ప్రభుత్వం ఎలా జరిపిందో ఈ వ్యాసం చివరిలో బోధపడుతుంది.

లాలా హుకుంచంద్ జెయిన్ ఇప్పటి హర్యానా రాష్ట్రంలోని హిస్సార్ జిల్లాలో హంసి అనేచోట 1816లో జన్మించాడు. ఈయన పర్షియన్ భాషలో పండితుడు. గణిత శాస్త్రంలో నిష్ణాతుడు. ఈ రెంటిలో పెక్కు గ్రంథాలను రచించాడు కూడా. ఈయన పాండిత్యానికి అలరి, మొగల్ చక్రవర్తి రెండవ బహదూర్‌షా తన దర్బారులో ఒక ఉన్నతాధికారిగా నియమించాడు.

హుకుంచంద్ జెయిన్ పెద్ద భూస్వామి. అయితే, ఆయన తన సంపద పెంచుకొనడానికి ప్రయత్నించలేదు. దాన్ని దాన ధర్మాలకు వినియోగించి మంచిని పెంచుకొనడానికి ప్రయత్నించాడు.

1841లో హుకుంసింగ్‌ను రెండవ బహదూర్‌షా ఆయన స్వీయ ప్రాంతంలో పరిపాలకుడుగా నియమించాడు.

పదహారు సంవత్సరాలు ఆ పదవిలో వున్న తరువాత హుకుంసింగ్‌కు ఢిల్లీ నుంచి విప్లవ శంఖారావాలు వినిపించాయి. బ్రిటిష్ ప్రభుత్వాన్ని భారతదేశం నుంచి పారద్రోలడానికి ప్రయత్నం జరుగుతున్నదని తెలిసి, ఆయన 1856లో ఢిల్లీ చేరుకున్నాడు. నిజానికి, ఆ విప్లవంలో ఆయన పాల్గొనకుండా తన పదవిలోనే వుండిపోవచ్చు. కాని, దేశభక్తి గల హుకుంసింగ్ ఒక ప్రక్క తనకు అత్యంత గౌరవాస్పదుడైన రెండవ బహదూర్ షా జీవన్మరణ సమస్యలో మునిగి, బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడానికి సన్నాహాలు చేస్తుండగా, తాను స్వస్థానంలో కడుపులో చల్ల కదలకుండా భోగభాగ్యాలు అనుభవిస్తూ కూర్చోలేకపోయాడు.

ఢిల్లీలోని మొగల్ కోర్టులో విప్లవ నాయకుల సమావేశం జరిగింది. దానిలో వీరమరాఠా తాంతియాతోపే మొదలైన విప్లవోద్యమ అతిరథ మహారథులందరు పాల్గొన్నారు. దానిలో



హుకుంసింగ్ కూడా పాల్గొన్నాడు. తన హర్యానా ప్రాంతంలో విప్లవాన్ని నిర్వహించగలనని హుకుంసింగ్ శంఖారావం చేశాడు. ఆయనకు సైనికులను, ఆయుధ సామగ్రిని బహదూర్‌షా ప్రభృతులు వాగ్దానం చేశారు.

స్వస్థలం హంసి చేరగానే హుకుంసింగ్ కార్యరంగంలోకి దూకాడు. సైనికులను తనకు తానుగా సమకూర్చుకున్నాడు. అయితే, బహదూర్‌షా నుంచి అనుకున్న సహాయం అందలేదు. అయినా, ఆయన అధైర్యపడక, తన చిన్న సేనతోటే బ్రిటిష్ సైన్యాలను ఎదుర్కొన్నాడు. వారి రవాణా మార్గాలను, వార్తాసదుపాయాలను ఛేదించాడు. తన సైనికుల వద్ద వున్నవి సాధారణ ఆయుధాలే. అయినా, బ్రిటిష్ సైన్యాలకు తీవ్రమైన నష్టాన్ని వాటిల్లజేశాడు.

ఈ పోరాటంలో ఆయనకు బాసటగా నిలిచినవాడు తోటిదేశభక్తుడు మీర్జా మునీర్ బేగ్. హుకుంసింగ్‌కు, మీర్జాకు ప్రాణ స్నేహం. ఈయన వలెనే ఆయన కూడా సాహసికుడైన దేశభక్తుడు. ఇద్దరూ అసహాయ శూరులే. తమ సైనికుల సంఖ్య తరుగుతున్నా, వెలుపలినుంచి సహాయం అందకపోయినా, బ్రిటిష్ వారి నుంచి తాము స్వాధీనపరచుకున్న భూభాగాలను కాపాడుతూ తిరోగమించకుండా వున్న చోటనే నిలబడ్డారు.

తమకు వెంటనే సహాయం పంపాలని, లేకపోతే తాము బ్రిటిష్ సైన్యాలను ఎదుర్కోడం కష్టమని హుకుంసింగ్, మీర్జా కలసి ఢిల్లీకి బహదూర్‌షాకు లేఖ వ్రాశారు. కాని, అప్పటికి బహదూర్‌షా పని

కమ్యూనిజం

సంపుటి 46 అక్టోబరు 2020 సంచిక 10

విషయ సూచిక

పరాకాష్ఠకు చేరిన మోడీ ఆరాధన

ప్రధాని మోడీ 70వ జన్మదినం సందర్భంగా ఆయన వందిమాగధుల బృందం చేసిన ప్రశంసలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయి. 2014లో ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండీ దేశంలోని కార్పొరేట్ వర్గాల నుండి భారతీయ జనతా పార్టీ నాయకుల వరకు పొగడ్తలు కురిపిస్తూనే ఉన్నారు. వికాస పురుష్, దార్శనికుడు, నవభారత్ నిర్మాత, రైతు బాంధవుడంటూ చేసిన స్తోత్ర పాఠాలు ఇప్పటికీ దేశ ప్రజల చెవుల్లో గింగురుమంటున్నాయి. అయినా 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యుగపురుషుడు, కారణ జన్ముడంటూ చేస్తున్న ప్రచారం మోడీ వ్యక్తి పూజ పరాకాష్ఠకు చేరిందనడానికి నిదర్శనం. మోడీ అహం, బిజెపీ శ్రేణులు చేస్తున్న వ్యక్తి ఆరాధన చూసిన వారికి నాటి ఫాసిస్టులైన హిట్లర్, ముస్సోలిన్, టోజో గుర్తుకు వస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధం సందర్భంగా బెల్స్ చేసిన ప్రచారానికి నేటి మోడీ అనుచరులు సాగిస్తున్న ప్రచారానికి ఏ మాత్రం తేడా లేదు.

చరిత్రలో వ్యక్తి ప్రాధాన్యతను కొట్టి పారేయలేం. కాని ఆ పాత్ర దేశ భవిష్యత్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకుపోయేదిగా ఉండాలి. సామాజిక, రాజకీయ ఆర్థిక రంగాల పురోగమనానికి ప్రేరణగా ఉండాలి.

గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన మోడీ పాలనను నిష్పక్షపాతంగా విశ్లేషించిన వారెవరికైనా మోడీ నిజస్వరూపం స్పష్టమవుతుంది. గుజరాత్ అభివృద్ధిని గురించి ప్రసార మాధ్యమాలు సృష్టించిన ఆర్భాటమే తప్ప వాస్తవం కాదన్నది నిష్ఠురసత్యం. వైబ్రెంట్ గుజరాత్ పేరిట జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సులో 92,000 కోట్లకు వాగ్దానాలొచ్చినా 25 శాతం మాత్రమే ఆదరణ వచ్చినట్లు ఆ రాష్ట్ర పరిశ్రమల శాఖ వెల్లడించింది. అదే విధంగా 2002లో సుమారు 2 వేల మంది ముస్లింలకు ఊచకోత కోసిన ఘటనలు ముఖ్యమంత్రిగా ఉన్న మోడీకి మాయని మచ్చ. పాలనా ధర్మాలను పాటించాలని నాటి ప్రధాని వాజ్‌పాయ్ చెప్పినా ఈ నాటికి ఆ ఘటనలపై పశ్చాత్తాపం ప్రకటించని మోడీని కారణ జన్ముడని భజన చేయడం జాతికే సిగ్గు చేటు.

అదేవిధంగా మోడీ ప్రధానమంత్రిగా ఉన్న ఆరు సంవత్సరాల పాలన దేశాన్ని సంక్షోభం ముంగిటకు తీసుకువచ్చిందనడం నిర్వివాదాంశం. నోట్ల రద్దు, జిఎస్‌టి అమలు ఆర్థిక వ్యవస్థ జవసత్వాలను కుంగదీశాయి. రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, రైతుకు రెట్టింపు ఆదాయం ఎండమావిగా మారాయి. నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగింది. కుల, మత ఘర్షణలు నిత్యకృత్యమయ్యాయి. కొవిడ్‌ను అడ్డం పెట్టుకొని కార్మిక, రైతు వ్యతిరేక బిల్లులు తీసుకువచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలను గుత్త పెట్టుబడుదారులకు కట్టబెడుతున్నాడు. ఇది నవ భారత నిర్మాణమా లేక సంక్షోభ భారతానికి నిదర్శనమా?

ఈ పరిస్థితుల్లో మోడీ వ్యక్తి పూజ దేశంలో నియంతృత్వ, అభివృద్ధి నిరోధక, ఫాసిస్టు శక్తుల పెరుగుదలకు దోహదపడుతుంది. ఇప్పటికే మోడీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేస్తున్నాడు. పార్లమెంటరీ ప్రజాస్వామిక సూత్రాలకు తిలోదకాలిచ్చాడు. దేశాన్ని హిందూ మత రాజ్యాంగంగా మార్చడానికి ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. చివరకు బిజెపీలో సైతం తనకు ఎదురు లేకుండా ఆంతరంగిక ప్రజాస్వామ్యాన్ని సైతం లేకుండా చేశాడు. నేడు జరుగుతున్న పరిణామాలు లౌకిక, సోషలిస్టు, ప్రజాస్వామిక దేశంగా నిలబెట్టడమా లేక నియంతృత్వ, ఫాసిస్టు, మతతత్వ శక్తులకు అప్పగించడమా అన్న సవాల్‌ను విసురుతున్నాయి. లౌకిక, వామపక్ష, ప్రజాస్వామిక శక్తులు ఏ విధంగా స్పందిస్తాయా అన్నది నేటి ప్రశ్న?

కామ్రేడ్ విఐ లెనిన్ సైద్ధాంతిక వారసత్వం

21వ శతాబ్దంలో సోషలిజం కొరకు కార్మిక వర్గ పోరాటాలు

గెన్నడీ జుగనోవ్ (సిపిఆర్ఎఫ్ చైర్మన్)

పార్టు-1

రష్యన్ ఫెడరేషన్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ 10వ ప్లీనరి సందర్భంగా విఐ లెనిన్ సైద్ధాంతిక వారసత్వం - 21వ శతాబ్దంలో సోషలిజం కొరకు కార్మిక వర్గ పోరాటాలు అన్న అంశంపై పార్టీ కేంద్ర కమిటీ చైర్మన్ గెన్నడీ జుగనోవ్ ప్రసంగపాఠం...

గొప్ప సిద్ధాంతాల జీవిత కాలాన్ని శతాబ్దాలు, వేల సంవత్సరాలుగా కొలుస్తారు. అవి సాధారణ ప్రజానీకం ఆశయాలను ప్రతిబింబిస్తాయి. ప్రజల మధ్య జీవిస్తాయి. అందువలననే లెనిన్ సిద్ధాంతాలు చిరకాలం జీవించాయి. విజయాలను సాధించాయి. లెనిన్ 150వ జయంతి సందర్భంగా ఆయన వారసత్వాన్ని గుర్తు చేసుకోవడం, ఆయన సిద్ధాంతాలను అధ్యయనం చేయడం మన కర్తవ్యం. ఆధునిక పరిస్థితుల్లో దానిని సక్రమంగా శక్తిమంతంగా అన్వయింపజేయాలి.

నూతనోత్తేజంతో ముందుకు కదలాలి.

చీకటి అలుముకున్న చరిత్రలో లెనిన్ మేధో వికాసం మానవాళి అభివృద్ధికి నూతన మార్గావిష్కరణకు కాంతి పుంజంలా పనిచేసింది. పెట్టుబడి ప్రపంచం మొత్తాన్ని ఆవరించిన దశలో ఇది జరిగింది. పెట్టుబడి భౌగోళికంగా ఖండాలను వలసలుగా విభజించింది. ప్రజలను, సహజ వనరులను దోపిడీ చేయడానికి అధునాతన వ్యవస్థను ఏర్పాటు చేసింది. పెట్టుబడిదారీ సమర్ధకులు అది ఒక విజయంగా అభివృద్ధికి మార్గంగా ప్రకటించారు. వలస వ్యవస్థ ఫలితాలు కొద్ది మంది బూర్జువా వర్గానికి మాత్రమే లభించాయి. అత్యధిక ప్రజానీకం పేదరికంలోకి నెట్టబడ్డారు. వారిని శక్తి హీనులుగా మార్చారు.

పెట్టుబడిదారీ విధానం 19, 20వ శతాబ్దాలలో సామ్రాజ్యవాద దశలోకి ప్రవేశించింది. పెద్ద, పెద్ద దేశాలు ప్రపంచ దేశాలను పునఃపంపిణీ చేసుకోవడం ప్రారంభమయింది. వాళ్ళ స్థానిక ఘర్షణలను ప్రేరేపించారు. మొదటి ప్రపంచ యుద్ధానికి కారకులయ్యారు. ఆ యుద్ధంలో లక్షల మంది ప్రజలు చనిపోయారు. ఆ సమయంలోనే లెనిన్ గురించి ప్రపంచం తెలుసుకున్నది. గనులు, పొలాలు, యంత్రాలపై పని చేసే లక్షలాది మంది ప్రజల్లో 'శాంతి, రొట్టె, రైతులకు భూమి, కార్మికులకు ఫ్యాక్టరీలు, సోవియట్లకు అధికారం' కావాలని లెనిన్ ఇచ్చిన నినాదం మారుమోగింది. గౌరవ ప్రదమైన సంతోషకరమైన జీవనం కొరకు లెనినిజం ఆశాజ్యోతిగా కనపడింది. లెనిన్ మేధాశక్తి యాదృచ్ఛికంగా తలెత్తలేదు. బోల్షివిజం నిర్మాత ఎత్తైన పీఠంపై నిలబెట్టిన తత్వవేత్త కాదు. వీటన్నింటికి భిన్నమైన వ్యక్తి. పీడన, అజ్ఞానం, అపనమ్మకం అనే సంకెళ్ళ నుండి కార్మిక ప్రజల విముక్తికి జీవితాన్ని త్యాగం చేసిన ఉన్నతుడు లెనిన్. అతను స్నేహితులకు ప్రేమను రాగాలను పంచి పెట్టే వ్యక్తి. శత్రువుకు సింహ స్వప్నం అని వ్లాదిమిర్ మైకోవస్కి రాసాడు. ప్రజల శక్తి సామర్థ్యాలపై విశ్వాసమున్న లెనిన్ తనకు తాను సామాన్య కార్మికుడి నుండి వేరు పడలేదు. పోరాటాలకు వారి నుంచి ఉత్తేజం పొందాడు. వారితో సన్నిహితంగా మెలిగాడు.

కారల్‌మార్క్స్, ఎఫ్-ఎంగెల్స్‌ల గొప్ప సైద్ధాంతిక వారసత్వాన్ని లోతుగా అధ్యయనం చేసి అభివృద్ధి చేశాడు. అదే సమయంలో సమర్ధవంతమైన నిర్మాణ దక్షుడుగా, విప్లవకారుడుగా, నూతన తరహా పార్టీ సృష్టికర్తగా, ప్రపంచంలో ప్రప్రథమంగా సోషలిజాన్ని నిర్మించిన వ్యక్తిగా నిరూపించుకున్నాడు, అనేక శతాబ్దాలుగా వేల మంది నాయకులు, శాస్త్రజ్ఞులు సుందరమైన, మృదుమధురమైన మాటలు చెప్పారు. వాటిని ఎవరూ ఆచరణలో పెట్టలేదు. నీవు (లెనిన్) దానికి మినహాయింపు నీవు అటువంటి మంచి మాటలను చెప్పడం, ఆలోచించడమే కాదు. వాటిని ఆచరణలో పెడతావు. నీవు ఒక నూతన దేశాన్ని సృష్టించావు. నీవు మాకు మార్గం చూపావు, అని చైనాకు చెందిన ప్రముఖ విప్లవకారుడు సన్యేట్‌సేన్ చెప్పారు.

ఆ మాటలు ఎంతో విలువైనవి. మార్క్సిజం – లెనినిజం పిడివాదం కాదు. అన్ని సందర్భాలకు ఉపయోగపడే పత్రం కాదు. దానిని మత గ్రంథంగా ఆలోచిస్తే పొరపాట్లు చేస్తాం. వాస్తవాలను విశ్లేషణ చేయడానికి కమ్యూనిస్టు బోధనలు వడ్డించిన విస్తరిలాంటివి కావని లెనిన్ నొక్కి చెప్పాడు. మార్క్సిజం శాస్త్రీయ సిద్ధాంతం, తాత్విక ఆర్థిక, సామాజిక, రాజకీయ అభిప్రాయాలు కలిసి ఉంటాయి. ప్రపంచాన్ని సహేతుకమైన పద్ధతుల్లో పునర్నిర్మాణం చేయడానికి ఉపయోగపడుతుంది. చరిత్ర, ప్రకృతి శాస్త్రం, తత్వశాస్త్రం, రాజకీయ అర్థశాస్త్రం, కార్మిక వర్గ ఎత్తుగడలకు సంబంధించి గతితార్కిక భౌతికవాద విధానాలను అన్వయింపజేయుట ద్వారా మార్క్స్, ఏంగెల్స్‌లు విప్లవాత్మక ఆలోచనలను ముందుకు తీసుకెళ్లారని లెనిన్ మార్క్సిజం యొక్క సారాంశాన్ని నిర్వచించారు. జీవితం మొత్తంగా దీనిని మార్గంగా ఎంచుకున్నాడు. మెన్షివిజం, ఆర్థికవాదం, చట్టబద్ధ మార్క్సిజం వ్యతిరేక పోరాటంలో గతితార్కిక భౌతికవాద సూత్రాలను ప్రాతిపదికగా తీసుకున్నాడు. కార్మిక వర్గ పార్టీగా ఆర్ఎస్‌డిఎల్‌పిని నిర్మించడంలో అదే విధానాన్ని అవలంభించాడు. రెండవ అంతర్జాతీయ సంస్థలో రివిజనిస్టులను బహిర్గతం చేయుటలోనూ, 1917 ఏప్రిల్‌లో రష్యాలో సోషలిస్టు విప్లవ సమస్య వచ్చినప్పుడు లెనిన్ మార్క్సిజం మౌలిక సూత్రాలను అమలు జరిపాడు.

మార్క్సిజాన్ని కార్యాచరణకు మార్గదర్శిగా అర్థం చేసుకోవడంతో లెనిన్ ప్రజానాయకుడుగా, గొప్ప ఆలోచనాపరుడుగా మారాడు. ఫలితంగా బోల్షివిజాన్ని సృజనాత్మకంగా తీర్చిదిద్దాడు. మార్క్సిస్టు సిద్ధాంతం అసంపూర్ణమైనదిగా, తాకరానిదిగా ఏ మాత్రం మనం చూడరాదని ఆయన గుర్తు చేశారు. మార్క్సిజం శాస్త్రీయమైనదిగా

సోషలిస్టులను విభిన్న కోణాల నుండి ఆలోచింపజేసే సిద్ధాంతమని మనం విశ్వసించామని లెనిన్ స్పష్టం చేశాడు.

ప్రతి అంశాన్ని కూలంకషంగా అధ్యయనం చేయాలన్న దానికి మనకు లెనిన్ ఒక ఉదాహరణ. రష్యాలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిపై వ్రాసిన వ్యాసానికి సంబంధించి 583 అంశాలను ప్రస్తావించాడు. పెట్టుబడిదారీ విధానం అత్యున్నత దశే సామ్రాజ్యవాదం అన్న గ్రంధం 800 పేజీలున్నది. లండన్‌లో తాము నివసించినపుడు వి.ఐ. లెనిన్ సగం రోజులు బ్రిటిష్ మ్యూజియం (ప్రస్తుతం అది లైబ్రరి)లోనే గడిపేవాడని ఎన్‌కే కృపస్కయా తెలిపింది. లెనిన్ తన తల్లికి 1916లో ఉత్తరం రాస్తూ ప్రస్తుతం మేము జూరిచ్‌లో ఉంటున్నామని, స్థానిక లైబ్రరీలకు వెళుతున్నామని తెలియజేశాడు.

లెనిన్ శోధించినది కేవలం సామాజిక సమస్యలపైనే కాదు, భౌతిక శాస్త్రంలో నూతన అన్వేషణలకు కృషి చేశాడు. అది "మెటీరియలిజం, ఎంపిరియోక్రిటిసిజం" గ్రంధ రచనకు తోడ్పడింది. శాస్త్ర, వైజ్ఞానిక రంగంలో సాధించిన విజయాల ఆధారంగా లెనిన్ గత తార్కిక భౌతిక సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశాడు. బూర్జువా వర్గ సిద్ధాంతాలైన యాంత్రికవాదాన్ని, పిడివాదాన్ని నామరూపాలు లేకుండా చేసి మార్క్సిజాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి చేశాడు.

కమ్యూనిస్టులు ఎల్లప్పుడు గతి తార్కిక, చారిత్రక భౌతికవాదంపై దృఢంగా నిలబడతారు. అందువలన రష్యన్ ఫెడరేషన్ కేంద్రకమిటీ మహాసభలో కేంద్ర కమిటీ ప్లీనరి సమావేశాలలో వర్తమాన ధోరణులు, వాటిచలనశీలత, వర్గ శక్తుల బలాబలాలపై క్షుణ్ణంగా విశ్లేషణ చేయడం జరిగింది. ప్రజా ఉద్యమాలు నిర్వహించడానికి ఎదురయ్యే ఇబ్బందులను తప్పించుకోలేము. మన లక్ష్యం మార్క్సిజం - లెనినిజాన్ని అభివృద్ధి చేయుటకు గతితార్కిక వాదాన్ని అనుసరించాలి. ఇది లేకుండా కార్మిక వర్గ విజయాన్ని సాధించజాలము. సోషలిజం కొరకు పోరాడిన ముందు తరాల అనుభవాలను, సిద్ధాంతాలను నిరాకరించడం వామపక్ష ఉద్యమానికి సర్వ సాధారణమైంది. కృత్రిమ సోషలిజం యొక్క మద్దతుదారులను మనం పట్టించుకోరాదు. మానవతావాద సంపదను అభివృద్ధి చేయగలిగిన జ్ఞానసంపన్నుడుగా అయినపుడే మాత్రమే నీవు కమ్యూనిస్టువు కాగలవని ఆర్‌కెఎస్‌ఎం అఖిల రష్యన్ 3వ మహాసభ (1920)లో లెనిన్ చెప్పాడు. ఆయన సిద్ధాంతాలు మానవ జాతి మేధా భాండాగారం. అవి ఆధునిక ప్రపంచ రాజకీయ జీవనంలో కీలక స్థానం ఆక్రమించాయి.

సామ్రాజ్యవాదం యొక్క ఆధునిక రూపమే ప్రపంచీకరణ.

లెనిన్ 150వ జన్మదినోత్సవ సమావేశం సందర్భంగా ఆయన గొప్ప సైద్ధాంతిక వారసత్వం యొక్క ముఖ్యమైన అంశాలను ప్రస్తావించుకోవాలి.

మొట్టమొదటి సామ్రాజ్యవాద సిద్ధాంతం. స్టాలిన్ సామ్రాజ్యవాదం కార్మిక వర్గ విప్లవాల యుగం యొక్క మార్క్సిజం, లెనినిజమని స్పష్టంగా చెప్పాడు. పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి ధోరణులను విశ్లేషిస్తూ అది ఉన్నత, చివరి దశకు చేరిందన్న నిర్ధారణకు లెనిన్ వచ్చాడు. సామ్రాజ్యవాదం యొక్క ప్రధాన సంకేతాలు.

- గుత్త పెట్టుబడిదారుల ఆవిర్భావం, ఆర్థిక వ్యవస్థలో వారి నిర్ణయాత్మక పాత్ర
- ద్రవ్య పెట్టుబడి, దానికి సంబంధించి కొద్దిమంది సమూహం
- సరకు ఎగుమతి కంటే పెట్టుబడి ఎగుమతికి ప్రాధాన్యత పెరుగుట
- ప్రపంచాన్ని విభజించుకొనుటకు పెట్టుబడిదారీ గుత్తాధిపతుల ఐక్యం కావడం.
- ప్రధాన రాజ్యాల మధ్య సరిహద్దు భూ భాగాల విభజన పూర్తి కావడం.

గుత్త పెట్టుబడిదారుల చేతిలో సామాజిక ఉత్పత్తి కేంద్రీకరణ జరిగినంత మాత్రాన పెట్టుబడి వైరుధ్యాలు సమసిపోవు అని లెనిన్ గుర్తు చేశాడు. ప్రపంచ స్థాయిలోనూ, దేశాల మధ్య ఘర్షణలు పరిపక్వతకు చేరాయి. ఆర్థిక సంక్షోభం పెరిగిపోతున్నది. శ్రమ, పెట్టుబడి మధ్య వైరుధ్యం తీవ్రమయింది. గుత్తపెట్టుబడిదారులు కార్మిక వర్గాన్ని మాత్రమే కాదు రైతులు, పెట్టి బూర్జువా వర్గాలను దోపిడీ చేయడం, నాశనం చేయడం జరిగింది.

సామ్రాజ్యవాదం ఆధిపత్యంలో మితవాదం పెరుగుదల గురించి లెనిన్ నిర్ధారణ చాలా ఉపయుక్తంగా ఉంది. గుత్తపెట్టుబడి నియంతృత్వాన్ని

> **చరిత్ర, ప్రకృతి శాస్త్రం, తత్వశాస్త్రం, రాజకీయ అర్థశాస్త్రం, కార్మిక వర్గ ఎత్తుగడలకు సంబంధించి గతితార్కిక భౌతికవాద విధానాలను అన్వయింపజేయుట ద్వారా మార్క్స్, ఏంగెల్స్‌లు విప్లవాత్మక ఆలోచనలను ముందుకు తీసుకెళ్లారని లెనిన్ మార్క్సిజం యొక్క సారాంశాన్ని నిర్వచించారు. జీవితం మొత్తంగా దీనిని మార్గంగా ఎంచుకున్నాడు.**

ఏర్పరచింది. శ్రామిక, ప్రజాస్వామిక ఉద్యమాలను అణచివేసింది. హక్కులను, స్వేచ్ఛను హరించివేసింది. జాతీయ స్వాతంత్ర్యాన్ని రద్దు చేయడం లేదా స్వాధీనం చేసుకోవడానికి గుత్తాధిపతులు ప్రయత్నించారు. ఈ పరిణామాలను అధ్యయనం చేసిన లెనిన్ "ప్రజాస్వామ్యం నుండి మితవాదం వైపు" మారిందని పిలుపునిచ్చాడు. స్వదేశీ, విదేశీ రాజకీయాలలో ప్రజాస్వామ్యం, మితవాదం రెంటిని సామ్రాజ్యవాదం తృణీకరించడానికి ప్రయత్నిస్తుందని, సామ్రాజ్యవాదం సాధారణంగానే ప్రజాస్వామ్యాన్ని నిరాకరిస్తుందని లెనిన్ నొక్కి చెప్పాడు.

"సామ్రాజ్యవాదం కార్మిక వర్గ పోరాటాలను తీవ్ర స్థాయికి తీసుకు వస్తుంది. పేదరికం, నిరుద్యోగం, జీవన వ్యయం ఉచ్ఛ దశకు చేరుతాయి. స్వతంత్ర దేశాలలో సైతం సైనిక వాదం, రాజకీయ అభివృద్ధి నిరోధకులు పెరుగుతారని లెనిన్ చెప్పిన మాటలు తక్కువ ప్రాధాన్యత కలిగినవి కావు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని గురించి చెప్పే మాటలు ప్రజలను పక్కదారి పట్టించడం, తెలివి తక్కువ వాళ్ళుగా చేయడానికి ద్రవ్య పెట్టుబడి,

గుత్తపెట్టుబడిదారులు ప్రతి చోట ఆధిపత్యం చెలాయించటానికి కోరుకుంటారు తప్ప స్వేచ్ఛనివ్వడానికి కాదని లెనిన్ పదే పదే హెచ్చరించాడు.

గుత్తాధిపతుల లాభాపేక్ష వైరుధ్యాల తీవ్రత సామ్రాజ్యవాదుల ఆధిపత్యాన ప్రపంచ యుద్ధాలకు, సైనిక ఘర్షణలకు దారి తీస్తుంది. ప్రజాస్వామ్యం బలహీనపడుట చేత యుద్ధోన్మాదుల నేరపూరిత చర్యలను అదుపు చేయడం సాధ్యం కాదు. ఈ పని చేయడానికి శక్తిమంతమైన కార్మిక వర్గం అవసరం. ఈ పోరాటంలో ఆ వర్గం ఐక్యం కాగలదు.

లెనినిస్టు ఆవిష్కరణలు ప్రాధాన్యత కోల్పోలేదు. సామ్రాజ్యవాదం లక్షణాలు అంతర్ధానం కాలేదు. ప్రపంచీకరణ వైరుధ్యాలన్నింటిని తీవ్ర స్థాయికి పెంచింది. ఉత్పత్తి సాధనాలు, ముడి పదార్థాల వనరులు, రవాణా, సమాచార వ్యవస్థ, శాస్త్ర - సాంకేతిక ఆవిష్కరణలు, నైపుణ్య కార్మికులు, ఇంజనీర్లు మొత్తం అనూహ్య స్థాయిలో గుత్త పెట్టుబడిదారుల చేతుల్లో కేంద్రీకృతమయ్యాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థను 500 కార్పొరేషన్లు నియంత్రిస్తున్నాయి. వాటిలో సగం కార్పొరేషన్‌లు ఐదు లేదా అంతకంటే ఎక్కువ పరిశ్రమలను కలిగి ఉన్నాయి. వాటిలో మొత్తం ఉద్యోగుల్లో 20 శాతం మంది పనిచేయడమే కాక 60 శాతం పైగా లాభాలార్జిస్తున్నాయి. 2020 చివరి నాటికి జరిగే విలీనాలు, స్వాధీనాలు మొత్తం విలువ 4 ట్రిలియన్ డాలర్లు. "అవాదార్‌కో" సంస్థను విలీనం చేసుకోవడం ద్వారా "చెవ్‌రాన్ ఆయిల్ గ్యాస్" కార్పొరేషన్ ప్రపంచంలో "ఎక్సాన్" మొబైల్ తరువాత రెండవ స్థానానికి చేరింది. యునైటెడ్ టెక్నాలజీస్ అమెరికాలోని బహుళ జాతి సంస్థ "రేతియోన్"తో విలీనమైన తరువాత అతి పెద్ద సైనిక - పారిశ్రామిక సంస్థగా ఆవిర్భవించింది. విమానాల ఇంజన్లు, హెలికాప్టర్లు, క్రూయిజ్ మిసైల్స్, యాంటీ - ఎయిర్ క్రాఫ్ట్ మిసైల్స్ సిస్టమ్స్, ఇతర ఆయుధాల ఉత్పత్తి మొత్తం ఆ సంస్థ చేతిలో కేంద్రీకతమైంది.

రష్యాలో విలీనాలు - స్వాధీనాల నుండి లక్షలాది డాలర్లు వస్తున్నాయి. "విటిబి" బ్యాంక్ మాగనిట్ చైన్ ఆఫ్ స్టోర్స్‌ను స్వాధీనం చేసుకున్నది. సెవర్‌నెఫ్ట్-రెన్‌గాయ్, జియోట్రాన్స్‌గజ్, ఉరెన్‌గాయ్ గ్యాస్ కంపెనీ, ఇతర సంస్థలను నోవాటెక్ లియోనాయిడ్ మైఖేల్‌సన్ గ్యాస్ కంపెనీ కొనుగోలు చేసింది. ప్రపంచ సామ్రాజ్యవాదం బహుళజాతి కార్పొరేషన్‌ల పాత్రను పెంచుతున్నది. నేడు ప్రతి పెద్ద కంపెనీ ఉత్పత్తి, వ్యాపారం, ద్రవ్య పెట్టుబడి రంగాలను బహుముఖ రూపాలలో విస్తరింపజేశాయి. కాంట్రాక్టు - సబ్ కాంట్రాక్టుల ఒప్పందాల ద్వారా ఒక నెట్ వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాయి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలతో ఒప్పందాల ద్వారా ఆ పరిశ్రమలను తమ నెట్ వర్క్ పరిధిలోకి తీసుకుంటాయి. వాటి స్వతంత్ర ప్రతిపత్తి షరతులతో కూడి ఉంటుంది. వివిధ దేశాలలో బ్రాంచీలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఉత్పత్తుల సరఫరాను ఆ కంపెనీ చూసుకుంటుంది. అంతర్జాతీయ బహుళ సంస్థల సమ్మేళన నిర్ణయ కేంద్రాన్ని హెడ్ క్వార్టర్‌లుగా నిర్వచించారు.

గుత్త పెట్టుబడిదారుల కంటే బహుళ జాతి సంస్థల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. చట్ట నిబంధనలను ఉల్లంఘించడానికి, లాభాలు అధికంగా ఉండే ప్రాంతాలలో పెట్టుబడి సమీకరణకు, పరిశోధన, అభివృద్ధి రంగాలకు గణనీయ మొత్తాలను కేటాయించడానికి వాటికి అవకాశాలుంటాయి. అగ్రస్థానంలో ఉన్న బహుళజాతి సంస్థల పెట్టుబడి ప్రపంచంలోని అనేక దేశాల జీడీపీ కంటే అధికంగా ఉంటుంది. ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో సగం వాటి అధీనంలో ఉన్నది. ప్రపంచ వ్యాపారంలో 60 శాతం కంటే ఎక్కువ. నూతన సాంకేతికత, ఆవిష్కరణలు కొరకు పేటెంట్ (మేథోపర హక్కులు)లు లైసెన్సులు 80 శాతం ఈ కంపెనీల అధీనంలో ఉన్నాయి. లెనిన్ అభిప్రాయం ప్రకారం ప్రపంచంలో బహుళ జాతి కంపెనీల ఆధిపత్యానికి ప్రాతిపదిక పెట్టుబడి ఎగుమతే ప్రధాన కారణం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమాణం 1982 నుండి 2006 మధ్య కాలంలో 20 రెట్లు పెరిగింది. దానిలో 90 శాతం బహుళ జాతి సంస్థలదే. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమాణంలో ఒక శాతం పెద్ద కార్పొరేట్ కంపెనీలు 50 శాతాన్ని నియంత్రిస్తున్నాయి.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక చిన్న భాగం మాత్రమే స్వేచ్ఛా మార్కెట్‌లో నిర్వహించబడుతున్నది. అంతర్గత బదలాయింపు ధరలను కార్పొరేషన్స్ నిర్ణయిస్తాయి. వ్యాపారాలు సఫలం కావడానికి బహుళజాతి సంస్థలు ఖచ్చితమైన ప్రణాళిక రచనచేస్తాయి. ప్రత్యేకమైన ఈ పోటీ సోవియట్ దేశానికి చాలా అనుకూలత ఏర్పడింది. "1939లో రష్యన్‌లైన మీరు తెలివిగల వారు, జపనీయులమైన మేము తెలివితక్కువ వాళ్ళం. 1949లో మీరు బాగా చురుకైన వారుగా మారారు. మేము ఇంకా వెనుకబడి ఉన్నాం. 1955లో మేము నైపుణ్యం సాధించాం. మీరు ఐదు సంవత్సరాల పాత కాలంలోకి దిగజారారు. మా ఆర్థిక వ్యవస్థ మొత్తం మీ నుండి మేము కాపీ కొట్టబడింది. మా సంస్థల నినాదాలన్నీ స్టాలిన్ యుగంలోనివే" అని జపనీయుల వ్యవస్థాపక కంపెనీ టి-ఇచ్-కే హిరోషి తెరామచి వ్రాసింది. అతివాగాడంబరానికి భిన్నంగా ప్రపంచీకరణ పెట్టుబడిదారీ విధానం స్వభావాన్ని మార్చలేదు. లెనిన్ వ్రాసిన పెట్టుబడిదారీ విధానం అత్యున్నత దశే సామ్రాజ్యవాదం గ్రంథం భవిష్యత్‌కు సూచిక. 1916 నాటి ప్రపంచం కంటే నేటి ఆధునిక ప్రపంచం గురించి లెనిన్ ఎక్కువ విశదీకరించాడు.

ఈ సమయంలో మనకున్న మంచి ఆలోచనలతో నిర్ధారణలకు రావాలి. ఆర్థిక, రాజకీయ వలసవాదం గతానికి సంబంధించిన విషయం కాదు. 20వ శతాబ్దం కంటే ఇంకా ఎక్కువగా అధునాతనంగా, కఠినంగా మారింది. సార్వభౌమాధికార రాజ్యాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. జాతీయ విముక్తి ఉద్యమం అణచివేయబడింది. సాంస్కృతిక వైవిధ్యాన్ని తుడిచివేసి ఆ స్థానాన్ని వినిమయ సంస్కృతి ఆక్రమించింది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బహుళజాతి సంస్థల ఉత్పత్తి విధానంలోకి మారింది. ఉదారవాద సిద్ధాంతవేత్తలు ఈ విధానం పెట్టుబడి విధానానికి సంబంధం లేదని, ఒక విధంగా పెట్టుబడిదారీ అనంతర విధానమని ప్రచారం చేస్తున్నారు. ప్రపంచీకరణ ప్రపంచ పెట్టుబడి ఏకీకరణ ఉన్నత దశ అని బ్రిటిష్ పరిశోధనకుడు బెర్రి జోన్స్ అన్నాడు. పెట్టుబడిదారీ సంబంధాలు మానవ కార్యకలాపాలన్నింటా విభిన్న రూపాలలో వ్యాప్తి చెందుతాయని, అవి స్థిరంగా వృద్ధి చెందుతాయని జోన్స్ సహచరులు వివరిస్తున్నారు. అది చాలా స్పష్టంగా అర్థమవుతుంది. ప్రజలు, దేశాల యొక్క ఏకీకరణ విధానాలను ప్రపంచీకరణ ప్రతిబింబించినట్లైతే ప్రపంచీకరణ సామ్రాజ్యవాదం యొక్క ఆధునిక రూపమవుతుంది. ఆ విష కౌగిలి ప్రపంచాన్ని గొంతు నులిమి చంపుతుంది.

అస్తవ్యస్త ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడానికి మార్గాలు

జయతి ఘోష్ (జె.ఎన్.యు ఆర్థిక శాస్త్ర ఆచార్యులు)

మంచి ఆలోచనతో చేసే విధానాలు అసమర్థ ఫలితాలను తిప్పి కొడతాయి. ప్రస్తుతం వాటిని చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. అది అధికారయుతమైనది. కొవిడ్-19 రోజువారి కేసులలో భారతదేశం అగ్రస్థానానికి చేరింది. ఈ మహమ్మారి కాలంలో ఆర్థిక రంగాలన్నిటి పనితీరు పతనమయాయి. ఈ ఘనకార్యాన్ని మనం ఎలా చేయగలిగాము. అది దైవ నిర్ణయంకాదు. మన నాయకత్వం యొక్క ఉదాసీనత, అసమర్థతే కారణం.

క్షీణదశలో దత్తాంశాలు


గత సంవత్సరంతో పోల్చుకుంటే 2020 ఏప్రిల్-జూన్ మాసాలలో జీడిపి 24శాతం తగ్గపోవడం జి-20 ఆర్థిక వ్యవస్థల పనితీరుతోపాటు మన ఆర్థిక రంగం క్షీణతను సూచిస్తుంది. దక్షిణాసియా దేశాలతో పోల్చుకున్నా మనం అధ్వాన్నంగా ఉన్నాము. ఈ అంకెలు తక్కువగా అంచనా వేయబడి ఉంటాయి. ఎందుకంటే అవి సంఘటిత రంగం నుండి వచ్చిన సమాచారం. అసంఘటిత కార్యకలాపాలు బాహ్యాపరిధిలో ఉన్నాయి. వాస్తవ పరిస్థితి ఇంతకంటే అధ్వాన్నంగా ఉంటుంది. పారిశ్రామిక ఉత్పత్తి 20 శాతానికి పైగా పతనమయింది. అసంఘటిత తయారీ రంగం అంతకంటే ఎక్కువ క్షీణించిందని క్షేత్రస్థాయి నివేదికలు అనేకం తెలియజేస్తున్నాయి. తయారీ రంగంలో ఉన్న అనేక సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు మూతపడ్డాయి లేదా కొన్ని తమ ఉత్పత్తి సామర్థ్యానికి తక్కువ స్థాయిలో పనిచేస్తున్నాయి. వేతన ఆదాయాలు జిడిపి కంటే త్వరగా పడిపోయాయి. ఉద్యోగావకాశాలు తగ్గిపోవడం, వేతనాలు పడిపోవడమే కారణాలు.

అవాస్తవ గణాంకాలు

వ్యవసాయ రంగంతప్ప ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న అన్ని రంగాలు క్షీణించాయి. రబీ పంటల ఉత్పత్తి, సకాలంలో వచ్చిన ఋతుపవనాలు కొంత ఊపిరిపీల్చుకునేట్టు జేశాయి. సంవత్సరం కాలానికి రైతులకు ఆదాయం వచ్చేవిధమైన ధరల పునర్వ్యవస్థీకరణ లేకపోవడంతో ఆదాయాలు పడిపోయాయి. గత సంవత్సరం కంటే ఇదే కాలంలో ప్రభుత్వం వినిమయ ఖర్చులు 16శాతం పెరిగాయి. అయితే ప్రభుత్వపెట్టుబడులతో సహా మొత్తం పెట్టుబడులు సగానికి తగ్గిపోయాయి. ప్రజాపాలన, రక్షణ మరియు ఇతర సేవలలో కలిపి స్థూల విలువ 10 శాతం కంటే ఎక్కువ పడిపోయింది. వీటిలో 90శాతం జీతాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ వేతానాలు పడిపోలేదు.రాష్ట్రప్రభుత్వాలపై ఈ ఒత్తిడిపడింది. అనేక రాష్ట్రప్రభుత్వాలు వేతనాలు తగ్గించడమో లేదా స్తంభింపజేయడమో జరిగింది.

తీవ్ర విపత్తు

మహమ్మారి అంతంలేకుండా కొనసాగుతూనేవున్నది. అందరూ దానిని అరికట్టాలని చెబుతున్నమాటలు అధికార ప్రతినిధులు చూస్తుండగానే ఆర్థిక వ్యవస్థలో రాలిపోయిన ఆకురెమ్మలవలె అవి తుడిచిపెట్టుకపోయాయి. ఎక్కువ కేసులు మెరుగుపడుతున్నాయన్న రికవరీ రేట్ల అర్థరహితసూచికతో వ్యాధి తీవ్రతను మరుగు పరుస్తున్నారు. వ్యాధి చాలా వరకు వ్యాపించకముందే కఠినమైన లాక్‌డౌన్ ఆర్థిక పతనానికి దారితీసింది. పరీక్షించడం, గుర్తించడం, వేరు చేయడం, చికిత్స చేయడానికి బదులుగా అత్యంత ప్రమాదకరమైన



ఈవ్యాధిని ప్రభావవంతంగా ఎదుర్కోవలసిన మార్గాలను కేంద్ర ప్రభుత్వ ఎలాంటి హెచ్చరికలు లేకుండా మూసివేసింది. ఉపాధి కోల్పోయి (సుమారు 80శాతం) కార్మికుల జీవనానికి సామాజిక రక్షణకాని నష్టపరిహారం కాని కల్పించలేదు. వలస కార్మికులు అత్యంత భయాన పరిస్థితుల్లో తమ ఇండ్లకు వెళ్ళారు. ఆరోగ్య సదుపాయాలు తక్కువగ ఉన్న గ్రామీణ ప్రాంతాలలో వారికి తెలియకుండానే గ్రామీణ ప్రాంతంల వ్యాధిని వ్యాపింపజేశారు. కార్మికులు పేదరికంలోకి నెట్టబడ్డారు పోషకాహారం లేకపోవడం, ఆహారం సమకూర్చుకోలేకపోవడంతో వా పరిస్థితులు మరింత దిగజారాయి. వ్యాధి తీవ్రత పెరిగినప్పటికి తిరి వాళ్ళను పనికిరమ్మని (చాలా తక్కువ వేతనాలకు) పిలుస్తున్నారు.

మరింత భయంకరమైన విషయం ఏమిటంటే ఇది ఇప్పటికీ ప్రారంభం మాత్రమే. ఆరోగ్య, ఆర్థిక విధానాలలో కేంద్ర ప్రభుత్వ వ్యూహంలో పెద్ద ఎత్తున మార్పులు వస్తే తప్ప ఈ భయానక పరిస్థితి ఆగిపోతుందని నమ్మలేము. తిరోగమనం ఖచ్చితంగా వచ్చే త్రైమాసికంలో కూడా కొనసాగవచ్చు. బహుశా మిగితా సంవత్సరంకూడా అదే పరిస్థితి ఉండవచ్చు. కాబట్టి మనం స్వతంత్ర భారతదేశంలో అతి పెద్ద సంక్షోభాన్ని చూడబోతున్నాం.

రాష్ట్రాలకు ఎదురుదెబ్బ

డిమాండ్ లేకపోవడం దీనికి ప్రధానకారణం. మహమ్మారి రాకముందే వినియోగం. పెట్టుబడి రెండూ తగ్గిపోయాయి. ఆ తరువాత ఆర్థిక పతనం తీవ్రంగా ఉన్నా ఉపశమన చర్యలపై స్పందన పెద్దగా లేదు. ఆ ప్రభావం వందలాది మందిపై పడింది..డిమాండ్‌కు తగిన విధంగా స్పందించలేదు. ద్రవ్య లభ్యతను పెంచడానికి తీసుకున్న చర్యలు క్రమబద్ధంగా లేకపోవడంతో అవి ఎందుకూ ఉపయోగపడలేదు. మొత్తం బ్యాంక్ జమలు బాగా తగ్గిపోయాయి. అన్ని రకాల రుణగ్రహీతలు (అనుకూలమైన పెద్ద కంపెనీలు మినహాయించి) బ్యాంకుల నుండి తక్కువ రుణాలను పొందాయి.

రాష్ట్ర ప్రభుత్వాలు అవమానకరమైన నిరాదరణను ఎదుర్కొన్నాయి

కేంద్రీకృతమైన జాతీయ విపత్తుల నిర్వహణ చట్టాన్ని ప్రయోగించడం తప్ప దాదాపు సమన్వయం లేదు. ఆర్థిక, ఆరోగ్య సంక్షోభాల భారాన్ని మోయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు నెట్టబడ్డాయి. సమర్థవంతంగా వనరులను ఉపయోగించుకోవడానికి కేంద్రం నిరాకరించింది. జి.ఎస్.టి పన్నుల నష్ట పరిహారం చట్టబద్ధంగా రావలసి ఉన్నా కేంద్రం దానిని కూడా ఇవ్వలేదు. జి.ఎస్.టి. బలహీనతలు, అధ్వాన్నంగా అది అమలు జరుగుతున్న తీరు నేడు స్పష్టంగా బయటపడింది. ఈ దుర్భలత్వం పర్యవసానాలు ప్రత్యక్షంగా పౌరులపై పడింది. చాలా రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ఏడాది పాటు పెట్టవలసిన ఖర్చులను ముందుగానే పెట్టేశాయి. ప్రస్తుతం చేతిలో ఏమి లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం మాదిరి గాకుండా బడ్జెట్ హామీలు నెరవేర్చడానికి గడ్డు పరిస్థితులు ఎదుర్కోనున్నాయి. నిధులను సమకూర్చుకునే అధికారాలను జి.ఎస్.టికి అప్పగించబడ్డాయి. ఇప్పుడు మీరు అప్పు

ఇది అధిక ఖర్చుతో కూడుకున్న మాట నిజమే. ఇది చేయకపోతే ప్రజలు, ఆర్థిక వ్యవస్థ దానికంటే ఎక్కువ మ్యూలం చెల్లించక తప్పదు. ఇప్పుడు ఖర్చుపెట్టకపోతే ఆర్థిక వ్యవస్థను పాతాళానికి నెట్టడమే అవుతుంది. ఆదాయాలు పడిపోతాయి. పన్నులు కూడా తగ్గుతాయి. తక్కువ ఖర్చుచేసినా ద్రవ్యలోటు ఎక్కువగా ఉంటుంది. ఈ పెరిగిన ఖర్చులను భారతీయ రిజర్వుబ్యాంకు నుండి రుణం తీసుకొని చెల్లింపులు చేయవచ్చు (ప్రపంచవ్యాపితంగా అన్ని దేశాలు చేస్తున్నది ఇదే). అత్యవసర సరఫరా నిర్వహించబడుతున్నంతకాలం ఇది ద్రవ్యోల్బణం కాదు.

తీసుకోండి అని చెప్పారు. (అది కూడా కేంద్రం రాష్ట్రాలకు రుణపడి ఉండి.) అనిశ్చిత పరిస్థితులు ఏర్పడ్డప్పుడు తిరిగి ఎలా చెల్లించాలి? ఇది మిగిలిన సంవత్సరంలో వారి ఖర్చులను ప్రభావితం చేస్తుంది. ఫలితాలను వారికి తగ్గిన ప్రాథమిక సేవల్లో ప్రజలు అనుభవిస్తారు.

ఆర్థిక ప్యాకేజీని రూపొందించాలి.

వీటిలో ఏదీ అవసరం లేదు లేదా దేవుడు ఇచ్చింది కాదు, సరైన విధానాలతో వాటిని నివారించవచ్చు. ఇప్పటికైనా ఈ భయంకరమైన



పరిస్థితులను త్రిప్పి కొట్టవచ్చు. కేంద్ర ప్రభుత్వం తక్షణం పెద్ద ఆర్థిక ప్యాకేజీని (డబ్బు అందుబాటులో ఉండే విధంగా, అమలుజరగని హామీలు కాకుండా) ప్రకటించాలి. జీ.ఎస్.టి నష్టపరిహార బకాయిలను రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించాలి. మహమ్మారిని, దాని వలన కలిగే దుష్ప్రభావాలను ఎదుర్కొనుటకు అదనపు వనరులను కలిగించాలి. పౌర సరఫరాలను సార్వజనీనం చేసి అవసరమైన వారందరికి ఆరు నెలల పాటు ఒక్కో కుటుంబానికి 10 కేజీల చొప్పున ఉచితంగా సరఫరా చేయాలి. లాక్‌డౌన్ సందర్భంగా ఆదాయాన్ని కోల్పోయిన ఒక్కో కుటుంబానికి రూ.7000/-లను ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతంలో అమలు జరుగు తున్న గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని (ఎంజిఎన్ఆర్ఇజి) సంవత్సరానికి 200 రోజులకు పెంచాలి. పట్టణ గ్రామీణహామీ ఉపాధిహామి పథకాన్ని ప్రారంభించాలి. మారిటోరియంను పొడిగించండి. నిలిచిపోయిన బాకాయిలను మార్చండి (అకాలానికి వడ్డీలేకుండా) చిన్న పరిశ్రమదారులకు, రైతులకు తాజాగా రుణాలు అందేవిధంగా చూడాలి. మహమ్మారిని నిర్మూలించడానికి అవసరమైన అన్నిఖర్చులు, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి గత ఐదునెలలుగా వాయిదావేసిన, విస్మరించబడిన బకాయిల నిమిత్తం అధిక వనరులను సమకూర్చాలి.

ఇది అధిక ఖర్చుతో కూడుకున్న మాట నిజమే. ఇది చేయకపోతే ప్రజలు, ఆర్థిక వ్యవస్థ దానికంటే ఎక్కువ మ్యూలం చెల్లించక తప్పదు. ఇప్పుడు ఖర్చుపెట్టకపోతే ఆర్థిక వ్యవస్థను పాతాళానికి నెట్టడమే అవుతుంది. ఆదాయాలు పడిపోతాయి. పన్నులు కూడా తగ్గుతాయి. తక్కువ ఖర్చుచేసినా ద్రవ్యలోటు ఎక్కువగా ఉంటుంది. ఈ పెరిగిన ఖర్చులను భారతీయ రిజర్వుబ్యాంకు నుండి రుణం తీసుకొని చెల్లింపులు చేయవచ్చు (ప్రపంచవ్యాపితంగా అన్ని దేశాలు చేస్తున్నది ఇదే). అత్యవసర సరఫరా నిర్వహించబడుతున్నంతకాలం ఇది ద్రవ్యోల్బణం కాదు. ఎందుకంటే ప్రస్తుతం డిమాండ్ చాలా తక్కువగావుంది. చివరగా బహుళ జాతి సంస్థలపై ఆస్తిపన్ను ఇతర పన్నుల గురించి ఆలోచించాలి. (ప్రత్యేకించి డిజిటల్ దిగ్గజాలు పన్నులనుండి తప్పించుకుంటుంటాయి). సాహసోపేతమైన ఆలోచనలు, తక్షణ చర్యలు మాత్రమే పరిష్కార మార్గాలు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో
దయనీయమైన నల్లజాతి జీవితాలు

డబ్ల్యు.టి.విట్నీ జూనియర్ ✍



ఆఫ్రికన్ అమెరికన్లలో నమోదవుతున్న అత్యధిక మరణాల రేటుకు కారణం పెద్ద స్థాయిలో జరుగుతున్న పోలీసుల కాల్పులు మాత్రమే కాదు. ఆరోగ్య రంగంలోనూ వేళ్ళూనికుపోయిన జాతి వివక్ష అఖరికి గర్భంలో ఉన్న పిండాలనూ వదలడం లేదు. ఆఫ్రికన్ ఆమెరికన్లలో చోటుచేసుకుంటున్న భారీ సంఖ్యలో శిశుమరణాలు, తక్కువ బరువుతో శిశు జననాలకు జాతి వివక్షే కారణం. తక్కువ బరువుతో పుడుతున్న పిల్లల్లో పలురకాల జబ్బులు రావడమే కాదు, గర్భంలో ఉండగానే శిశు మరణాలకీ దారితీస్తోంది. ఇది దేశంలో నెలకొన్న సంక్షోభం వర్గ స్వభావాన్ని ప్రతిబింబిస్తోంది. అంతకంతకూ పెరుగుతున్న పేదలైన తెల్లజాతి ప్రజలూ ఇలాంటి సమస్యలనే ఎదుర్కొంటున్నారు.

అమెరికాలో నల్లజాతి జీవితాలు దారం తెగిన గాలిపటాల్లాంటివి. వారి గురించి పాలకులు అసలేమాత్రం పట్టించుకోరనేది వాస్తవం. నల్లజాతీయుల్లో అత్యధికులు కటిక దారిద్ర్యంలో మగ్గుతున్నారు. వారి పిల్లలు ప్రమాకరమైన రీతిలో ఉన్న పాఠశాలల్లో చదువుతున్నారు. చాలామంది నల్లజాతి ప్రజలు జైళ్ళల్లో మగ్గుతున్నారు. ఇక్కడ చెప్పాలనుకుంటున్న అంశమేమంటే నల్లజాతి ప్రజల హత్యలు, మరణాలు.

(దక్షిణాదిన) బానిస యజమానుల ఆధిపత్యాన్ని (పాలనను) అంతమొందించి ఉత్తరాదివారు స్థిరపడిన అనంతరం ఏర్పడిన అంతర్యుద్ధ పరిస్థితుల్లో నల్లజాతివారి జీవితాలు మరింత దుర్భరమయ్యాయి. వారి జీవితాలకు అసలు విలువే లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. డబ్ల్యు.ఇ.బి.డు బోయిస్ నివేదికల ప్రకారం 1866లో దక్షిణాదిన వెయ్యి మందికి పైగా మృతిచెందారు. 'ఈక్వల్ జస్టిస్ ఇనిషియేటివ్' ఇటీవల రూపొందించిన పత్రాల (రికార్డుల) ప్రకారం....'అమెరికా పునర్నిర్మాణం : అంతర్యుద్ధం అనంతరం జాతివివక్ష హింస' పుస్తకంలో (పేజీ 118) పునర్నిర్మాణ కాలంలో 2 వేల మందికి పైగా ఊచకోతకు గురయ్యారు. 1877 నుండి 1950 మధ్యకాలంలో వేలాదిమంది హత్యకు గురైన విషయాన్ని ఈ సంస్థ ఇప్పటికే నిక్షిప్తం చేసింది.

మే 25వ తేదీన జార్జి ఫ్లాయిడ్‌ను ఊపిరి ఆడకుండా చేసి చంపిన ఘటన...నల్లజాతి వారిపై పోలీసుల హత్యలు...ప్రభుత్వ విధానాల్లో (మద్దతుతోనే) భాగంగానే జరుగుతున్న దారుణాలకు చిహ్నంగా ఉంది. ఈ ఘటన అమెరికాలో 'బ్లాక్ లైవ్స్ మేటర్' ఉద్యమాన్ని ముందుకు తెచ్చింది, అందరి దృష్టి దీనిపై కేంద్రీకృతమయ్యేలా చేసింది. అమెరికాలో నల్లజాతి ప్రజలు ఇతరత్రా అనేక కారణాల వల్లా అన్యాయంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఉదాహరణకు అమెరికాలో (తెల్లజాతి వారితో పోలిస్తే) నల్లజాతి ప్రజల ఆయు:ప్రమాణం చాలా తక్కువ, శిశు మరణాలు ఎక్కువ. ప్రస్తుత కొవిడ్-19 కాలంలో బలహీనమైన ఆర్థిక వ్యవస్థ ఇంజన్‌కు ఇంధనంగా మారుతున్న అత్యధిక నల్లజాతి కార్మికులు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారు.

"కరోనాపై పోరాటంలో ముందున్న కార్మికులకు ప్రత్యేకంగా ఎలాంటి విలువ ఇవ్వడం లేదు. పైగా రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్మికుల యాజమాన్యాన్ని వారి బాధ్యతల నుంచి తప్పించాలనుకుంటున్నారు" అని జర్నలిస్టు ఆడమ్ సెర్వెర్ 'అట్లాంటిక్'లో రాశారు.

ఇక్కడ గుర్తించాల్సిన విషయమేమంటే...కరోనాపై పోరాటంలో ముందున్న తెల్లజాతి వారికీ విలువనివ్వడం లేదు. వారు కూడ సమస్యల్లోనే ఉన్నారు. కొవిడ్-19పై మీడియాతో మాట్లాడిన టెక్సా లెఫ్టినెంట్ గవర్నర్ డాన్ పాట్రిక్... "ప్రాణాలను మించిన ప్రాధాన్యతా శాలు ఉన్నాయి. అది ఈ దేశాన్ని రక్షించడం" అని వ్యాఖ్యానించారు ఆర్థిక విపత్తు కంటే కరోనా మరణాలు ప్రాధాన్యతాంశమేమీ కాద ఇండియానాకు చెందిన రాజకీయవేత్త, ప్రజాప్రతినిధి హూలింగ్స్‌వర్త్ అన్నారు.

తెల్లజాతి వారూ మరణిస్తున్నారు... ఎందుకంటే నల్లజాతివారి పట్టించుకోని విషయం గురించి వారు మాట్లాడుతున్నారు. అనవసరం అనుకున్నప్పుడూ లేదా వారిని దూరం పెట్టాలనుకున్నప్పుడు తెల్లజాతి వారిని కూడా పక్కకు నెట్టేయవచ్చు. హిరోషిమా, నాగసాకి, డ్రెస్‌డేన్ బాధితులనే తీసుకోండి. ఇక్కడ స్థానికులను ఆక్రమణదారులు, ఇక్కడకు వచ్చి స్థిరపడినవారు నిర్వీర్యం చేశారు. అమెరికా యుద్ధాల్లో పౌరులు పోరాటవీరులు మరణించారు. వాతావరణ మార్పుల గురించి రాజకీయ శక్తులు సాధ్యమైనంత తొందరగా పట్టించుకోకపోతే అనతికాలంలోనే

లక్షలాదిమంది మృత్యువాత పడతారు. కౌంటర్ పంచ్ పత్రిక కోసం డాన్ గ్లేజ్‌బ్రూక్ రాసిన అంశమే ఇందుకు రుజువు. "అన్నింటినీ మించి ఒక ఉత్పత్తి పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్వచిస్తుంది : అదే మానవ వ్యర్థం". కొవిడ్-19 సంక్షోభ నివారణకు సరైన చర్యలు తీసుకోని బ్రిటన్‌ను విమర్శించిన ఆయన "అవసరానికి మించి ఉన్న వారు, ఉత్పత్తి ప్రక్రియకు అవసరం లేనివారు, మార్కెట్‌లో పాల్గొనలేనివారు...బూర్జువా యుగానికి ప్రధానమైన వ్యవస్థ స్థిరత్వానికి ఎప్పుడూ ముప్పే...మిగులు యూరోపియన్లను వేరొక ప్రాంతాలకు పంపించేయండి. అవసరానికి మించి ఉన్న యూరోపియనేతరులను నిర్మూలించే ప్రక్రియను కొనసాగించండి" అన్నట్టుగా ఉందని పేర్కొన్నారు.

"అత్యంత వేగంగా విస్తరిస్తున్న, అత్యాధునిక సామాజిక వర్గం ఉన్న ఈ భూమి మీద దాదాపుగా 3 బిలియన్ల మంది అసంఘటిత రంగ కార్మికులే ఉన్నారు అన్న ప్రముఖ చరిత్రకారుడు, పట్టణ సిద్ధాంతకర్త మైక్ డేవిస్ మాటలను గ్లేజ్‌బ్రూక్ ఉటంకించారు. కాని "19వ శతాబ్దపు కోణంలో చూసినప్పుడు వారేమీ మిగులు శ్రమశక్తి కాదు : సమ్మెల్లో పాల్గొనని వర్గం ఇది. నిర్మాణాత్మకంగా చూస్తే ఓ పెద్ద మానవ రాశి. జీవసంబంధంగా చూస్తే అంతర్జాతీయ స్థాయిలో, కార్పొరేట్ ప్రపంచంలో అధికంగా ఉన్న మిగులు".

కొంతమంది జనం "మిగులు"గా ఉన్నారు అని మార్క్సిస్టు స్కాలర్ ఆండీ మెర్రిఫీల్డ్ గుర్తించారు. "వారు మైనారిటీలు... వారు ప్రపంచ మెజారిటీ వర్గానికి దూరంగా ఉన్నారు. తాము రెండవ స్థానంలో లేదా చివర స్థానంలో ఉన్నామని లోలోపల అంతర్గతంగా బాధపడుతున్నవారు. చివర స్థానంలో ఉన్నప్పటికీ కొన్నిసార్లు కీలకమైన చోట వారిని ఉంచుతారు. ఈ మిగులు కార్మికులు క్రమబద్ధీకరణ లేనివారు, భవిష్యత్తు పనిలో ఎలాంటి వాస్తవమైన వాటా లేని కార్మికులు. ఈ మిగులు కార్మికుల్లో చాలామందికి తెలుసు... ప్రస్తుతం పని అనిశ్చితం అని, జీవితం కూడా అనిశ్చితం అని." జార్జి ఫ్లాయిడ్ జీవితం కూడా అనిశ్చితమే. ఇసుమంత విలువ లేని అమెరికాలోని నల్లజాతి ప్రజల జీవితాలూ మిగిలిపోయిన అవశేషాలే.

పెట్టుబడిదారీ వ్యవస్థలో మనుషుల విలువ వారి ఉపయోగాన్ని బట్టి ఉంటుంది. బానిసత్వం కోసం నల్లజాతి కార్మికులను ఉపయోగించుకుంటారు, ఇందుకోసం వారు అవసరం కూడా. మారుమూలన ఉన్న వారి వ్యవసాయిక సమాజం మిగతా సమాజంతో కలిసినప్పుడు పారిశ్రామిక ఉత్పత్తి, ప్రాదేశిక విస్తరణ ప్రారంభమవుతుంది. పాతతరం మాదిరిగానే వారూ పాలకులకు దూరంగానే ఉండిపోయారు. ఆర్థిక కొలబద్దలో నైపుణ్యం ఉన్న కార్మికులుగా గుర్తింపు పొందారు.

నిర్బంధంగా ఆఫ్రికా నుంచి వచ్చిన నల్లజాతి వ్యవసాయ కార్మికులు, వారి పూర్వీకులు చదువు లేని కారణంగా పెట్టుబడిదారీ చట్రంలో ఇమడలేకపోయారు. అదే యూరప్ నుంచి వచ్చిన వలసలు మాత్రం పెట్టుబడిదారీ వ్యవస్థ లక్ష్యాలను పూర్తిగా నెరవేర్చేందుకుగాను ఫ్యాక్టరీల్లో పనిచేసేందుకు లేదా రోడ్డురైలు మార్గాలను తెరవడం ద్వారా భూములను ఆక్రమించుకునేందుకు సిద్ధమయ్యారు. పునర్నిర్మాణం ప్రారంభమైనప్పటి నుండి నల్లజాతి ప్రజలు దేశంలో మారుమూల ప్రాంతాలకు పరిమితమై పోయారు. వారి సామాజిక అవసరాలను అందరూ విస్మరించారు, వారు అసలు మొత్తంగా ప్రభుత్వం దృష్టిలోనే లేకుండా పోయారు. పైపెచ్చు వారికి ఎలాంటి స్వేచ్ఛ లేకుండా క్రూరమైన దుండగులు వారిపై ముప్పేట దాడి చేశారు.

పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా విఫలమైంది, నల్లజాతి ప్రజలకి రాజకీయ హక్కులను ఎలా పరిమితం చేసిందీ, మిగతా సమాజంలో వాస్తవికమైన భాగస్వామ్యం లేకుండా ఎలా బహిష్కరించిందీ...డబ్ల్యు.ఇ.బి దు బోయిస్ తాను రాసిన పుస్తకం 'అమెరికాలో నల్లజాతి పునర్నిర్మాణం (1935)' లో వివరించారు. తొలుత, "పునర్నిర్మాణ రాష్ట్రాలు తిరుగుబాటుదారుల గుప్పెట్లో ఉండేవి....వారు వారి అధికారాన్ని నీగ్రోలను బానిసత్వంలోకి నెట్టేందుకు ఉపయోగించారు." అదే ఉత్తరాదిన చూస్తే "వలసవచ్చినవారికి ఉన్న విస్తృతమైన ఆర్థిక శక్తిని తుడిచిపెట్టేందుకు కార్మికులతో కలిసి తమ శక్తిని బలపర్చుకున్నారు. తద్వారా వలస వచ్చినవారు తమకున్న ఆర్థిక శక్తిని శాంతియుతంగా అప్పగించేలా ప్రేరేపించాలని వారు ఆశించారు. అందుకు ప్రతిగా పూర్తిస్థాయిలో రాజకీయ క్షమాభిక్షను పెట్టాలని భావించారు."

ఉత్తరాది వాణిజ్య వర్గం అభద్రతాభావంలో పడింది : "రిపబ్లికన్ పార్టీ తనను తాను ఒక మైనారిటీ పార్టీగా చూపించుకుంది." కానీ "తనకున్న అద్భుతమైన నైతిక శక్తి, ప్రజాదరణతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు జతకలిసింది." "కొత్త పరిశ్రమ అనే కోటకు ఈ నిర్మాణం ముప్పు తెస్తుందని" పార్టీ ఆశించింది. కానీ నల్లజాతి ప్రజలకు ఓటు హక్కు కల్పించడంతో ఇలాంటి దుష్పరిణామాలేవీ చోటుచేసుకోలేదు. రాజ్యాంగం కల్పించిన విధంగా ఓటు వేయని బానిసల కారణంగా వచ్చే ఫలితాలను రద్దు చేయించాలని రిపబ్లికన్లు భావించారు. వాషింగ్టన్‌లో తమ ప్రాతినిధ్యాన్ని మరింత ఎక్కువ చేసి చూపించేందుకు దక్షిణాదివారూ దీనినే ఆయుధంగా వాడుకున్నారు.

కానీ దక్షిణాదిన పేదలైన తెల్లజాతివారు నల్లజాతివారిని తమ కూలీకి పోటీవచ్చేవారిగా పరిగణించారు. ఇక్కడ భూ యజమానులు వర్ణ వివక్షను చూపించారు. వ్యవసాయక వర్గంతో పోల్చినప్పుడు వారికొచ్చే ప్రయోజనాలపై స్థానికులైన తెల్లజాతి ఓటర్లను ఒప్పించారు. తమకు కట్టుబాట్ల నుంచి విమోచన కలగడమే కాదు నీగ్రో కార్మికులకు యజమానులుగా, భూమి యజమానులుగా, ధనిక రైతులుగా మారే అవకాశం వస్తుందనే ఆలోచనలను పేదలైన తెల్లజాతివారిలో కల్పించారు. నీగ్రోల డిమాండ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వారు అడ్డుకోవాలనుకున్నారు. వచ్చే విప్లవాన్ని తమదైన రక్తపాతం, దారుణమైన క్రూరత్వాలతో ఆపేందుకూ సిద్ధపడ్డారు.

ఉత్తరాదిన, "నీగ్రోలకు పౌర హక్కులు కావాలని దేశం కోరుకోవడం లేదని, నిలకడగా ఉన్న దక్షిణాది కార్మికులతో దక్షిణాది భూమి యజమానులు సంధి కుదుర్చుకోవడం ద్వారా జాతీయ పరిశ్రమ

ముందుకెళ్ళే మార్గం సులభతరం కావాలని...అనుకున్న అబాలిషనిస్టులు (అమెరికాలో బానిసత్వం రద్దు కావాలని కోరుకున్నవారు) వాటిని సాధించలేకపోయారు. దీంతో "శ్రామికుల నియంత్రణ....ఉత్తరాది పెట్టుబడిదారులను వెళ్ళగొట్టేందుకు తెల్లజాతి శ్రామికులతో సమన్వయం కుదుర్చుకున్న దక్షిణాది తెల్లజాతివారి చేతుల్లోకి వెళ్ళిపోయింది. వారు దక్షిణాది తరహా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను అనుసరించారు.

వర్గ ఆధారిత అణచివేతకు జాతి వివక్ష ఆజ్యంగా మారింది. సామాజిక వర్గ సరిహద్దులను గీస్తున్న జాతి వివక్ష వేదన కలిగిస్తోంది. ఈ రెండింటి వల్ల బహిష్కరణకు గురౌతున్న నల్లజాతివారు అమెరికా సమాజంలో సహజంగానే అభద్రతకు గురవుతున్నారు. భయంకరమైన హింసకు గురవుతూ అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులను చవిచూస్తున్నారు.

ఇది ఇలా దశాబ్దాల పాటు కొనసాగడం వల్ల వచ్చే ఫలితం ఎలా ఉంటుంది? నల్లజాతి వారి వేతనాలు ప్రాథమికంగా అసలు లేవు, ఉన్నా చాలా తక్కువగా ఉన్నాయి. ఈ పరిస్థితి వారిని తీవ్రమైన ఆందోళన, వ్యాకులతకు గురిచేసింది. నల్లజాతి భూ యజమానులూ ప్రతిఘటించారు, ఇది క్రమంగా కొత్త ఒప్పంద అధికారుల చర్యలను వ్యతిరేకించే వరకూ వెళ్ళింది. ఇందుకు కారణం దక్షిణాది ఫ్యూడల్ భూస్వాములు అనుసరిస్తున్న దోపిడీ విధానాలు, కౌలు, కుట్రపూరిత లీజు విధానం. ఇవన్నీ కలగలిపి... ఉత్తరాది పెట్టుబడుదారులకు అందిన లాభాలతో పోలిస్తే దక్షిణాది వారికి వచ్చేది తక్కువ. దక్షిణాది నల్లజాతివారి ఉత్పత్తుల విలువ కూడా తక్కువే. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక యంత్రాంగంలో నిలకడైన సముచిత స్థానం ఆక్రమించకుండా అత్యధిక నల్లజాతివారిని అడ్డుకున్నారు. వారిని నాశనం చేసే ముప్పుని కొనితెస్తున్న, తమను అవశేషాలుగా మిగల్చనున్న ఈ అసంబద్ధతపై వారు విసిగిపోయారు.

చివరకు, మంచి వేతనాన్ని అందుకునే పనులు చేజిక్కించుకునేందుకు, వారి సామాజిక హోదాను పెంచుకునేందుకు, సురక్షితంగా ఉండేందుకు ఎక్కువమంది నల్లజాతివారిని అనుమతించేలా అమెరికా రాజకీయ వ్యవస్థను తగినంతగా తెరిచారు. నల్లజాతివారి ఊహలకు కూడా అందనంతగా 1950లో మిచిగాన్‌లో 43 శాతం మంది నల్లజాతి పురుషులు ఆటో పరిశ్రమలో పనిచేశారని....విక్టర్ పెర్లో రాసిన పుస్తకం 'పీపుల్ వెర్సస్ ప్రాఫిట్స్' (పేజీ 181) పేర్కొంది.

ఇక్కడ వాదన సామాజిక వర్గ వ్యత్యాసాలపై కేంద్రీకృతమైంది. కానీ మనుషుల మధ్య తేడాలను సృష్టించే ఉద్దేశంతో అనుసరించే జాతి వివక్ష కూడా ఇక్కడ అంశమే. జాతివివక్ష భావనపై రాజకీయ శాస్త్రవేత్త అడాల్ఫ్ రీడ్ జూనియర్ విశదీకరణను ఇక్కడ చెప్పుకోవడం సమంజసం. సామాజిక సంక్షోభంతో తలపడేందుకు అణచివేతదారులు కనుగొన్న ఆయుధమే జాతివివక్ష అన్న చరిత్ర చెబుతున్న వాస్తవం అని రీడ్ వివరించారు. తెల్లజాతి సెటిలర్లు, ఇతర దోపిడీ దారులు మనుషుల మధ్య తేడాలను సృష్టించడం- శారీరకంగా, సాంస్కృతికంగా, మతపరంగా ఇతరత్రా...ఉన్నత వర్గాల ఆధిపత్యంలో మగ్గడం - ఇదంతా అత్యంత హేయమైన జాతి వివక్ష భావన అని ఆయన పేర్కొన్నారు. అణచివేతను మరింతగా సాగించేందుకు మానవ సమాజంలో అసమానతలను ఆయుధంగా వాడుకునే సామర్థ్యాలను వారు పెంచుకున్నారు.

ఇందుకు ఒక ఉదాహరణ : పునర్నిర్మాణం ప్రారంభమైన తర్వాత దక్షిణాది ఉన్నత వర్గాలు...నల్లజాతి, తెల్లజాతిలో కిందిస్థాయి వారి మధ్య విద్వేషాగ్ని రగిల్చారు. ఉత్తరాదిన కూడా ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో నల్లజాతి వారు, తెల్లజాతి వారు ఉమ్మడి పోరాటంలో ఐక్యమవ్వడం అంత సులభంగా జరిగేది కాదనే దుస్థితి ఏర్పడింది.

వర్గ ఆధారిత అణచివేతకు జాతి వివక్ష ఆజ్యంగా మారింది. సామాజిక వర్గ సరిహద్దులను గీస్తున్న జాతి వివక్ష వేదన కలిగిస్తోంది. ఈ రెండింటి వల్ల బహిష్కరణకు గురౌతున్న నల్లజాతివారు అమెరికా సమాజంలో సహజంగానే అభద్రతకు గురవుతున్నారు. భయంకరమైన హింసకు గురవుతూ అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులను చవిచూస్తున్నారు.

సహజంగానే కొన్ని ప్రాథమిక ఆలోచనలు ఈ ప్రయత్నానికి ఊతమిచ్చేవనడంలో సందేహం లేదు. ఒకటి.. ఒకరికి గాయమైతే అందరికీ గాయం కావడం. రెండోది, పాలకవర్గ హక్కులు, అణచివేత ఒకే గాడిలో ప్రయాణించడం. మూడోది, సమానత్వానికి అంకితభావం విప్లవాత్మకంగా ఉండడం లేకపోవడం.

“నా వంతుగా నేను, సంస్కృతులు, రాజకీయ వర్గాల్లోకి లోతుగా చొచ్చుకువెళ్ళాను. ఇక్కడ ఒక పెను ప్రమాదం పొంచి ఉందని ఖచ్చితంగా చెప్పగలను. సిద్ధాంతరహితమైన ఆఫ్రికాకు అది ముప్పుగా పరిణమించనుంది” అని వలసవాద వ్యతిరేక మేథావి, కార్యకర్త ఫ్రాంజ్ ఫనోన్ చెప్పారు. ఇక్కడ మనం ఆఫ్రికా స్థానంలో అమెరికాను పెట్టి చూడాల్సిన అవసరముంది.

ఐక్యరాజ్యసమితి-తెలుసుకోవాల్సిన అంశాలు

డా॥ తక్కోలు మాచిరెడ్డి

1945వ సంవత్సరం అక్టోబరు 24వ తేదీ ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించింది. 1939లో రెండో ప్రపంచయుద్ధం ఆరంభం కావడంతో అంతకు ముందున్న నానాజాతిసమితి అంతమయింది.

ఇటలీ ఫాసిస్టు పాలనకూ, జర్మన్ నాజీ శక్తుల దురాక్రమణకూ, దౌర్జన్యానికి గురైన దేశాలు- ముఖ్యంగా, గ్రీసు, బెల్జియం, జెకొస్లొవేకియా, లక్సెంబర్గ్, నార్వే, పోలెండ్, యుగొస్లావియాలు 1941 జూన్‌లో, లండన్‌లో సమావేశమై ప్రపంచశాంతికై ఒక తీర్మానం ఆమోదించారు. ఆ తర్వాత, ఆగస్టు 14, 1941లో బ్రిటిషు ప్రధాని విన్‌స్టన్ చర్చిల్, అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్‌లు అట్లాంటిక్ మహాసముద్రంలో, ఒక ఓడలో సమావేశమై, సుదీర్ఘ చర్చల అనంతరం ఎనిమిది అంశాలతో కూడిన ఒక ప్రకటనపై సంతకాలు చేశారు. దీనినే అట్లాంటిక్ చార్టర్ అంటారు. దీనిలోని ముఖ్యాంశాలు ఏమిటంటే,

1. అసంరా- అంటే, అమెరికా సంయుక్త రాష్ట్రాలు బ్రిటన్‌లు అన్యదేశాల భూభాగాలను ఆక్రమించరాదు.

2. ప్రజలకు తమకిష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడంలో పూర్తిగా స్వాతంత్ర్యం ఉండాలి.

3. కార్మికుల స్థితిగతులను మెరుగుపరచాలి. కార్మికుల ఆర్థిక ప్రగతి, సాంఘిక భద్రతలే అన్ని దేశాల లక్ష్యంగా ఉండాలి.

కాని, ఇది ఒట్టి ప్రకటనగానే మిగిలిపోయింది. బ్రిటన్ మనదేశానికి - స్వాతంత్ర్యం ఇవ్వడానికి ఆ తర్వాత ఆరేండ్లు పట్టింది. కార్మికుల అధోగతి కొనసాగింది.

1943 అక్టోబరు 30న మాస్కోలో ఐక్యరాజ్యసమితి ఏర్పాటుకై ఒక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బ్రిటీషు విదేశాంగ మంత్రి ఆంథొని ఈడెన్, అసంరా విదేశాంగ కార్యదర్శి కార్డల్ హాల్, రష్యా విదేశాంగమంత్రి మొలొతోవ్, చైనా ప్రతినిధి ఫూపింగ్ షంగ్ ప్రపంచశాంతి స్థాపనకై ప్రతిజ్ఞ చేశారు.

తర్వాత, 1945 ఫిబ్రవరిలో - అంటే రెండవ ప్రపంచయుద్ధకాలంలో యాల్టాలో - రూజ్‌వెల్ట్, చర్చిల్, స్టాలిన్‌లు సమావేశమయ్యారు. ప్రపంచశాంతి భద్రత పరిరక్షణకై ఓ సంస్థ ఏర్పాటు చేయాలనీ, అందులో అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, చైనా దేశాలకు వీటో అధికారం ఉండాలనీ తీర్మానించారు.

అటు తర్వాత, శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో జరిగిన సమావేశంలో 111 ప్రకరణాలతో కూడిన ఐక్యరాజ్యసమితి చార్టరును ఆమోదించి, అది 24 అక్టోబరు 1945 నుంచి అమల్లోకి వస్తుందని ప్రకటించారు. అప్పటికి 51దేశాలు మాత్రమే ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలుగా చేరినాయి.

చార్టర్‌లోని మొదటి అధికరణంలో ఐక్యరాజ్యసమితి లక్ష్యాలను పేర్కొన్నారు. అవేమిటంటే- (ఒకటి)

1. అంతర్జాతీయ శాంతిభద్రతలను కాపాడటం.

2. సమాన హక్కులు, జాతి స్వయంనిర్ణయాధికారం ప్రాతిపదికపై వివిధ దేశాల మధ్య స్నేహ సౌహార్ధాలను పెంచడం, విశ్వశాంతిని పటిష్టంచేయడం కోసం తగిన చర్యలు తీసుకోవడం.

3. అంతర్జాతీయ స్థాయిలో సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, మానవతా సంబంధమైన సమస్యల పరిష్కారంకోసం జాతి, మత, లింగ, భాషా వివక్షలు లేకుండా, అందరికీ ప్రాథమిక స్వేచ్ఛలు లభింపజేసే నిమిత్తం అంతర్జాతీయ సహకారాన్ని సాధించడం కోసం కృషి చేయడం.

4. ఈ లక్ష్యాలను సాధించడంలో అన్నిదేశాల చర్యలను సమన్వయపరచే కేంద్రంగా ఐక్యరాజ్యసమితిని తీర్చిదిద్దడం.

ఇక ఐక్యరాజ్యసమితి సభ్యత్వ విషయానికి వస్తే, ముందు భద్రతా సమితి సిఫారసు అవసరం. అలా చేరాలనుకున్న దేశ సభ్యత్వానికి భద్రతాసమితి శాశ్వత సభ్యులందరి ఆమోదం అవసరం. అంటే, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బ్రిటన్, రష్యా, ఫ్రాన్సు, చైనాలు దీనికి అంగీకరించాలి అందరూను. అంతేకాదు, దీనితో పాటు 10 అశాశ్వత సభ్యదేశాల సాధారణ మెజారిటీతో కూడా ఆ దేశ సభ్యత్వాన్ని సమర్థించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి సభ్యదేశాల సంఖ్య 192కు పైగానే ఉంది.

ఇకపోతే, సమితి స్వరూపాన్ని గురించి చూద్దాం. ఐక్యరాజ్యసమితిలో ఆరు ప్రధానవిభాగాలున్నాయి. అవేమిటంటే-

1. సాధారణ సభ, 2. భద్రతాసమితి, 3. ధర్మకర్తృత్వ సంఘం, 4. ఆర్థిక-సాంఘిక సమితి, 5. అంతర్జాతీయ న్యాయస్థానం, 6. ఐక్యరాజ్య సమితి సచివాలయం.

వీటిలో, అంతర్జాతీయ న్యాయస్థానం నెదర్లాండ్స్‌లోని హేగ్ నగరంలో స్థాపించబడినది. మిగిలిన ప్రధాన కార్యాలయాలన్నీ న్యూయార్క్‌లో ఉన్నాయి. ఇవికాక, ఐక్యరాజ్యసమితికి కొన్ని ప్రత్యేక సంఘాలున్నాయి. వాటిలో ముఖ్యమైనది యునెస్కో అంటే ఐక్యరాజ్యసమితి విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ. దీని ముఖ్యాలయం ప్యారిస్‌లో ఉంది.

ఇక, మన దేశ విషయం తీసుకుంటే, 1945 జూన్ 26వ తేదీన శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన అంతర్జాతీయ సభలో ఐక్యరాజ్యసమితి చార్టర్లును ఆమోదించిన 51 వ్యవస్థాపక దేశాల్లో మనదేశం కూడా ఉంది. 1953లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రథమ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. భద్రతాసమితిలో మనదేశం చాలాసార్లు సభ్యత్వం పొందింది. అంతేకాదు అలీనోద్యమ నాయకత్వం తీసుకుని భద్రతా సమితిలో అలీనదేశాల ఆశయాలను, ధ్యేయాలను ముందుకు తీసుకెళ్లింది.

సాధారణ సభ విషయానికి వస్తే, ఆ సభ ఆధ్వర్యంలో నడిచే వివిధ సంఘాల్లో, మనదేశం క్రియాశీల పాత్ర నిర్వహించింది. ఉదాహరణకు, దక్షిణాఫ్రికా దేశంలో మండేలాకు ముందు, శ్వేతజాతి ప్రభుత్వం అనుసరించిన ప్రజాతి వివక్షను, జాతి వెలివిధానాన్ని ప్రతిఘటించే ప్రత్యేక సంఘానికి మనదేశం సంపూర్ణ సహకారం అందించింది. వలసవాద

ప్రపంచం ఆరు ప్రధాన సంక్షోభాలను ఎదుర్కొంటున్నది.

1. ప్రపంచ ఆరోగ్య సంక్షోభానికి దారితీసిన కరోనావైరస్ మహమ్మారి.

2. పర్యావరణ సంక్షోభం

3. ఆర్థిక సంక్షోభం

4. రాజకీయ సంక్షోభం

5. సైనిక సంక్షోభం

6. పాలనా సంక్షోభం

ఈ ఆరు సంక్షోభాలు ఒకదానికొకటి అనుసంధానించబడి ఉంటాయి. ఒకదానినొకటి ప్రేరేపిస్తాయి. వాటిని విడివిడిగా సంభోధించడం అసాధ్యం. కాబట్టి విశ్వసనీయమైన ప్రత్యామ్నాయాన్ని కనుగొనడానికి బహుకోణాల నుండి పరిశీలించడానికి, అర్థం చేసుకోవడానికి, వివరించి చెప్పడానికి అన్నిటిని కలిపి చూడవలసిన అవసరం ఉంది.

ప్రపంచ ఆరోగ్య సంక్షోభానికి దారి తీసిన మహమ్మారి

పెట్టుబడి దారీ విధానంలో వన్యప్రాణుల వ్యాపారంతో వాటి సహజ ఆవాసాల నుండి మానవ శరీరాలకు వైరస్ వ్యాపించినట్లు వెల్లడవుతున్నది. పెట్టుబదారులు సహజ ప్రకృతి వనరులను దోపిడీ చేయుట వలన అడవుల నిర్మూలన, వన్యప్రాణుల ఆవాసాలు నాశనం

పెట్టుబడి దారీ వర్గాల ఆర్థిక పథకాలు. అత్యధిక ప్రజల్లో ఆర్థిక బాధలు, రాజకీయ నిరాశను, పరాయీకరణను పెంచుతుంది. కాఠిన్యత, ఇటువంటి ఆర్థిక సంస్కృతి ఆర్థిక సంక్షోభాన్ని పెంచడంతో పాటు సహజ వనరులపై మార్కెట్ శక్తులకు సర్వాధికారాలు కట్టబెట్టి పెట్టుబడి దారీ వర్గాల జేబులు నింపడానికి తోడ్పడుతుంది. ఈ పరిస్థితి నుండి త్వరగా కోలుకోవాలంటే కాఠిన్యంతో కూడిన నయా ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి, శాశ్వత మార్గం పెట్టబడి దారీ విధానాన్ని సంస్కృతిని ప్రజా ఉద్యమాల ద్వారా అంతంచేయాలి. స్థిరమైన ఆర్థిక, సమాజిక వ్యవస్థలను నిర్మించడానికి సహజవనరులపై నియంత్రణ ఉండాలి.

కావడం జరుగుతున్నది. లాభార్జన కోసం ప్రకృతిని నాశనం చేయుటయే ఈ మహమ్మారి విపత్తులకు ప్రధాన కారణం. రెండు వైరస్‌లు సహజ అతిధేయ (ప్రకృతి) నుండి మానవ శరీరంలోకి ప్రవేశిస్తున్నాయి. కరోనా ద్వారా, ఇతర రూపాలలో వచ్చిన ప్రపంచ ఆరోగ్య సంక్షోభం పెట్టుబడిదారీ విధాన ఉత్పత్తులే తమ లాభాలను మానవ శరీరాలను ప్రకృతిని వనరులుగా ఉపయోగించుకుంటున్నారు. వ్యాధులను ఆరోగ్య భీమా, మందుల తయారీ కార్పోరేట్ సంస్థలు వ్యాపార అవకాశాలుగా ఉపయోగ పెట్టుకుంటున్నాయి. లాభాలార్జించి పెడుతున్న ఆరోగ్య రక్షణ, ఆర్థిక వ్యవస్థ ప్రపంచ వ్యాపితంగా ఆరోగ్య సంక్షోభం పెరగడానికి దారి తీస్తున్నది. ప్రజారోగ్య మౌలిక వసతులను, ప్రైవేటీకరణ చేయడం, ఆరోగ్య సేవలను కార్పోరేటీకరణ చేయడం వలన కరోనా వైరం మహా విపత్తుగా పరిణమించి ప్రస్తుత ఆరోగ్య సంక్షోభాన్ని తీవ్రం చేసింది. అనారోగ్యాన్ని, వ్యాధులను వ్యాపార వనరులుగా చూసే ఆర్థిక వ్యవస్థ నమూనాను విడనాడి ఆరోగ్యాన్ని మానవ హక్కుగ చూడటమే ప్రత్యామ్నాయ మార్గం. ఆరోగ్య సంరక్షణను జాతీయకరణ, సార్వత్రీకరణ చేయుట మాత్రమే ప్రత్యామ్నాయ మార్గం.

పర్యావరణ సంక్షోభం

అసాధారణమైన పర్యావరణ సంక్షోభం సహజమైనదికాదు. పెట్టుబడిదారీ విధానంలో మానవ అత్యాశల కనుగుణంగా సమాజం పెరుగుట ద్వారా అడవులు నాశనం చేయబడుతున్నాయి. పర్యావరణ సహజ వనరులను విచ్చల విడిగా దోపిడీ చేయడం వలన పెట్టుబడిదారీ వ్యవస్థ పర్యావరణ అసమతుల్యతను తీవ్రం చేస్తుందని వెల్లడిస్తుంది. భూగోళం వేడి నుండి కాలుష్యం, కలుషితాలు పెరగడానికి పెట్టుబడిదారీ విధాన ఉత్పత్తిదారులు, వారికున్న లాభాపేక్షే ప్రధానకారణాలు. భూమి గాలి, నీటిని విధ్వంసం చేస్తున్నది. గాలి, నీటి ద్వారా వచ్చే వ్యాధులు పెట్టుబడిదారీ వ్యవస్థ వలన సంక్రమించినవే. విచక్షణా రహితంగా పర్యావరణాన్ని నాశనం చేయడం మానవ మనుగడకే ముప్పు. పర్యావరణ సంక్షోభం ప్రపంచ ఆర్థిక, ఆరోగ్య సంక్షోభాలను తీవ్రం చేస్తుంది. స్థిరమైన ఆర్థిక, సామాజిక భవిష్యత్తుకు లాభార్జనే ప్రధానలక్ష్యంగా ఉన్న పెట్టుబడి దారీ వ్యవస్థను తొలగించడం అనివార్యం.

ఆర్థిక సంక్షోభం

ఆర్థిక సంక్షోభంపెట్టుబడిదారీ విధానంలో ఒక భాగం. ఆర్థిక సంక్షోభం నుండి బయట పడటానికి ప్రత్యామ్నాయం మార్కెట్లను ఉత్తేజితం జేయుటకు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని నయాఉదారవాదులు చేసే వాదనలు అవాస్తవం. కఠిన నిర్ణయాలు అనేవి ఆర్థిక విధానం కాదు. పెట్టుబడి దారీ వర్గాల ఆర్థిక పథకాలు. అత్యధిక ప్రజల్లో ఆర్థిక బాధలు, రాజకీయ నిరాశను, పరాయీకరణను పెంచుతుంది. కాఠిన్యత, ఇటువంటి ఆర్థిక సంస్కృతి ఆర్థిక సంక్షోభాన్ని పెంచడంతో పాటు సహజ వనరులపై మార్కెట్ శక్తులకు సర్వాధికారాలు కట్టబెట్టి పెట్టుబడి దారీ వర్గాల జేబులు నింపడానికి తోడ్పడుతుంది. ఈ పరిస్థితి నుండి త్వరగా కోలుకోవాలంటే కాఠిన్యంతో కూడిన నయా ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి, శాశ్వత మార్గం పెట్టబడి దారీ విధానాన్ని సంస్కృతిని ప్రజా ఉద్యమాల ద్వారా అంతంచేయాలి. స్థిరమైన ఆర్థిక, సమాజిక వ్యవస్థలను నిర్మించడానికి సహజవనరులపై నియంత్రణ ఉండాలి.

రాజకీయ సంక్షోభం

నయా ఉదారవాద విధానాల ద్వారా వచ్చిన మార్పు సోషల్ డెమొక్రసీ సంక్షేమ విధానాల నుండి బూర్జువా ప్రజాస్వామ్యానికి దారి తీసింది. ఇక్కడ మార్కెట్ శక్తులు పరోక్షంగా ఎదురులేకుండా అధికారాన్ని చెలాయిస్తాయి. ఆ వ్యవస్థలో ఒక ప్రక్క సంపద పోగుపడటం, మరో ప్రక్క బాధలు పెరుగుతాయి. ప్రజా స్వామ్య రాజకీయ శక్తుల చట్టబద్ధతను ఆటంక పరుస్తుంది. ఈ సందర్భంలో మతతత్వ, అభివృద్ధి నిరోధక శక్తులు పెరిగి రాజకీయ శూన్యతను పూరించడమేగాక, జాతీయత, సంస్కృతి, మతం పేరుతో పెట్టుబడిదారీ రాజకీయాలకు చట్టబద్ధతను కల్పిస్తుంది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ఉదారవాద ప్రజాస్వామిక దేశాలలో ఇటీవల చోటు చేసుకున్న తిరుగుబాట్లు రాజకీయాలలో మితవాదమార్పు, అభివృద్ధి నిరోధక ధోరణులు ప్రతిబింబిస్తాయి. వ్యవస్థాపరమైన పెట్టుబడిదారీ సమీకరణకు సహాయపడుతుంది. ప్రజల రక్షణకు ప్రజాఐక్యత, సమిష్టి దృక్పథం మాత్రమే ప్రత్యామ్నాయంకాగలదు.

ఈ ఆరు సంక్షోభాలు పెట్టుబడిదారీ విధానం యొక్క సహజ సిద్ధ స్వభావాలు. పెట్టబడిదారీ విధానం అంపశయ్యపై ఉన్నట్లు పెట్టుబడి దారీ విధానం భిన్న అవతారాలు వెల్లడవుతున్నాయి. పెట్టుబడిదారీ విధానం పరిధిలో సంక్షోభాన్ని పరిష్కరించడం సాధ్యం కాదు. ప్రపంచపెట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థ క్షీణదశ ప్రపంచీకరణ. అది శాంతిని, అభివృద్ధిని వాగ్దానం చేసింది. వాస్తవానికి బాధలను, సంక్షోభాన్ని ప్రపంచీకరణ చేసింది.

సైనిక సంక్షోభం

నియంతృత్వ, అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలు తమ అధికారాలను కాపాడు కోవడానికి ఘర్షణలు, వివాదాలు, యుద్ధాలను ప్రేరేపిస్తాయి. ప్రపంచ వ్యాపితంగా పెరిగిన జాతీయ యుద్ధోన్మాదం భూమి, గాలి, సముద్రాలు, అంతరిక్ష సైనిక సంక్షోభాలను సృష్టిస్తుంది. అంతర్జాతీయ ఆయుధ వాణిజ్యానికి కూడా ఆజ్యం పోస్తుంది. మానవ విధ్వంసక ఆయుధాలను అమ్ముకోవడానికి, ఆర్థిక మునాదులను విస్తరింపచేసుకోవడానికి వలసవాద సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారులు సైనిక సంక్షోభాన్ని ఒక అవకాశంగా తీసుకుంటాయి. తుపాకులు, పెట్టుబడిదారీ ప్రపంచీకరణ కలిసి పయనిస్తాయి. దేశభద్రత పేరుతో సైనిక పారిశ్రామిక కూటమి రక్షణ బలగాలను పటిష్టం చేస్తాయి. అది ప్రజల జీవితాలను పణంగా పెట్టి పెట్టుబడి భద్రతకు హామీ కల్పిస్తుంది. రాజ్యాలు, ప్రభుత్వాలు ప్రజల యొక్క బాధలను గాలికి ఒదిలి అన్నివనరులను సైనిక అవసరాల కోసం ఖర్చు పెడుతుంది. సైనిక సంక్షోభం ప్రజల సంక్షేమాన్ని చెత్త కుండీలో పడవేస్తుంది. రక్షణ వ్యయం పెరుగుదల పర్యావరణానికి, మానవ జీవితాలకు, శాంతి, అభివృద్ధికి ప్రమాదకరంగా పరిణమిస్తుంది.

పాలనా సంక్షోభం

ప్రపంచ, ప్రాంతీయ, జాతీయ, స్థానిక పాలనలలో పెరుగుతున్న సంక్షోభానికి నేటి ప్రపంచమే సాక్ష్యం . పాలనా సంక్షోభం అంటే అర్థం చట్టబద్దపాలన, పారదర్శకత, జవాబుదారీ తనం సంక్షోభమే. నేర స్వభావం కలిగిన పెట్టబడి దారీ వ్యవస్థ పారదర్శకం లేని, జవాబుదారీతనం లేని వ్యవస్థను కోరుకుంటుంది. అది స్వేచ్ఛగా పెట్టుబడి తరలింపు, కార్మికుల నియంత్రణ, వివిధ రూపాలలో చట్టపరమైన నియంత్రణలను అమలు జరుపుతుంది. చట్టాలు ప్రజలకు, స్వేచ్ఛ మాత్రం పెట్టుబడిదారీ వర్గానికి. కేంద్రంలో ఈ పెట్టుబడి దారీ ద్వంద్వ వైఖరి పాలనా సంక్షోభాన్ని సృష్టిస్తుంది. ఆర్థిక, సామాజిక అసమానతలు, చట్టవిరుద్ధ రాజకీయాలు, అనైతిక ఆలోచనలు కూడా పాలనా సంక్షోభానికి దారి తీస్తాయి. స్వేచ్ఛ, ప్రగతి, సామ్యవాద, సహకార, ప్రజాస్వామ్య పాలన కొరకు జరిగే పోరాటాలు ప్రత్యామ్నాయ మార్గాలు, అవి పెట్టుబడి దారీ వ్యవస్థను నాశనం చేస్తాయి.

ఈ ఆరు సంక్షోభాలు పెట్టుబడి దారీ విధానం యొక్క సహజ సిద్ధ స్వభావాలు. పెట్టబడిదారీ విధానం అంపశయ్యపై ఉన్నట్లు పెట్టుబడి దారీ విధానం భిన్న అవతారాలు వెల్లడవుతున్నాయి. పెట్టుబడిదారీ విధానం పరిధిలో సంక్షోభాన్ని పరిష్కరించడం సాధ్యం కాదు. ప్రపంచపెట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థ క్షీణదశ ప్రపంచీకరణ. అది శాంతిని, అభివృద్ధిని వాగ్దానం చేసింది. వాస్తవానికి బాధలను, సంక్షోభాన్ని ప్రపంచీకరణ చేసింది. పెట్టుబడిదారీ విధాన జ్యోతిష్కులు దేవుళ్ళందరిని కోల్పోయారు. చివరకు తాము నమ్ముకున్న అభివృద్ధి ప్రచారదేవుడు ఉపయోగం కూడా తీరిపోయింది. పెట్టుబడిదారీవిధానం విపత్తు అనుభవాల నుండి, దాని సంక్షోభాల చరిత్రనుండి నేర్చుకోవలసిన సమయం ఇది. పెట్టుబడిదారీ విధానంలో వ్యక్తి స్వేచ్ఛ ఉండదు. మెజారిటీ ప్రజలు బాధపడుతుంటారు. వ్యక్తిగత స్వేచ్ఛ సామూహిక స్వేచ్ఛతో ముడిపెట్టబడి ఉన్నాయి. స్వేచ్ఛ, సమానత్వం న్యాయం సౌభ్రాతృత్వం కొరకు పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా జరిగే ప్రపంచ వ్యాపిత పోరాటాలే ప్రత్యామ్నాయం. ప్రపంచ వ్యాపిత కార్యాచరణ, ప్రతిఘటన ఉద్యమాలు మాత్రమే సోషలిజం వెలుగులను పునర్వికసింపజేస్తాయి.

నిర్మూలన ప్రకటనను అమలుపరిచే ప్రత్యేక సంఘంలో ప్రధాన పాత్ర నిర్వహించింది. శాంతి పరిరక్షక దళాల కార్యకలాపాల ప్రత్యేక సంఘంలో క్రియాశీలమైన పాత్ర నిర్వహిస్తూ, పేరు తెచ్చుకుంది.

సాధారణ సభను సర్వప్రతినిధి సభ అని కూడా పేర్కొంటారు. కాని, విచిత్రమేమిటంటే, అగ్రరాజ్యమైన అమెరికా సంయుక్త రాష్ట్రాల అభ్యంతరం వల్ల ప్రపంచంలో కెల్లా పెద్ద దేశం జన చైనా 1971 అక్టోబరు వరకు ఐక్యరాజ్యసమితి సభ్యత్వం పొందలేకపోయింది.

భద్రతామండలికి అంతర్జాతీయ శాంతిభద్రతలను రక్షించడం ప్రధాన బాధ్యత. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్, చైనాలు భద్రతామండలిలో శాశ్వత సభ్యులు. ఈ దేశాలకు వీటో హక్కు ఉంది. అంటే, వీటిలో ఏ ఒక్క దేశం అంగీకరించకపోయినా, మండలి నిర్ణయాలు అమలు జరగవు. మండలిలో పది అశాశ్వత సభ్యదేశాల్ని సర్వప్రతినిధి సభ ఎన్నుకుంటుంది. ప్రస్తుత ప్రపంచ పరిణామక్రమంలో, శాశ్వత సభ్యదేశాలకు వీటో హక్కు ఉండకూడదనీ, భద్రతామండలిని విస్తరించి, భారత్, జర్మనీ, జపాన్, బ్రెజిల్ లాంటి దేశాలకు అందులో స్థానం కల్పించాలనీ, ప్రపంచ ప్రజాభిప్రాయం వ్యక్తమవుతోంది.

రస్సెల్, ఐన్‌స్టెయిన్‌లు ఒక సూత్రం ప్రపంచం ముందుంచారు. 'యుద్ధమా- మానవజాతి అంతమా? ఏది కావాలి?'. ఇంకానా ఇకపై వద్దు యుద్ధాలు. చైనా సముద్రంలో అమెరికా యుద్ధనౌకలు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం మరో ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయేమో. మరి చూడాలి. ఐరాసకు సొంత సైన్యం ఉండి తీరాలి.

అయినా, ఈ సందర్భంగా కొన్ని అంశాలను పేర్కొనాలి. భద్రతాసమితి ప్రపంచశాంతికోసం, కొరియా, కాంగో లాంటి సమస్యలు ఉత్పన్నమైనపుడు జోక్యం చేసుకుంది. కాంగోలో అంతర్యుద్ధం వ్యాపించినపుడు, ఆ యుద్ధానికి దూరంగా ఉంటూ, శాంతిభద్రతల్ని కాపాడటానికి మాత్రమే కృషి చేయాలని, సమితి సేనలను అప్పటి ప్రధాన కార్యదర్శి డాంగ్ హామర్ షెల్డ్ హెచ్చరించాడు. 1960 నాటి కాంగో సమస్యకు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, రష్యాల మధ్య అంగీకారం కుదరకపోవడంతో, ఆ సమస్యను భద్రతామండలి నుంచి సర్వప్రతినిధి సభకు తరలించడం జరిగింది. అలాగే, భారత్-పాకిస్తాన్ వివాదాన్ని పరిష్కరించడంలో భద్రతామండలి విఫలమయింది. గుడ్డిలో మెల్ల అన్నట్లు, ఉభయదేశాల మధ్య యుద్ధాన్ని నిలుపుచేసి, 1965 సెప్టెంబర్ 23న యుద్ధ విరమణ సంధికి దోహదం చేసింది. చిక్కేమిటంటే, భద్రతాసమితికి తమదంటూ చెప్పుకోదగ్గ సైన్యం లేదు. ఇతర దేశాలమీద ఆధారపడాల్సిందే. భద్రతామండలికి సొంత సైన్యం ఉండి తీరాలి. దీనికి నిధులు ప్రపంచదేశాలు సమకూర్చాలి.

అయినా, ఇన్ని పరిమితులున్నా, 1967-87 మధ్య కాలంలో నమీబియా, కంబోడియా, ఎల్‌సాల్వడోర్, సోమాలియా, అంగోలా, మొజాంబిక్, బోస్నియాలలో జరిగిన అంతర్యుద్ధాలను ఆపడానికి ఐక్యరాజ్యసమితి ఎంతగానో కృషి చేసింది. 1988లో ఐక్యరాజ్య శాంతిసేనలకు నోబెల్ బహుమతి లభించింది.

మరో కోణం నుంచి చూస్తే, ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సంస్థల కార్యకలాపాల్ని కూడా మనం మెచ్చుకోవాలి. ఈ ప్రత్యేక సంస్థలు అంతర్జాతీయ కార్మిక సంఘం, ఆహార వ్యవసాయ సంస్థ, యునెస్కో, ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి యునిసెఫ్ లాంటి సంస్థల కృషి ప్రశంసనీయం. కాని, ఐక్యరాజ్యసమితిలో లోపాలు కూడా కొన్ని ఉన్నాయి. వియత్నాంపై అమెరికా సంయుక్త రాష్ట్రాల దాడిని ఆపలేకపోయింది. ఏ దేశమైనా తన సొంత ప్రభుత్వ విధానం అనుసరించవచ్చని అట్లాంటిక్ చార్టర్- రూజ్‌వెల్ట్, చర్చిల్ ప్రకటించిన -అట్లాంటిక్ చార్టరులో ఉంది. వియత్నాం సామ్యవాద దేశంగా వెళ్ళ అమెరికాకు గిట్టక, ఆ దేశంలో లక్షలాది సైన్యాన్ని పంపి అనేక టన్నుల బాంబులు- నాపామ్ బాంబులు, రసాయన బాంబులతో - ఆ నేలపై కురిపించి, అక్కడి భూముల్ని బంజరు భూములుగా మార్చి ఐక్యరాజ్యసమితి చార్టరును చెత్తబుట్టలో వేసింది. వెనెజులా రాజధాని కారకస్‌లో జరిగిన ఒక ప్రపంచశాంతి సమ్మేళనంలో జపాన్ ప్రతినిధి మాట్లాడుతూ, 1945లో హిరోషిమా, నాగసాకిలపై వేసిన అణుబాంబుల దుష్ప్రభావం వల్ల ఇవ్వటికింకా జపాన్‌లో వికలాంగులు జన్మిస్తున్నారన్నాడు. ఇదే సమావేశంలో ఇజ్రాయిల్ నుంచి వచ్చిన ఒక అమ్మాయి వాళ్ళ ప్రభుత్వం అనుసరిస్తున్న యూదువాదాన్ని ఖండించింది. ఈ సమావేశంలో నేనూ పాల్గొన్నాను. రెండవ ప్రపంచయుద్ధానికి కారణం అసత్యమైన ఒక సిద్ధాంతం. హిట్లర్ అనేవాడు - జర్మన్ జాతి అత్యుత్తమైన ఆర్యజాతి. వారే ప్రపంచాన్ని పరిపాలించాలి అని. అందుకే పొరుగు దేశాలపై దండెత్తి ప్రపంచయుద్ధానికి నాంది పలికాడు.

మరో సిద్ధాంతం ఉంది. యుద్ధాలు వస్తే ప్రపంచ జనాభా తగ్గుతుంది అని. ఈ నయా మాల్తూసియన్ సూత్రాన్ని ఖండిస్తూ, ఒక స్వీడన్ వ్యవసాయ శాస్త్రవేత్త జాకోబ్‌సన్ హెల్సింకీలో ఒక ప్రకటన చేసేసు యూరప్‌లో పండే పంటల్ని శాస్త్రీయ పద్ధతులతో పండిస్తే అవి చాలు ప్రపంచజనాభా అంతటికీ ఆకలి తీర్చడానికి. ఒక అంచనా ప్రకారం ఇంతవరకూ ప్రపంచంలో దాదాపు 15వేల చిన్న, పెద్ద యుద్ధాలు జరిగాయి. ఈ యుద్ధాల్లో నాలుగు వందల కోట్ల మంది చనిపోయారు. రస్సెల్, ఐన్‌స్టెయిన్‌లు ఒక సూత్రం ప్రపంచం ముందుంచారు. 'యుద్ధమా- మానవజాతి అంతమా? ఏది కావాలి?'. ఇంకానా ఇకపై వద్దు యుద్ధాలు. చైనా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకలు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం మరో ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయేమో మరి చూడాలి. ఐరాసకు సొంత సైన్యం ఉండి తీరాలి.


ఫోన్: 7 5696 93239

ప్రపంచాన్ని చుట్టుముట్టిన పెట్టుబడిదారీ సంక్షోభం

భవాని శంకర్‌నాయక్ (కొవెంట్రీ యూనివర్శిటి, యుకె) ✍

మహమ్మారి తర్వాత ఆర్థిక పునరుద్ధరణ అనిశ్చితంగా కనిపిస్తున్నది. పెట్టుబడిదారీ విధానాలలో ఎటుచూసినా ఆర్థికవృద్ధి చీకటిగా కనపడుతున్నది. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలలో పటిష్టంగా, బహుళ సహకారం కలిగి ఉన్నప్పటికి పక్షపాతంతో కూడిన యూరో కేంద్రీకరణ, ప్రజాస్వామ్యం లేకపోవడం, సంస్థాగతంగా పూర్వ వలసవాదుల ఆధిపత్యం కారణంగా ఆర్థిక వ్యవస్థలు భయాందోళనలకు గురవుతున్నాయి. ప్రపంచ వ్యాపితంగా పెట్టుబడి దారీ వ్యవస్థ దీర్ఘకాలిక సంక్షోభంలోకి కూరుకుపోతున్నది. సంక్షోభాల నుండి బయటపడటానికి ఆచరణీయమైన ప్రత్యామ్నాయాలను అమలుచేయుటలో పెట్టుబడి దారీ వ్యవస్థ విఫలమయింది. ఇది ప్రజలలో బాధలను సంక్షోభాలను తీవ్రం చేస్తున్నది. ఆకలి, నిరాశ్రయత నిరుద్యోగం పెరుగుతున్నాయి. నిత్యావసరవస్తువులు, ఇతరసేవల లభ్యత సరఫరా కష్టంగా మారుతున్నది. మారెట్లు కుంచించుకుపోతున్నాయి లేదా మునిగిపోతున్నాయి. రోజువారి జీవితంలో ఉత్పత్తిదారులు, వినియోగదారులు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు.

అవివేకులు, దాని వంది మాగధులు ప్రపంచీకరణను తిరస్కరించే ఆలోచనలో లేరు. కొనసాగిస్తున్నారు. పట్టుపురుగు గూళ్ళలో అత్యంత సౌకర్య జీవితాలను అనుభవిస్తున్న ఉదారవాద వాగాడంబరులు ప్రస్తుత సంక్షోభం పెట్టుబడిదారీ సంక్షోభం లేదా ప్రపంచీకరణ సంక్షోభం కాదని మూర్ఖంగా వాదిస్తున్నారు. ప్రస్తుత సంక్షోభం అత్యాశ మరియు అవివేక వ్యక్తుల వలన, ప్రభుత్వాల అసమర్థత, అనుత్పాదక రాజ్యాల వలన ఉత్పన్నమైందని కల్పిత ప్రచారం చేస్తున్నారు. స్వేచ్ఛా మార్కెట్ నేతృత్వంలోని వ్యవస్థలు ఆచరణీయమైన, సమర్థవంతమయిన ప్రత్యామ్నాయాలు మాత్రమే. ఆర్థిక, సాంఘిక, రాజకీయ, పర్యావరణ, కరోనా వైరస్ మార్గదర్శకత్వంలో వచ్చిన ప్రపంచ ఆరోగ్య సంక్షోభం ప్రభుత్వాల వైఫల్యం వలన వచ్చాయని వాదించే అభివృద్ధి నిరోధక, చారిత్రక కథనాలు పెట్టుబడిదారీ విధానానికి సహకరిస్తాయి. ప్రజాస్వామ్యం, శాంతి, అభివృద్ధి విధానాల వైఫల్యాలను మరుగుపరచి మితవాద ఆర్థికవేత్తలు, ఉదారవాద వాఖ్యాతలు, వేతనాలను గురించి ఆలోచించే బుద్ధిజీవులు, కన్సల్టెంట్‌లు, భిన్న తరహా ఆలోచన పరులు పెట్టుబడిదారీ విధాన సైద్ధాంతిక భావజాలాన్ని సమర్థిస్తున్నారు. ప్రపంచాన్ని ఆవరించిన పెట్టుబడిదారీ సంక్షోభం పాలన పాలకేతర వర్గాలకు సంబంధించి నాలుగు లక్ష్యాలను నెరవేరుస్తుంది. ఈ హాస్యాస్పదమైన ప్రచారం తాము ఇష్టపూర్వకంగా అభిమానిస్తున్న ప్రభుత్వాన్ని, దేశాన్ని వదులుకునేట్లు చేస్తుంది. రెండవది పౌరుల నమ్మకాన్ని, సామర్థ్యాన్ని, స్వత:సిద్ధ ఆలోచనను క్షీణింపచేస్తుంది. మూడవది భవిష్యత్ కొరకు శాస్త్రీయ ప్రాతిపదికగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక మార్పుకొరకు ప్రభుత్వం చేసే సామర్థ్యత బలహీనపడుతుంది. చివరగా ప్రజాస్వామిక సంస్కృతిని నాశనం చేసి నిరంకుశత్వాన్ని రుద్దడానికి సహాయపడుతుంది. అది అభివృద్ధి చెందడానికి పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరించి ఉంటుంది. ప్రపంచపెట్టబడిదారీ విధానం సాగించే అభివృద్ధి నిరోధక రాజకీయ నకిలీ కథనాలు ఈ నిర్దిష్ట నాలుగు లక్ష్యాలను సాధించడానికి సహాయ పడతాయి. నియంతృత్వాన్ని స్థాపించడంలో ఈ నాలుగు లక్ష్యాలు మూలస్థంభాలుగా నిలుస్తాయి. పెట్టుబడిదారీ సంక్షోభం యొక్క ప్రపంచీకరణ అంటే అర్థం నియంతృత్వ రాజకీయాల ప్రపంచీకరణ లేదా దానికి భిన్నమైన విధానాలు.



ప్రజాసామాన్యంతో పార్టీ సజీవ సంబంధాలుంచుకోవలసిన ఆవశ్యకత

లెనిన్

కమ్యూనిస్టు పార్టీ నిజమైన అర్థంలో కమ్యూనిస్టుపార్టీగా రూపొందాలంటే, ప్రజాసామాన్యంలో అది సన్నిహిత సంబంధం కలిగియుంటూ వారి తోడ్పాటు పొందగలగాలి. ప్రజలతో సన్నిహిత సంబంధం యొక్క ఆవశ్యకతను అర్థం చేసుకొనని కొందరు బ్రిటిష్ కమ్యూనిస్టుల వైఖరిని ఖండిస్తూ, లెనిన్ 1920లో యిలా వ్రాశాడు :


"అల్పసంఖ్యాకులు ప్రజల్ని నడపలేకపోతే వారితో సన్నిహిత సంబంధ ముంచుకోలేకపోతే, అదొక పార్టీ కాజాలదు: తానొక పార్టీ అని పిలుచుకొన్నప్పటికీ, దానికెట్టి విలువ ఉండదు.

ఏ పార్టీ అయినా, తాను అగ్రగామినని ఎంత గట్టిగా చెప్పుకొన్నప్పటికీ అది అగ్రగామి కాకపోవచ్చు. ఏ పార్టీ కూడ ప్రజల్ని బలవంతంగా తమ వెంట వచ్చేటట్లు చేయలేదు. తాను నాయకత్వ పాత్ర వహిస్తున్నట్లు ప్రజల ముందెన్ని ప్రకటనలు చేసినప్పటికీ, ఆ ప్రతిష్ట దానికి లభించదు.

పార్టీ నాయకత్వ పాత్రను గురించి ప్రకటనలు చేయడమే సరిపోదు : దాన్ని సాధించాలి

పార్టీ నిజంగా నాయకత్వం వహించగలగాలంటే, ఒకేఒకమార్గం ఉంది. అదేమంటే, వారి ప్రయోజనాలను సరిగా వ్యక్తం చేస్తూన్నట్లు, రక్షిస్తున్నట్లు వారు తెలుసుకోగలగాలి. తన కృషి ద్వారా, తన పాలసీ తన చొరవ ద్వారా, తన శ్రద్ధ ద్వారా ప్రజలు యీ విషయాన్ని గ్రహించేటట్లు చేయాలి. ఆ విధంగా పార్టీ ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి. ప్రజల గుర్తింపు దానికుండాలి. లెనిన్ యిలా చెప్పాడు :

"ప్రజలకు సేవ చేయాలంటే, ప్రజల ప్రయోజనాలను సరిగా గ్రహించి వ్యక్తం చేయాలంటే, అగ్రగామి దళం - పార్టీ సంస్థ - తన కార్యకలాపాలన్నిటినీ ప్రజల్లో కొనసాగించాలి; ప్రజల్లో నుంచి ఎట్టి మినహాయింపులు లేకుండా ఉత్తమోత్తములందరినీ చేర్చుకోవాలి; ప్రజలతో సంబంధాలున్నాయో లేవో, అవి సజీవ సంబంధాలో కావో అడుగడుగునా, సమగ్రంగా, నిష్పాక్షికంగా తనిఖీ చేయాలి. ఆ విధంగా మాత్రమే అగ్రగామిదళం ప్రజల్ని ఎడ్యుకేట్ చేస్తుంది:



:"మనల్ని మనం 'అగ్రగాముల' మని, అగ్రగామి దళాలను పిలుచుకొంటేనే సరిపోదు; నిజంగా మనం అగ్రగాములుగా ముందుగా వేనన్నాన్నట్లు యితరులందరూ గుర్తించే విధంగా, అంగీకరించక తప్పనివిధంగా మనం వర్తించాలి. ప్రతి కమ్యూనిస్టుపార్టీకి ఒక కార్యక్రమం ఉంటుంది. కార్మిక ప్రజల ప్రధాన ప్రయోజనాలకు అనుగుణంగా తన లక్ష్యా[illegible] పద్ధతిలో వివరించే పత్రమే పార్టీ కార్యక్రమం. పార్టీ నా[illegible] నిర్వహించాలంటే, కార్మిక ప్రజలందరికీ అర్థమయేటట్లు పో[illegible] అంతిమ లక్ష్యాలను ప్రకటించాలి. అదే సమయంలో, కార్మి[illegible] కోర్కెలను సంతృప్తి పరచేందుకొక కార్య ప్రణాళికకూడ [illegible] ప్రజా జీవితానికి సంబంధించిన అన్ని రంగాల[illegible] ప్రదర్శించేందుకు, కార్మిక ప్రజల్లో అన్ని తరగతు[illegible] గ్రహించేందుకు, వారి హక్కులకై పోరాడేందుకు కృషి చేస్తూ[illegible]

కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ కాలదోషం పట్టిన పెట్టుబ[illegible] బహిర్గతం చేస్తూ ఉంటారు, అయితే యీ రోజున ఏమి చేయా[illegible] చేయాలో చెప్పకుండా, ఖండనలకు మాత్రమే [illegible] నినాదాలీయడం పొరబాటని భావిస్తారు. "సామ్రాజ్య[illegible] వ్యతిరేకంగా కార్మిక వర్గ చైతన్యాన్ని నిశిత మొనర్చేటం[illegible] తోడ్పడు నినాదా లీయ డాన్ని లెనిన్ ఎల్లప్పుడూ వ్య[illegible]

ఆయనిలా వ్రాశాడు :

"ఒక నిర్దిష్టమైన, నిర్మాణాత్మక మైన పరిష్కారంతో [illegible] 'వ్యతిరేక 'నినాదం కార్మికుల చైతన్యాన్ని 'నిశిత' మొ[illegible] తగ్గిస్తుంది. ఎందుచేతంటే, అట్టి నినాదం నిర్జీవమైన [illegible] కేవలం గొంతుచించుకోవడం, అర్థరహితమైన ఖండన

ప్రజ లెక్కడుంటే అక్కడ పనిచేయాలి

కార్మిక ప్రజ లెక్కడుంటే అక్కడ పనిచేయడం త[illegible] కమ్యూనిస్టులు భావిస్తారు. ఇందుకు ప్రజానీకంతో అతి స[illegible] సంబంధాలుండాలి. సంఘటితమైన సంబంధాలుండాలి. [illegible] లుండాలి. లెనిన్ యిలా వ్రాశాడు :

ఆ "ప్రజలకు సేవ చేయాలంటే, ప్రజల ప్రయోజ[illegible] గ్రహించి వ్యక్తం చేయాలంటే, అగ్రగామి దళం - పార్టీ స[illegible]

కార్యకలాపాలన్నిటినీ ప్రజల్లో కొనసాగించాలి; ప్రజల్లో నుంచి ఎట్టి మినహాయింపులు లేకుండా ఉత్తమోత్తములందరినీ చేర్చుకోవాలి; ప్రజలతో సంబంధాలున్నాయో లేవో, అవి సజీవ సంబంధాలో కావో అడుగడుగునా, సమగ్రంగా, నిష్పాక్షికంగా తనిఖీ చేయాలి. ఆ విధంగా మాత్రమే అగ్రగామిదళం ప్రజల్ని ఎడ్యుకేట్ చేస్తుంది: విజ్ఞాన వంతుల్ని చేస్తుంది; వారి ప్రయోజనాల్ని వ్యక్తంచేస్తుంది; నిర్మాణమంటే ఏమిటో బోధిస్తుంది; చైతన్యయుతమైన వర్గ పంథాలో ప్రజల కార్యకలాపాలన్నిటినీ నడుపుతుంది.”

కమ్యూనిస్టులు సహజంగా ప్రజా సంఘాలకు–ట్రేడ్ యూనియన్లు,

రైతు, యువజన, మహిళా సంఘాల్లోను, యితర సంస్థల్లోను కమ్యూనిస్టులు ఆజ్ఞలు జారీచేయడం ద్వారాకాక, తమ శక్తిసామర్థ్యాల ద్వారా, సిద్ధాంత పటిష్టత ద్వారా పార్టీ పలుకుబడిని విస్తృత మొనరుస్తారు. వారు యీ సంస్థల్లో సాధారణ సభ్యులుగా ఉన్నా, బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నా యీ మార్గమే అవలంబిస్తారు. ప్రజా సంఘాలద్వారా పార్టీ కార్మిక ప్రజలతో సన్నిహిత సంబంధాన్ని పెంపొందించుకొంటుంది.

మహిళా సంఘాలు, యువజన సంఘాలు, సహకార – సంస్థలు వగైరా చాలా ప్రాధాన్యమిస్తారు. వీటి స్వతంత్ర ప్రతిపత్తిని కమ్యూనిస్టు పార్టీలు లాక్కోదలచుకోవు. పైగా, ప్రతి ప్రజాసంఘం తన ప్రత్యేక విధుల్ని పటిష్టంగా నెరవేరిస్తేనే తమపాత్రను తామునిర్వహించగలమని నమ్ముతాయి. కమ్యూనిస్టులు ఏ ప్రజా సంఘాల్లో పనిచేస్తారో, వాటి నిర్ణయాలను క్రమశిక్షణను వారు గౌరవిస్తారు; వాటి నిబంధనలను పాటిస్తారు. ప్రజల ప్రయోజనాలను మరింత చక్కగా రక్షించేటట్లు ప్రజా సంఘాలకు తోడ్పడ్డం తమ కర్తవ్యమని వారు భావిస్తారు.

ట్రేడ్ యూనియన్లలో కమ్యూనిస్టులు కార్మికుల ఆర్థిక కోర్కెలకై ఖచ్చితంగా పోరాడుతూ, కార్యరంగంలో కార్మిక ఐక్యతను పెంపొందిస్తారు. సమ్మెలు జరిగేటప్పుడు వారు సమ్మె కమిటీలలో అందరికంటే శక్తిమంతులైన ఆర్గనైజర్లుగా పనిచేస్తారు. కార్మికులు వెనువెంటనే అలాంటి కమ్యూనిస్టుల్ని బాధ్యతాయుత స్థానాలకు ఎన్నుకొంటారు.

రైతు, యువజన, మహిళా సంఘాల్లోను, యితర సంస్థల్లోను కమ్యూనిస్టులు ఆజ్ఞలు జారీచేయడం ద్వారాకాక, తమ శక్తిసామర్థ్యాల ద్వారా, సిద్ధాంత పటిష్టత ద్వారా పార్టీ పలుకుబడిని విస్తృత మొనరుస్తారు. వారు యీ సంస్థల్లో సాధారణ సభ్యులుగా ఉన్నా, బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నా యీ మార్గమే అవలంబిస్తారు. ప్రజా సంఘాలద్వారా పార్టీ కార్మిక ప్రజలతో సన్నిహిత సంబంధాన్ని పెంపొందించుకొంటుంది.

కొన్ని ప్రజాసంఘాల్లోని నాయకులు, కొన్ని సందర్భాల్లో అనేక మంది సాధారణ సభ్యులు కమ్యూనిజం పట్ల ఉదాసీనులుగా, ఒక్కొక్క ప్పుడు వ్యతిరేకంగా కూడా ఉంటారు. అట్టి సంస్థల్లో కమ్యూనిస్టులు కార్మిక ప్రజలతో సన్నిహితంగా మెలగుతారు. ప్రజలతో సంబంధాలు పెట్టుకొనేటప్పుడు రెచ్చిపోకుండా, కార్మికుల మనస్సుల్నీ హృదయాల్నీ చూరగొనాలి; వారి భ్రాంతుల్నీ, నిందల్నీ, వెటకారాల్నీ చూచి భయపడకూడదు.

కార్మిక వర్గంలో అన్ని తరగతుల వారిలోను పని చేయవలసిన అవసరాన్ని తెలియజేస్తూ, లెనిన్ మొదటి రష్యన్ విప్లవం జరుగుతున్నప్పుడే యిలా వ్రాశాడు :

ఆ “మనం యీ వర్గంలో బాగా వెనుకబడి యున్నవారితో సంబంధాలుంచుకోవడం నేర్చుకోవాలి: మన విజ్ఞానం యొక్క, జీవిత విజ్ఞానం యొక్క ప్రభావం బాగా తక్కువగావున్న వారితో సంబంధాలుంచుకోవాలి. వారితో మాట్లాడగలిగేటందుకు, వారితో మరింత సన్నిహితంగా మెలగేటందుకు, వారిలో క్రమక్రమంగా సోషలిస్టు చైతన్యం కలిగించేటందుకు మన సిద్ధాంతాన్ని పిడివాదంగా అర్థం చేసుకొనకుండా వుండేందుకు యిది అవసరం. వారికి పుస్తకాల్లో ఉన్న విషయాలను బోధించడమే కాక, వెనుకబడియున్న యీ తరగతుల దైనందిన పోరాటాల్లో పాల్గొనడం ద్వారా వారిని ఎడ్యుకేట్ చేయాలి.”

ప్రజల మధ్య పనిచేయడంలో పార్టీ ప్రాథమిక సంస్థలు బలమైన కేంద్రాలుగా ఉపయోగపడతాయి. అవి ఎక్కడైతే కార్మిక ప్రజలతో బాగా సంబంధాలుంచుకొంటాయో, ఎక్కడైతే వారిపై తమ ప్రభావం కలుగ చేస్తాయో అక్కడల్లా అవి చక్కగా పనిచేయగల్గుతాయి. సోవియట్ కమ్యూనిస్టుపార్టీలో ప్రాథమిక సంస్థలు ఎల్లప్పుడూ పరిశ్రమల ప్రాతిపదికపై ప్రధానంగా నెలకొల్పబడ్డాయి. ఫ్యాక్టరీ సంస్థలపట్ల అత్యంత శ్రద్ధ చూపబడేది. అవే కార్మికవర్గంతో అత్యంత సన్నిహితంగా ఉండే సంస్థలు.

కొన్ని సందర్భాల్లో ప్రాంతాల ప్రాతిపదికపై కూడ ప్రాథమిక సంస్థలను నెలకొల్పవచ్చు. ప్రజలతో మరింత విస్తృతమైన సంబంధాలేర్పరచు కోడానికి, చేతివృత్తులవారు, రైతులు, చిన్న వర్తకులు, వేర్వేరు వృత్తులవారు, గృహిణులు మొదలైనవారితో సంబంధాలేర్పరచు కోడానికీ

యివి ఉపయోగపడతాయి. చాలా దేశాల్లో ప్రాంతీయ ప్రాతిపదికపై పార్టీ సంస్థలు నిర్మింపబడ్డాయి. ఇది ప్రజా ఉద్యమ సంప్రదాయాలకు అనుగుణమైనట్టిది. ఈ విషయాన్ని మనం దృష్టిలో ఉంచుకోవాలి. సజీవమైన కార్యకలాపాలన్నిటిలోలాగే యిందులో కూడా, పోత పోసినట్లు ఒకే పద్ధతి నవలంబించడం హానికరం. పార్టీ యొక్క వర్గస్వభావాన్ని బట్టి పరిశ్రమ ప్రాతిపదిక పైనే ప్రాథమిక సంస్థలను నెలకొల్పడం ఉచితమే అయినా యుక్తియుక్తమైన పద్ధతి నవలంబించాలి. చాలా దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు పరిశ్రమల ప్రాతిపదికపైనా, ప్రాంతీయ ప్రాతిపదికపైనా కూడ ప్రాథమిక సంస్థలను నిర్మించుకొంటున్నాయి.

ప్రజల్ని నడపడం అంటే అర్థం వారికి ఉపదేశాలు చేయడం కాదు.. వారి దైనందిన సమస్యలను పరిష్కరించడంలో కమ్యూనిస్టులు భాగస్వాములవాలి. మార్క్సిస్టు దృక్పథంతో వాటిని పరిష్కరించేటప్పుడు, "తమ శక్తి సామర్థ్యాల ద్వారా, సిద్ధాంత ప్రభావం ద్వారా (పదవులు, హోదాల ద్వారా కాదు) నాయకత్వ పాత్ర వహించేందుకు" ప్రయత్నించాలి. (లెనిన్)

కమ్యూనిస్టులు పార్లమెంటరీ కార్యకలాపాలను సైతం ప్రజల మధ్య చేసే కృషి, ఎల్లప్పుడూ సమన్వయపరుస్తారు. అవకాశవాదులు పై తరగతులకు చెందిన ముఠాలతో ఒడంబడికలు కుదుర్చుకోడానికి ప్రజల పరోక్షంలో సమస్యల్ని పరిష్కరించడానికి మాత్రమే పార్లమెంటరీ కార్యకలాపాలను కొనసాగిస్తారు. ఇట్టి పద్ధతులను ఖండిస్తూ, లెనిన్ యిలా వ్రాశాడు :

"పశ్చిమ యూరపులోని, అమెరికాలోని కమ్యూనిస్టులు నూతనమైన, అపూర్వమైన, అవకాశవాదంతో నిమిత్తంలేని, పదవీ వ్యామోహం లేని పార్లమెంటరీ సంప్రదాయాన్ని సృష్టించడమెలాగో నేర్చుకోవాలి...."

అనేక పెట్టుబడిదారీ దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు యీ విధమైన పార్లమెంటరీ సంప్రదాయాన్ని జయప్రదంగా అభివృద్ధి చేస్తున్నాయి. యుద్ధానంతరం జరిగిన ఎన్నికలన్నింటిలోను ఫ్రెంచి, ఇటాలియన్ కమ్యూనిస్టు పార్టీలకు లక్షలాది ప్రజలు ఓటు చేస్తున్నారంటే, అందుకు కారణం లేకపోలేదు. ఈ దేశాల్లోని అనేక మున్సిపల్ కౌన్సిళ్ళలో కూడా కమ్యూనిస్టులు చాలా స్థానాలను కలిగియున్నారు. మేయర్లుగా, డిప్యూటీ మేయర్లుగా ఆ కౌన్సిలర్లుగా వారు తమ ఓటర్ల ఆజ్ఞలను పాటిస్తూ, శాయశక్తులా కృషి చేస్తున్నారు.

ప్రజాపోరాటాలతో అవినాభావ సంబంధంగల పార్లమెంటరీ కార్యకలాపాల ద్వారా కమ్యూనిస్టులు యెన్నో విజయాలు సంపాదిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. అందువల్ల వారి పలుకుబడి పెరుగుతోంది.

ప్రజలకు నాయకత్వం వహించడం, ప్రజల నుండి నేర్చుకోవడం

ప్రజల్ని నడపగలగాలంటే, ఒకే ఒక మార్గం వుంది. వారి అనుభవాన్నీ, వర్గ చైతన్యం యొక్క స్థాయినీ దృష్టిలో ఉంచుకోవాలి. వాస్తవ పరిస్థితుల్ని ఆకళింపు చేసుకోవాలి. మరీ ముందుకు దుముకకూడదు. లేకపోతే, వెనుకబడియున్న ప్రధాన శక్తులతో సంబంధాలు తెగిపోయిన అగ్రగామిదళంగా తయారవుతాం.

అయితే, ప్రజల్లోని వర్గచైతన్యం యొక్క స్థాయిని దృష్టిలో ఉంచుకోవడమంటే, ఆ స్థాయికి తగినట్లు నడుచుకోవాలని కాదు. వెనుకబాటు స్థితికి దిగజారాలని కాదు. ప్రజలతో సంబంధమనే యీ విధమైన అర్థం అవకాశవాదులు మాత్రమే చెబుతారు. మార్క్సిస్టుల అవగాహన యిది కాదు. వారెన్నడూ ప్రవాహంలో కొట్టుకొనిపోరు.

కమ్యూనిస్టు పార్టీ తన వర్గం యొక్క అనుభవాన్నీ, ప్రజల అనుభవాన్ని క్రోడీకరించి సామాన్యీకరించుతుంది. చరిత్ర గుణపాఠాల దృష్ట్యా దాన్ని వ్యాఖ్యానిస్తుంది. మార్క్సిస్టు సిద్ధాంత సమగ్రరూపంలో యింకా వ్యక్తం కాని ధోరణుల్ని భవిష్యత్తులో తాత్విక రూపు ధరించే ధోరణుల్ని గమనించగలదు. మార్క్సిస్టు పార్టీ సృష్టించదు. జీవితం నుండి బయల్దేరి, వాటంతట అవి పెల్లుబికే ఉద్యమాలను నడుపుతూ, వాటికి మార్గం చూపుతుంది. ఎందుచేతనంటే, ప్రజల మనస్సుల్ని వేధించే సమస్యలకు అది సకాలంలో పరిష్కార మార్గం సూచించగలదు.

కమ్యూనిస్టు పార్టీ ప్రజల నుంచి స్వయంగా నేర్చుకుంటేనే, ఆ ప్రజల కార్యకలాపాల నుంచి ఉత్పన్నమయే వాటన్నింటినీ శ్రద్ధగా అధ్యయనం చేసి వారి జ్ఞాన సంపదను ఆకళింపు చేసుకొంటేనే ప్రజల్ని నడపగలుగుతుంది. ప్రజలకు నేర్పగల్గుతుంది. ప్రజలకు నేర్పాలంటే వారినుంచి నేర్చుకోవాలి - యిది మార్క్సిస్టు - లెనినిస్టు నాయకత్వ సూత్రం. అన్ని ఈ కమ్యూనిస్టు పార్టీలూ యీ సూత్రాన్ని పాటిస్తాయి.

కమ్యూనిస్టు పార్టీకి ఎంత ప్రతిష్ఠ ఉన్నప్పటికీ, అంతకు ముందు సంపాదించిన రాజకీయ పలుకుబడి మీదనే అది జీవించజాలదు. ప్రజలు పార్టీ పాలసీలతో, పార్టీ కార్యకలాపాలతో సహకరించేటట్లు చేసుకొంటేనే పార్టీ ప్రతిష్ఠ అనవరతంగా పెరుగుతుంది. అదే సమయంలో పార్టీ సర్వజ్ఞత్వం గల మహాప్రవక్త వైఖరి నవలంబించకూడదు. ప్రజలకు అది నిర్మొగమాటంగా తన విజయాలను గురించీ, పరాజయాలను గురించి కూడ తెలియజేయాలి. కమ్యూనిస్టు లెన్నడూ తమ లోపాలను గురించి చెప్పుకోడానికి భయపడరు. ఇతర పార్టీల్లా కాదు. అవి తమ పొరబాట్లను ప్రజలకు తెలియజేయకుండా దాచి పెట్టుకొంటాయి.

మార్క్సిస్టు - లెనినిస్టు విధానం ఒక శాస్త్రమూ, కళా

కమ్యూనిస్టు పార్టీలు తమ విధానాలను శాస్త్రీయ ప్రాతిపదికన రూపొందించుకొంటాయి. ఇది వాటి బలానికి అత్యంత ప్రధానమైన కారణాల్లో ఒకటి.

దీని అర్థ మేమిటి ? కమ్యూనిస్టులు మార్క్సిజం - లెనినిజం అనే ఆయుధంతో కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడేటప్పుడు సమాజ పరిణామ సూత్రాలను, ముఖ్యంగా వర్గపోరాట సూత్రాలను గూర్చిన జ్ఞానాన్ని ఆధారం చేసుకొని పనిచేస్తారు. ఒక్కొక్క దశలో ఒక్కొక్క పరిస్థితిలో ఏ వర్గాల మధ్యనున్న సంబంధాలను వారు పరిశీలిస్తారు.

కొవిడ్-19 నుండి భారతదేశం అనుభవాలు నేర్చుకోవాలి

కె. సుజాతారావు (కేంద్ర ఆరోగ్యశాఖ మాజీ కార్యదర్శి)

(భారతదేశంలో కొవిడ్-19 వ్యాప్తి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వరంగంలో వైద్య విధానాలు తదితర సమస్యలపై కేంద్ర ఆరోగ్యశాఖలో కార్యదర్శిగా విధులు నిర్వహించిన కె. సుజాతారావు గారితో ఇండియా స్పెండ్. కాం ప్రతినిధి గోవిన్ద్ రాజ్ ఎతిరాజ్ జరిపిన ఇంటర్వ్యూ సంక్షిప్త పాఠం-సం॥)

మనకు కరోనావైరస్ టెస్టింగ్ కిట్స్, లేబరేటరీలు, ప్రయోగకేంద్రాలు లేనందున ఏప్రిల్, మార్చి రెండు మాసాలు వృధా అయ్యాయని సుజాతారావుగారు అన్నారు. ఇది ఒక బాధాకరమైన సంఘటన. ఈ సమయంలో మనం వైద్యంపై ఎక్కువ ఖర్చుచేసినా ఆర్థికరంగంపై దుష్ప్రభావం పడుతుంది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి విశ్వసనీయమైన, ఖర్చు తక్కువతో కూడిన మార్గాలకు ప్రభుత్వం ప్రాధాన్యత నివ్వాలి. వైద్యరంగం మొత్తాన్ని చిన్న, మధ్య తరహా నర్సింగ్ హోంలను, క్లినిక్‌లను భాగస్వాములను చేయాలని అన్నారు.

ప్రశ్న: మనకు ప్రభుత్వం ఆధ్వర్యంలో లేదా ప్రైవేట్ రంగంలో వివిధ రూపాల్లో సేవలు అందుబాటులో ఉన్నాయి. వీటికి ప్రజారోగ్య నిధులు ఎక్కడ నుండి వస్తున్నాయి? భారతదేశం జీడీపీలో తక్కువ నిధులు అంటే 2 శాతానికి తక్కువగా ఖర్చు చేస్తున్నదని ప్రజలు అంటున్నారు. వారి అభిప్రాయమేమిటి?

సుజాతరావు : ఆరోగ్యానికి సంబంధించి ప్రత్యక్షంగాకాని, పరోక్షంగా కాని ఆయా కుటుంబాలే భరిస్తున్నా ప్రైవేట్ రంగంలో వైద్యశాలలు ఏర్పాటుచేస్తారు. లేదా ప్రభుత్వం మందులను ఇచ్చే పథకాలను అమలు చేస్తుంది. లేదా ఆరోగ్య వ్యయం మొత్తాన్ని పెట్టి ఎంబిమ్స్ లాంటి వైద్యశాలలను ఏర్పాటుచేస్తుంది. కనీసం నాణ్యమైన ఆరోగ్యసేవలు అందిస్తుందని నమ్మాలంటే ప్రభుత్వం జీడీపీలో 5శాతం ఖర్చు పెట్టాలి. దానిలో ఆరోగ్యానికి అధికంగా నిధులివ్వాలి. అంటే ప్రభుత్వం పన్నుల రూపంలో వసూలు చేసిన దానినుండి చెల్లించాలి. అమెరికా తరహాలో అయితే అమెరికాలో ఆరోగ్యానికి అయ్యే మొత్తం ఖర్చులో 50శాతం ప్రభుత్వం భరిస్తుంది. కాబట్టి మొత్తం ప్రైవేట్ రంగం కాదు.

ఇక్కడ మనం చెప్పేటప్పుడు ఎక్కువ ఖర్చుపెట్టవలసిన అవసరం ఉందంటాము. మొదటి నుండి భారతదేశం జీడీపీలో 0.9 నుండి 1.2శాతం ఖర్చు చేస్తున్నది. అంతకుమించి ఎప్పుడూ ఖర్చు చేయలేదు. కొన్ని సందర్భాలలో నీటికి, పారిశుధ్యానికి ఖర్చుచేసిన మొత్తాలను కూడా కలిపి మేము 1.4శాతం ఖర్చు చేశామని చెప్పుకుంటారు.

భారతదేశ ప్రభుత్వం, ఆరోగ్యమంత్రిత్వశాఖ, రైల్వే, రక్షణ, శ్రామిక తదితర విభాగాల వాళ్ళ లక్ష్యాల కనుగుణంగా పెట్టిన ఖర్చు, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టిన ఖర్చు మొత్తం లెక్కించినట్లయితే గత సంవత్సరం పెట్టిన ఖర్చు జీడీపీలో 1.15శాతం ఆరోగ్యంపై ప్రపంచంలో జీడీపీలో 1.2శాతం కంటే ఖర్చు చేసే 15 దేశాలలో మనదేశం ఒకటి. అది చాలా తక్కువ. ఆ కారణంగా ప్రజలు తమ జేబుల నుండే ఖర్చు పెట్టవలసి వస్తుంది. భారతదేశంలో ఆరోగ్యభద్రత చాలా తక్కువగా ఉంది.

ప్రశ్న : ఉదాహరణకు మనం చెప్పేటప్పుడు ప్రైవేట్ రంగంలో 70శాతం మనదేశం యొక్క ఆరోగ్యరంగానికి ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పడం జరుగుతుంది. దానర్థం ఖర్చు బాగానే పెడుతున్నట్లేనా?

సుజాతరావు : ప్రైవేట్ రంగం అంటే అర్థం ప్రైవేట్ రంగం కూడా ఆరోగ్యభద్రత కల్పిస్తుంది. హాస్పిటల్స్ ఏర్పాటుచేసి సేవలందిస్తారు. దానర్థం కుటుంబానికి చెందినది. ఉదాహరణకు నేను ఒక నకిలీ వైద్యుని దగ్గరకు వెళ్ళి అతని దగ్గర మందులు కొంటాను లేదా వైద్య వృత్తి చేసుకునే అతని దగ్గరకు లేదా మందులషాపుకు వెళ్ళి మందులు కొంటాను లేదా ఒకరోగ నిర్ధారణ కేంద్రానికి వెళ్ళి ఎక్స్-రే తీయించుకుంటాను. ఆ మొత్తం ప్రైవేట్‌రంగం చేస్తున్న ఖర్చు క్రిందకు వస్తుంది. మీరు చెప్పుచున్నట్లు మొత్తం వెచ్చిస్తున్న ఆరోగ్యఖర్చులో 69శాతం ప్రైవేట్ రంగానికి చెందినది అయితే అది కుటుంబాలు చేస్తున్న ఖర్చు. దానిలో సగానికి పై వ్యాధి నిర్ధారణ పరీక్షలకు, మందులకు అవుతుంది. కాబట్టి ఆ రెండు ఖర్చులలో ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లయితే రోగులు ప్రైవేటుకు పెట్టే ఖర్చు తగ్గుతుంది.

ప్రైవేటు రంగంలో ఆరోగ్యానికి పెడుతున్న ఖర్చుకు రెండు రూపాలున్నాయి. ఒకటి ఆరోగ్య రక్షణకు ప్రైవేట్ రంగం పెడుతున్న ఖర్చు, రెండు ప్రజలు డబ్బులు చెల్లించి వారి సేవలను పొందడం.

ప్రశ్న : వైద్యరంగం దీర్ఘకాలికంగా నిధుల కొరతను ఎదుర్కొంటున్నదని మీరు అంటున్నారు. ఆ పరిస్థితులు త్వరలో మారకపోవచ్చు. అయితే కొవిడ్-19 ని చూద్దాం. గత నాలుగు, ఐదుమాసాల అనుభవాలేమిటి, తీవ్ర లోపాలు ఏమిటి వాటి గురించి చెప్పండి లేదా ప్రభుత్వరంగంలో పెట్టుబడులు పెడితే మంచిదా? ఏ విధంగా ఉంటుంది?

సుజాతరావు : మనం ఎదుర్కొంటున్న ఇతర వ్యాధుల కార్యక్రమాల కంటే కొవిడ్-19 చాలా తీవ్రమైనది. వాస్తవానికి ఆరోగ్యాన్ని ఏ విధంగా నష్టం చేయగలదు, ఆరోగ్యానికి సంబంధించిన ప్రధాన సమస్యలను మన ముందుంచింది. జీడీపీ వైపు ఒకసారి చూడు. ఇది ఒకరకమైన ఒడంబం(సరిగా ఉన్నదా లేదా అని చూసే సాధనం). అంటువ్యాధులు, సాంక్రమణిక వ్యాధులున్నాయని అది తెలియజేస్తున్నది. అన్ని వ్యవస్థలు, అన్ని దేశాలు ఆ దాడికి దుర్బలంగా తయారయ్యాయి.

అందువలన మనం నిరంతరం జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉంది. ప్రాథమిక ఆరోగ్య రక్షణకు నిధులు సమకూర్చడం అత్యంత ముఖ్యమైనది. ప్రజారోగ్య కార్యక్రమాలను, వ్యవస్థలపై నిఘా ఉండాలి. అది ప్రజారోగ్యమైనందున ప్రభుత్వం తప్పనిసరిగా కార్యక్రమాలను నిర్వర్తించాలి. ప్రైవేట్ రంగానికి ఒదిలివేయడం సరికాదు. ఇతర దేశాలతో

పోల్చి చెప్పడం కారణముంది. ఇతర వైఫల్యాలకు భిన్నంగా కొవిడ్ విషయంలో మనం బాగా ఏమి చేయలేదు. చేసిన నిర్ణయాలలో మనం కనుగొనవచ్చు. మన ఆరోగ్య వ్యవస్థ చాలా బలహీనంగా ఉంది. మనం చాలినంత పెట్టుబడి పెట్టడం లేదు. ఎందుకంటే దీర్ఘకాలంగా ప్రభుత్వం పెడుతున్నది చాలా తక్కువ. సాంక్రమణిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమాలపైన, ప్రాథమిక వైద్యంపైన, ప్రజారోగ్యంపైన మనం అవసరమైన మేర ఖర్చు పెట్టడం లేదు.

గత మూడు, నాలుగు సంవత్సరాల బడ్జెట్‌లను పరిశీలించు. ఆరోగ్యానికి కేటాయించిన మొత్తంలో దామాషా లెక్కన మలేరియా, ఇతర అంటువ్యాధుల నిధులలో కోత విధించారు. వ్యాధులపై ఉండవలసిన జాగ్రత్త బలహీనపడింది. కొవిడ్ దెబ్బ మనకు తగిలిన బలమైన దెబ్బ. ఎందుకంటే పరీక్షకు సంబంధించి తగినన్ని కిట్లు లేవు. అవసరమైనన్ని ప్రయోగశాలలు (లేబరేటరీస్) లేవు. రెండు మాసాలు వృధా చేశాము (మార్చి, ఏప్రిల్). మనం అత్యంత బలహీనంగా, అధ్వాన్న స్థితిలో ఉన్నాము. ప్రజారోగ్య మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు మనమెప్పుడు పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టలేదు.

గత మూడు, నాలుగు సంవత్సరాల బడ్జెట్‌లను పరిశీలించు. ఆరోగ్యానికి కేటాయించిన మొత్తంలో దామాషా లెక్కన మలేరియా, ఇతర అంటువ్యాధుల నిధులలో కోత విధించారు. వ్యాధులపై ఉండవలసిన జాగ్రత్త బలహీనపడింది. కొవిడ్ దెబ్బ మనకు తగిలిన బలమైన దెబ్బ. ఎందుకంటే పరీక్షకు సంబంధించి తగినన్ని కిట్లు లేవు. అవసరమైనన్ని ప్రయోగశాలలు (లేబరేటరీస్) లేవు. రెండు మాసాలు వృధా చేశాము (మార్చి, ఏప్రిల్). మనం అత్యంత బలహీనంగా, అధ్వాన్న స్థితిలో ఉన్నాము. ప్రజారోగ్య మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు మనమెప్పుడు పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టలేదు.

ప్రశ్న : కొవిడ్-19 పాఠాలతో సహా ముందుగా కొన్ని విషయాలను పరిశీలిద్దాం. బహుశా ప్రజారోగ్య మౌలిక సౌకర్యాలు ఏర్పాటుకు, నిరంతర పర్యవేక్షణకు పెట్టుబడులు పెట్టడానికి ఎక్కడ నుండి మనం డబ్బు తేగలం. ఏ తరహా డబ్బును గురించి మనం మాట్లాడుతున్నాం? రెండు ఆర్థిక పరిస్థితుల మెరుగుదలపైన లేదా ఆరోగ్య సంరక్షణ మెరుగుదల సాధ్యతపైనా లేదా రెండింటిపైనా ప్రభుత్వం దృష్టి పెట్టగలుగుతుందా?

సుజాతరావు : ఇది చాలా బాధాకరమైన పరిస్థితి. ప్రస్తుత ఆరోగ్యంపై పెద్ద మొత్తంలో జీడీపిలో 2.5శాతం నుండి 3శాతం వరకు ఖర్చు పెట్టవలసిన సమయం. అయితే ఈ సమయంలో ఆర్థిక పరిస్థితి బాగా లేదు. కాబట్టి అది సాధ్యం కాదు. కష్టకాలం ప్రభు[illegible] కాదు ప్రైవేట్ పెట్టుబడికి కూడా అదే పరిస్థితి. [illegible] వాళ్ళు హాస్పిటల్స్‌ను నడుపుకునే పరిస్థితి లేక చా[illegible] ప్రస్తుతం కొవిడ్-19 కేసులతో నిండిపోయాయి. [illegible] ఆదాయం మాత్రమే వస్తున్నది. కాబట్టి వాళ్ళు కు[illegible] కూరుకుపోయారు. ప్రైవేట్ సెక్టార్ డబ్బు సంచులపై కూ[illegible] వాస్తవం కాదు. కొద్దిపాటి రాయితీలతో, అవసర[illegible] ఆరోగ్యంపై పెట్టుబడులు పెట్టి ముందుకుపోగలరు [illegible] కఠినమైన పరిస్థితుల్లో ఉన్నాం.

ఈ సంక్షోభ సమయంలో ఖర్చుకు సంబంధించి [illegible] మార్చుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తాను చే[illegible] అది చేస్తున్నది. అంతకంటే మార్గం లేదు. అయితే ఏ [illegible] ఉన్నా బడ్జెట్‌లో ఎక్కువ భాగం పరీక్షల కిట్స్ కొనడాని[illegible] ఏర్పాటుకు, కొవిడ్-19 కార్యక్రమాల నిర్వహణకు ఖర్చ[illegible] అన్ని కార్యక్రమాలను ప్రక్కనపెట్టి అంటువ్యాధులు ప్ర[illegible] ప్రయత్నాలకు నష్టం కలుగుతుంది. నిధుల సమస్య [illegible]

కొద్దిపాటి నిధులతో ప్రాధాన్యత ప్రకారం కా[illegible] నిర్వహిస్తున్నది. ఖర్చు తక్కువతో ఎక్కువమందికి సేవ[illegible] చేస్తున్నది. మానవ వనరులను, సాంకేతిక యంత్రా[illegible] కార్యక్రమాల నిర్వహణకు వినియోగిస్తున్నారు.

ప్రశ్న : ఎలాంటి సమస్యలు లేకుండా ఉన్నట్లయితే [illegible] శాతం నుండి 2 శాతం వరకు, అంటే వందలవేల కో[illegible] ఖర్చు పెట్టుటలో దేనికి ప్రాధాన్యత ఇస్తారు? మీరు కో[illegible] ప్రభావం కలుగజేయడానికి ఆ డబ్బును ఎక్కడ ఖర్చు చేస్తా[illegible]

సుజాతరావు : నేను తక్షణం ప్రాథమిక ఆరో[illegible] వసతుల ఏర్పాటు, మానవ వనరులు తదితరాలన్నిటి[illegible] ఎబోలా వైరస్ వచ్చినపుడు జీడీపి 5 నుండి 1[illegible] పడిపోయింది. విదేశాలనుండి ఒక బిలియన్ డాల[illegible] వచ్చింది. అయినా ఆ సమస్య నుండి బయటప[illegible] భాగస్వామ్యం, వారి తోడ్పాటు సహాయపడింది. కాబట్టి [illegible] మహమ్మారులు వ్యాపించినపుడు సమిష్టి భాగస్వామ్య[illegible] సహకారం కూడా వారి ప్రవర్తనలో మార్పు తీసుకు[illegible] పెట్టాను. ఈ కార్యక్రమాలను ప్రాథమిక ఆరో[illegible] నిర్వహించాము. హిందూజాలు, ఎయిమ్స్ ద్వారా కా[illegible] స్థాయిలోనే నిర్వహిస్తారు. కాని ఎక్కువ డబ్బు అవ[illegible]

కాబట్టి నేను ఖాళీ పోస్టులను భర్తీ చేశాను. వారికి శిక్షణ[illegible] ఖర్చు పెట్టాను. ఆరోగ్య సంరక్షణకు కలిగిన అవకాశా[illegible] గమనించారు. పడకల సంఖ్యతో పాటు ప్రాథమిక ఆరోగ్య[illegible] ముందుకుపోయింది. బీహార్‌లో ప్రతి 7000 [illegible] లభ్యమవుతుంది. గ్రామీణ ప్రాంతాలకు కొవిడ్ వ్యా[illegible] మాత్రం సరిపోదు. ముందు ప్రాథమిక ఆరోగ్యంపై ఖర్చు[illegible] ప్రస్తుత సమస్యను ఎదుర్కోవడం ప్రాథమిక ఆరోగ్యక[illegible] వైద్యశాలలకు సాధ్యం కాదు.

అయితే ఎక్కడ నుండి నేను పొందాలి? ప్రైవేట్ రంగంలోని చిన్న, మధ్య తరగతి నర్సింగ్ హోంల సహకారం తీసుకున్నాను. వాళ్ళు పెట్టుబడి పెట్టారు. వారితో చర్చించి న్యాయమైన రేటు నిర్ణయించాము. ప్రభుత్వంతో కలిసి పనిచేసే విధంగా వారిని ఒప్పించాము. నేను, లేదా ప్రభుత్వం ఒంటరిగా చేసే దానికి బదులుగా వారితో కలిసి పనిచేయడం వలన వైద్య సౌకర్యాల సామర్థ్యము, త్వరితగతిన సేవలందించడానికి అవకాశం కలిగింది.

ప్రశ్న : ప్రత్యేకించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో లేదా గ్రామీణ లేదా జిల్లా స్థాయిలో సామర్థ్యం ఉన్నదని మీరు చెప్తున్నారు. అయితే దానిని ఉపయోగించుకోవడం, వారి సహకారాన్ని తీసుకోవడం ప్రధానం. అది సరి అయినదేనా?

సుజాతరావు : మనం చేసినంత సమర్ధవంతంగా ప్రైవేట్ రంగంలోని చిన్న, మధ్యతరహా నర్సింగ్ హోంల సహకారాన్ని తీసుకోలేదు. అయితే కొద్దిపాటి ప్రోత్సాహంతో కనిష్ట స్థాయిలో వారిని తీసుకురావడం ద్వారా ఉపయోగించుకోగలిగాము. క్షేత్రస్థాయిలో మంచి భాగస్వాములుగా మారారు.

ప్రశ్న : ఆరోగ్య సంరక్షణ సమస్యను కొంతమేర మెరుగుపర్చడం సాధ్యమవుతుందని మీరు అభిప్రాయపడుతున్నారా?

సుజాతరావు : అవును సాధ్యమవుతుంది. అంటే అపోలో లేదా కార్పోరేట్ రంగంలోని హాస్పిటల్స్ తరహాలో నేను చూడాలని కోరుకోవడం లేదు. మొత్తం ప్రైవేట్ సెక్టార్‌లో అవి 3 లేదా 4శాతం మాత్రమే. ఈ ఆటలో అవి ప్రధాన పాత్ర వహించడం లేదు. కాకపోతే ఆక్సిజన్, వెంటిలేటర్స్ మనకు అవసరం. అది మూడోదశ చికిత్స- అది వేరే విషయం. అయితే ప్రాథమిక ఆరోగ్య రక్షణ, డాక్టర్లు ప్రభుత్వ - ప్రైవేట్ రంగంలో ఉన్నారు. నేను వారిని క్రమపద్ధతిలో ఎక్కువగా ఉపయోగించుకో గలుగుతాను. నేడు మనకు కావలసింది ఆలోచన, డబ్బు మాత్రమే కాదు. వాస్తవిక గణాంకాలపై ఆధారపడి చేసే ఆలోచన మనలను ముందుకు నడిపిస్తుంది.

ప్రశ్న : ఇటలీ, బ్రిటన్, అమెరికాకు సంబంధించిన ఆరోగ్య వ్యవస్థలు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాయి. తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఒక అనామకుడుగా నేను ఈ దేశాలలో మంచి ఆరోగ్యవ్యవస్థలున్నాయని చూశాను. ఎందుకు ఆ దేశాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నాయి? భారతదేశానికి సంబంధించినంతవరకు నిధుల కొరత ఉన్నది. ఈ సమయంలో అంత తీవ్ర ప్రభావానికి లోను కాలేదు.

సుజాతరావు : మీరు పేర్కొన్న మూడు దేశాలు మంచి ఉదాహరణలు. ఇటలీ నిర్లక్ష్యంగా వ్యవహరించిన విషయం నీకు గుర్తుండి ఉంటుంది. ఊహాన్ నుండి చైనీయులు రావడానికి అనుమతించింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ చేసిన విధంగా సరిహద్దులు మూసివేయడంకాని, నియంత్రించడం కాని చేయలేదు. ఇటలీలో బాగా ప్రభావితమైన రాష్ట్రంలో 80 లేదా 80 సం॥లు పైబడిన వారు అధికంగా ఉన్నారు. నిర్లక్ష్యం, ప్రజాసంబంధంగా సరైన జాగ్రత్తలు, నిర్ణయాలు తీసుకోకపోవడం, సరిహద్దులను నియంత్రించకపోవడంతో ఇటలీ తీవ్ర పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చింది.

బ్రిటన్ వ్యాధి తీవ్రతను కొట్టిపారేసింది. ప్రధానమంత్రి దీనిని అధిగమించడానికి వ్యాధి నిరోధక శక్తి మార్గమని పదే పదే చెప్పారు. లాక్‌డౌన్ అవసరం లేదని అన్నారు. ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారు. అయితే సమస్య తీవ్రతను గుర్తించి దానిని నియంత్రించడానికి అనేక చర్యలు తీసుకుని మంచి ఫలితాలను పొందారు. అమెరికాలో వ్యాధి పెద్ద ఎత్తున ప్రబలినా ప్రాథమిక ఆరోగ్య రక్షణకు, నివారించడానికి ముందస్తు చర్యలు తీసుకోలేదు. అక్కడ హాస్పిటల్స్ ప్రాతిపదికగా, భీమా ప్రాతిపదికగా ఆరోగ్య వ్యవస్థ ఉంది. నీవు జబ్బు పడితే నీకు నీవే చికిత్స చేయించుకోవాలి. స్వయంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి. దీనివలన అనేక సమస్యలు ఎదురవుతాయి.

బ్రిటన్ వ్యాధి తీవ్రతను కొట్టిపారేసింది. ప్రధానమంత్రి దీనిని అధిగమించడానికి వ్యాధి నిరోధక శక్తి మార్గమని పదే పదే చెప్పారు. లాక్‌డౌన్ అవసరం లేదని అన్నారు. ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారు. అయితే సమస్య తీవ్రతను గుర్తించి దానిని నియంత్రించడానికి అనేక చర్యలు తీసుకుని మంచి ఫలితాలను పొందారు.

ప్రజా ఆరోగ్యాన్ని గురించి అక్కడి ప్రభుత్వం ఎన్నడు పట్టించుకోదు. పైపెచ్చు బలహీనమైన నాయకత్వం. సిడిపి (సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్) ని అనుమతించారు. అమెరికన్లకు నైపుణ్యం లేక కాదు. ఎక్కడికి వెళ్ళాలో తెలియక కాదు. ఇతర రాజకీయ ఆలోచనలతో మునిగిపోయి గందరగోళంలో పడ్డారు.

ప్రశ్న : వ్యక్తి వైపు నుండి ఆర్థిక సమస్యను చూసినట్లయితే ఎవరికైనా ఆరోగ్య రక్షణకు ఇన్సూరెన్స్ ఒక మార్గంగా కనిపిస్తుంది. ఆ వ్యవస్థ మనకున్నది. అయితే మనం దానిని అభివృద్ధి పరుచుకోగలమా?

సుజాతరావు : నీవు గమనించినట్లయితే ఆయుష్మాన్ భారత్ లేదా రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన ఇన్సూరెన్స్ కార్యక్రమాల ద్వారా పేద ప్రజల ఆరోగ్యరక్షణకు ప్రభుత్వాలు బాగానే చర్యలు తీసుకున్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో 90శాతం ప్రజలు అచ్చం పేదలే కాదు.

రెండు లక్షల నుండి మూడులక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ ఉంది. ఇది తక్కువ మొత్తం కాదు. ప్రాథమిక, మాధ్యమిక ఆరోగ్యరక్షణకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మూడోదశకు సంబంధించి కూడా కొన్ని విధానాలున్నాయి.

అయితే ఇక్కడున్న సమస్య సకాలంలో చెల్లింపులు జరగవు. ప్రైవేట్ హాస్పిటల్స్ తమకు చెల్లించవలసిన మొత్తాలకు బిల్లులు పంపి సంవత్సరం పైగా చూడటం సాధ్యం కాదు. వారి దగ్గర డబ్బు ఉండాలి కదా! కేరళలో డిమాండ్‌కు తగిన పద్ధతిలో ఆర్థిక కేటాయింపులుంటాయి. అటువంటి సృజనాత్మక పద్ధతులు అమలు జరగాలి. అటువంటి మార్గాన్ని మనం అమలు జరిపినా ప్రైవేట్ రంగం వైద్యానికి మన దగ్గర కొంత డబ్బు ఉండాలి. కాబట్టి అట్టడుగు స్థాయిలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచవలయును.

ప్రశ్న : భీమా లేదా టెలి మెడిసిన్ పరంగా సాంకేతిక పరిజ్ఞానం ఏవిధంగా వైద్య విధానాలను సులభతరం చేస్తుంది?

సుజాతరావు : సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరిగా సహాయపడుతుంది. టెలి మెడిసిన్‌కు పెద్ద ఎత్తున అవకాశాలున్నాయి. అన్ని విధాలా కాదు. సాంకేతిక విజ్ఞానంతో దూరం తగ్గిపోతుంది. ఎందుకంటే ఒక స్పెషలిస్ట్ 300 కి.మీ. ఉంటాడు. ఇది ఒక ముందడుగు.

కాబట్టి టెక్నాలజీ అంటే ఆరోగ్య వర్కర్‌లకు ఐ-ప్యాడ్‌లు ఇవ్వడం కాదు. గ్రామీణ ప్రాంతంలో వీటిని ఉపయోగించి వ్యాధి నిర్ధారణలు చేయగలగాలి. టెలిమెడిసిన్ ఉపయోగించుకుని సకాలంలో స్పెషలిస్టును సంప్రదించవచ్చు. సాంకేతిక విజ్ఞానం మొత్తం ఖర్చును తగ్గిస్తుంది. వ్యాధి నిర్ధారణ త్వరితంగా చేయవచ్చు. మంచి చికిత్స అందించి సత్ఫలితాలు రాబట్టే అవకాశాలుంటాయి.

టెక్నాలజీతో పాటు ఆరోగ్య భీమాను ప్రభుత్వమే కల్పించిపుడు వైద్యరంగానికి ఉత్తేజం కలుగుతుంది. గణనీయమైన మార్పులు వస్తాయి. ప్రజలు తమ జేబుల నుండి డబ్బు ఖర్చుచేయవలసిన అవసరం ఉండదు. హాస్పిటల్స్‌కు వెళితే అవసరంలేని వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయిస్తారు. అవసరంలేని మందులు కొనిపిస్తారు. ఆరోగ్య రక్షణకు మందులు, టెక్నాలజీ, వ్యాధి నిర్ధారణకే ఎక్కువ ఖర్చు చేయవలసివస్తున్నది.

ప్రశ్న : మనం ఖర్చును పెంచామని భావించుకుందాం. దానిద్వారా మంచి ఫలితాలు పొందినట్లు గుర్తిస్తాం. ప్రైవేట్ రంగంతో కలిసి పనిచేయుటలో మన సమర్ధతను పెంచుకోగలుగుతాము. ప్రజారోగ్య వ్యవస్థలో ఎక్కువ విశ్వాసాల్ని ఎలా నిర్మించగలుగుతాం?

సుజాతరావు : నాణ్యమైన వైద్యచికిత్స ఎక్కడ కల్పించినా అక్కడ విశ్వాసం కలుగుతుంది. ప్రభుత్వ కార్యక్రమాలలో అనేక రుగ్మతలుంటాయి. ఒకసారి ఆలోచించు. దేశంలోని ప్రతి పౌరునికి మలేరియా, టి.బి., హెచ్.ఐ.వి/ఎయిడ్స్, ప్రసూతి, శిశుసంరక్షణ వీటికి సంబంధించిన చికిత్స ప్రభుత్వం ఉచితంగా సమకూరుస్తుంది. అదే విధంగా వ్యాధులు రాకుండా ముందుగానే 12-వ్యాక్సిన్‌లను ప్రజలకు వేయిస్తుంది.

కాబట్టి ప్రభుత్వ రంగం తక్కువ వనరులతో ఎక్కువ కృషి చేస్తుంది.



ఒక శాతం అదనంగా ఖర్చుపెట్టి మౌలిక వసతులు [illegible] వ్యక్తులను (ఆరోగ్య సిబ్బంది) ఏర్పాటు చేయవచ్చు. [illegible] ఎదుర్కొంటున్నాం. ఎక్కడైతే నమ్మకం ఉంటుందో [illegible] ంటాయో ప్రజలు అక్కడకు వస్తారు. అయితే నీకు [illegible] డాక్టరు ఉండదు, మందులుండవు, విశ్వాసం ఎలా [illegible] నేను బడ్జెట్ పరిమితులను గురించి ఆలోచిస్తాను. [illegible] పెంచి, వ్యవస్థను అభివృద్ధి చేస్తే ప్రజలు తప్పనిసరి [illegible] మించి నా మనసులో ఇంకేమి లేదు.

ప్రశ్న : మీరు ఆరోగ్యశాఖ కార్యదర్శిగా పనిచే[illegible] లోతైన అవగాహన ఉన్నది. మీరు పుస్తకం కూడా రా[illegible] పనివిధానంపై ఒకటి, రెండు ఉదాహరణలు చెప్ప[illegible] ఎందుకు నమ్మాలి?

సుజాతరావు : నా అదృష్టం కొద్ది హెచ్ఐవి/ [illegible] పోలి నిర్మూలన రెండు కార్యక్రమాలలో భాగస్వామిని. [illegible] చేపట్టిన పెద్ద కార్యక్రమాలు ఇవి రెండు. ప్రపంచం[illegible] కాకున్నా హెచ్ఐవి/ ఎయిడ్స్‌ను అదుపుచేసిన దేశాల[illegible] నేడు 10 మిలియన్‌ల ప్రజలు ఎఆర్‌టి (యాంటి [illegible] మందులు తీసుకుంటున్నారు. ఇది మనం సాధిం[illegible] నాకు గర్వంగా ఉంది. పోలియో నిర్మూలన అనేది [illegible] లక్షలాదిమంది పిల్లలు ఒకేరోజు, ఒకే సమ[illegible] తీసుకోగలుగుతారని నీవు ఊహించగలవా!

ఇది కూడా ఘనవిజయమే. ప్రభుత్వం చేపట్టి[illegible] కార్యక్రమాల లాంటివి ప్రైవేట్ రంగం చేయలేదు [illegible] పరిజ్ఞానం ఉన్నది. ఆ సామర్థ్యం ఉంది. ఆ అను[illegible] అనుభవాలన్నీ ఉపయోగించుకోగలిగినట్లయితే కొవిడ్-1[illegible] అధ్వానంగా ఉండవలసిన అవసరం లేదు.

దీనికి అంతమెప్పుడా అని నేను భయపడుతునా[illegible] నిరోధించడం లేదా ప్రజారోగ్యసమస్యను సమర్థవంత[illegible] దేశాలలో మనం రెండవ స్థానంలో ఉన్నాము. మన [illegible] వ్యవహరించాం. దాని ఫలితాలను మనం నేడు [illegible]

రైతాంగాన్ని నిరాశ పరిచిన వ్యవసాయ సంస్కరణల బిల్లులు

గౌరవ వివేక్ భట్నాగర్

కేంద్ర ప్రభుత్వం తాజాగా పార్లమెంటులో ప్రతిపాదించిన వ్యవసాయ రంగ బిల్లులపై దేశ వ్యాపితంగా తీవ్ర వ్యతిరేకత ఎదురయింది. అన్నదాతలకు రక్షణ కల్పించడమే లక్ష్యమంటూ రైతు ఉత్పత్తుల వ్యాపార, వాణిజ్య (ప్రోత్సాహక, సులభతర) బిల్లు; రైతుల (సాధికారత, రక్షణ) ధరల హామీ; సేవల ఒప్పంద బిల్లు; నిత్యావసర సరుకుల బిల్లులను ఆర్డినెన్స్ రూపంలో జూన్‌లోనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ బిల్లులన్నింటినీ ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలలో ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. ఎన్‌డీఏలో భాగస్వామిగా ఉన్న అకాలీదళ్‌తో పాటు కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, బీఎస్పీ, వామపక్ష పార్టీలు తదితర ప్రతిపక్ష పార్టీలన్నీ వ్యతిరేకించినా ప్రభుత్వం బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకున్నది.

దేశ వ్యాపితంగా రైతాంగం ఆందోళనకు దిగడమే కాక, ప్రత్యేకించి ఉత్తరాది రాష్ట్రాల రైతాంగం ప్రత్యక్ష కార్యాచరణకు దిగింది. నరేంద్రమోడీ ప్రభుత్వం రైతు రక్షణకే అని చెప్పుచున్నప్పటికీ వివాదాస్పదమైన ఈ బిల్లులు వ్యవసాయ రంగంలో ప్రైవేటు పెట్టుబడులకు అవకాశం కల్పిస్తుందని, వ్యవసాయ రంగాన్ని నాశనం చేసి రైతులను, వ్యవసాయ కూలీలను పారిశ్రామిక కార్మికులుగా మారుస్తుందని విమర్శిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు రక్షణగా ఉన్న కనీస మద్దతు ధర కల్పించే విధానాన్ని క్రమంగా విడనాడి బడా వ్యాపారస్తుల దయాదాక్షిణ్యాలకు రైతాంగాన్ని బలి చేయనున్నారని దేశవ్యాప్తంగా రైతాంగం ధ్వజమెత్తారు. కొవిడ్-19ని సైతం లక్ష్యపెట్టక పంజాబ్, హర్యాణా, యుపి తదితర రాష్ట్రాల్లోని రైతాంగం వీధుల్లోకి వచ్చి ఆందోళనకు దిగారు.

వ్యవసాయ కూలీలను పారిశ్రామిక కార్మికులుగా మార్చడానికి కేంద్రం దురాలోచన

భారతీయ కిసాన్ యూనియన్ నాయకుడు రాజేష్ తికాయత్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని బడా వ్యాపార రంగం వైపు నెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఆ విధంగా వ్యవసాయ కూలీలను పారిశ్రామిక కార్మికులుగా మార్చే ప్రయత్నమని అన్నారు. కాబట్టి ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లులను రైతాంగం వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు.

కనీస మద్దతు ధర రక్షణను తొలగిస్తున్నారు. రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ అమ్మకోకుండా హామీ కల్పిస్తూ ఎక్కడైనా అమ్ముకునే విధంగా అంతర్రాష్ట్ర సరిహద్దులను (ఆటంకాలను) తెరవాలని మేము



అనేకసార్లు కేంద్రాన్ని కోరాము అని తికాయత్ చెప్పాడు. కాని అటువంటి హామీ ఈ బిల్లుల్లో ఎక్కడా కనిపించదు.

కనీస మద్దతు ధరపై కేంద్రం పూచీలేదు

ఆ హామీ ఇవ్వకపోగా, రాబోవు కాలంలో ఆ సమస్యల గురించి కేంద్రం చర్చించే ఆలోచన కూడా లేదు. "మేము అనేక సార్లు చర్చించడానికి ప్రయత్నించాం. రైతు బీమా పథకం పెట్టి రెండు సంవత్సరాలయినా, దానిని గురించి చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రస్తుతం కూడా రైతు సమస్యలను చర్చించడానికి ఎవరూ ముందుకు రావడం లేదని" తికాయత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. సెప్టెంబరు 14న అనేక ప్రాంతాలలో ఆందోళనలకు దిగినా ప్రభుత్వంలో స్పందన లేదు.

మారిన ప్రభుత్వ విధానాల వలన చెరకు రైతులు ఏ విధంగా లాభపడ్డారు అన్నదానిపై బీజేపీ జరిపిన ప్రదర్శనలపై వ్యాపారి ఆడియో సిస్టంలను ఉపయోగించాడు. ఇది అసత్యాల పుట్ట. "మేము వ్యవసాయ ప్రాజెక్టులను త్వరలోనే బడా వ్యాపార తరహాలో ఏర్పాటు చేయనున్నాం. ఫలితంగా అధిక పరిమాణంలో ఉత్పత్తి సాధించి, అధిక ధరలకు అమ్ముకోగలుగుతారు. అదే విధంగా వ్యాపారులు కనీస లాభాలు పొందుతారు. అధిక ధర వచ్చినందున రైతులు నష్టాల నుండి బయటపడతారు". ఇంతకంటే పచ్చి మోసం లేదు. వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయంపై వ్యాపారులు స్వేచ్ఛగా నియంత్రణ కలిగినపుడు రైతులు లాభపడతారనుకోవడం భ్రమమాత్రమే. అధిక ఉత్పత్తి వచ్చినపుడు ధరలు తగ్గించడం గత అనుభవాలు.

మార్పులు కాంట్రాక్టు వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే

కాంట్రాక్టు వ్యవసాయం గురించిన భావాలు పెద్ద ఎత్తున వ్యాపింపజేస్తున్నారు. దానిపై తికాయత్ వివరణ ఇస్తూ "విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, రవాణా, విద్యుత్ చార్జీల పెరుగుదల రైతులపై అధిక భారం పడుతున్నది. బడా వ్యాపారులకు తమ భూములను త్వరలోనే కాంట్రాక్టుకు ఇస్తారు. ఈ రూపంలో అధికంగా ఉన్న వ్యవసాయ కూలీలు తక్కువ వేతనాలకు పరిశ్రమలో పని చేయడానికి వెడతా"రని వివరించారు.

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడిన వ్యవసాయ సంబంధిత మూడు

దేశ వ్యాపితంగా రైతాంగం ఆందోళనకు దిగడమే కాక, ప్రత్యేకించి ఉత్తరాది రాష్ట్రాల రైతాంగం ప్రత్యక్ష కార్యాచరణకు దిగింది. నరేంద్రమోడీ ప్రభుత్వం రైతు రక్షణకే అని చెప్పుచున్నప్పటికీ వివాదాస్పదమైన ఈ బిల్లులు వ్యవసాయ రంగంలో ప్రైవేటు పెట్టుబడులకు అవకాశం కల్పిస్తుందని, వ్యవసాయ రంగాన్ని నాశనం చేసి రైతులను, వ్యవసాయ కూలీలను పారిశ్రామిక కార్మికులుగా మారుస్తుందని విమర్శిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు రక్షణగా ఉన్న కనీస మద్దతు ధర కల్పించే విధానాన్ని క్రమంగా విడనాడి బడా వ్యాపారస్తుల దయాదాక్షిణ్యాలకు రైతాంగాన్ని బలి చేయనున్నారని దేశవ్యాప్తంగా రైతాంగం ధ్వజమెత్తారు.

ఆర్డినెన్స్‌ల బిల్లులపై పంజాబ్, హరియాణా, యుపి ఇతర రాష్ట్రాల్లోని వేలాది మంది రైతులు ఆందోళనలకు దిగారు. నూతన చట్టాలు రైతు వ్యతిరేకమని, వ్యవసాయాన్ని నాశనం చేస్తుందని, అప్పులపాలయిన రైతులు మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకోగలరు.

మార్కెటింగ్ వ్యవస్థకు తిలోదకాలు..

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వ్యవసాయ సంస్కరణ బిల్లులు ఆచరణలో సాంప్రదాయ మార్కెటింగ్ వ్యవస్థకు తిలోదకాలు ఇవ్వడమేనని భారతీయ కిసాన్ యూనియన్‌కు చెందిన మరొక నాయకుడు సాయిబ్‌సింగ్ పేర్కొన్నాడు. వ్యాపార కమిషన్ ఏజెంట్లు సైతం తమ ఉపాధి పోతుందని వారు కూడా దీనిని వ్యతిరేకిస్తునా ర. [illegible] రైతులకు పంట కాలంలో రైతులకు స్వల్ప కాల రుణా [illegible] ఉత్పత్తులు వచ్చిన తరువాత వసూలు చేసుకుంటారు

ఈ బిల్లులు స్వేచ్ఛా మార్కెట్‌కు అడ్డుకట్టవేస్తుంద [illegible] వ్యక్తులతో వ్యవసాయ ఒప్పందాలు చేసుకోవడ [illegible] కలుగుతుందని, ఉత్పత్తి అభివృద్ధికి ప్రాధాన్యత పెరుగ [illegible] కేంద్ర ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ [illegible] రక్షణ కలుగజేస్తుందా లేదా నాశనం చేస్తుందా అని [illegible] వేస్తున్నారని చెప్పాడు.

ఐక్యమయిన ప్రతిపక్ష పార్టీలు

ఈ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టడాన్ని పం [illegible] అమరేందర్‌సింగ్ బహిరంగంగానే వ్యతిరేకించాడు. [illegible] రాజకీయ పార్టీల నుండి మద్దతు లభించింది. [illegible] రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి కోలుకోలేని దెబ్బ [illegible] వ్యాఖ్యానించాడు. ఈ ఆర్డినెన్సులను ఉపసంహరిం [illegible] 28న పంజాబ్ రాష్ట్ర శాసన సభ ఆమోదించిన తీర [illegible] పంపింది. అయినా కేంద్రం ఏ మాత్రం పట్టించుకో [illegible]

రైతాంగ ఆర్డినెన్సులపై స్పందించిన లోక్‌సభ [illegible] నాయకుడు సుఖ్‌బీర్ బాదల్ మాట్లాడుతూ కేంద్ర [illegible] మాట్లాడలేదని అన్నాడు. తాము ఎన్‌డీఏలో భాగస [illegible] సంప్రదించాలన్న ఆలోచన కూడా చేయకపోవడం [illegible]

రైతులకు సంబంధించిన మూడు ఆర్డినెన్సులన [illegible] జూన్‌లో తెచ్చింది. వీటిని తీసుకు వచ్చే ముందు [illegible], [illegible] పార్టీలతో చర్చించాలి. కాని అది చేయలేదు. [illegible] ఆర్డినెన్సులను ప్రవేశపెట్టినప్పుడు, మా ప్రతినిధులు [illegible] పంజాబ్ ఇతర ప్రాంత రైతులకు నష్టకరమని చెప్పడ [illegible] రైతులు-ఏ మాత్రం సమాధానపడలేరని గట్టిగా [illegible] తెలిపారు.

అయినా కేంద్ర ప్రభుత్వం అకాలీదళ్, ఇత [illegible] అభ్యంతరాలను గాలికి ఒదిలి జూన్‌లో ప్రకటిం [illegible] చట్టబద్ధత కల్పించుకున్నది. రైతుల ప్రయోజనాల [illegible] కనీస మద్దతు ధరకు ఎలాంటి నష్టం జర [illegible] పెరుగుతాయని చెప్పే మాటలు అవాస్తవాలు. ఆచరణలో [illegible] తరగతి కమతాలను తొలగించి ప్రైవేటు రంగం [illegible] వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకుపోవా [illegible] ప్రభుత్వానికి ఉన్నది. దానిలో భాగమే ఈ ప్రక్రియ [illegible]

బ్యాంకుల విలీనం-భారత రైతాంగంపై ప్రభావం

పి.ఎల్.నరసింహులు (ఎ.పి. రైతు సంఘం చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి)

మనదేశంలో వ్యవసాయానికి, బ్యాంకింగ్ వ్యవస్థకు గల సంబంధం గురించి చర్చించేటపుడు భారతదేశ వ్యవసాయ చరిత్ర గురించి పరిశీలించాలి. భారతదేశంలో వ్యవసాయం పరిణామక్రమంలో బ్రిటిష్ వారు తమ పారిశ్రామిక వ్యాపార అవసరాల కొరకు భారత రైతులను బలవంతాన ఆహార పంటల నుంచి వ్యాపార పంటలకు మార్చారు. 1859-60 ప్రాంతాల్లో నీలిమందు కొరకు, ప్రత్తి కొరకు టీ, కాఫీ తోటలు లాంటి వాటి కొరకు మన దేశ వ్యవసాయాన్ని మార్చే క్రమంలో రైతుకు పెట్టుబడి సాయం అవసరమైంది. 1950-51లలో మొత్తం వ్యవసాయ పంటలలో వ్యాపార పంటలు 50%. ఈ విధంగా రైతు తన సేద్యాన్ని తన కుటుంబ ఆహార అవసరాలు కొరకు కాకుం, మార్కెట్లపైన ఆధారపడే సాగు విధానానికి మారిన పరిణామ క్రమంలో పాలక ప్రభుత్వాలు పెట్టుబడి సాయం విధిగా అందించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.

సహకార రంగం ఆవిర్భావం - పరిణామక్రమం

మొదట 1904లో భారతదేశంలో బ్రిటిష్ వారు ...."భారత సహకార రంగం చట్టాన్ని తెచ్చినారు. వ్యవసాయ రంగానికి మాత్రం రుణాలివ్వాలన్నారు. 1912లో జిల్లా సహకార బ్యాంకులు ఏర్పడ్డాయి. 1928లో వెలువడిన Royal Commission on Agriculture రిపోర్టులో మొత్తం వ్యవసాయ కుటుంబాలు సహకార సంస్థలలో ఎంత మంది ప్రయోజనం పొందుతున్నారనే విషయాన్ని వెల్లడించారు.

ప్రభుత్వ అప్పు - 2 %

వడ్డీ వ్యాపారం ద్వారా - 28.8 %

భూస్వాముల ద్వారా - 30 %

సహకార సంస్థల ద్వారా - 0.3 %

ప్రభుత్వం నుంచి మరియు సహకార రంగం నుంచి రైతు సాయం పొందే అవకాశం ఎంత తక్కువగా వున్నదో పై గణాంకాలను బట్టి తెలుస్తున్నది. అదే సమయంలో భూస్వాములు వడ్డీ వ్యాపారస్తుల పట్టు వ్యవసాయంపై ఎలా వుందో అర్థమవుతుంది.

కాలక్రమంలో పంచవర్ష ప్రణాళికలు, హరిత విప్లవం, తదితర ప్రభుత్వ విధానాల్లో భాగంగా దేశం ఆహార రంగంలో స్వయం ప్రతిపత్తి సాధించాలనే దృక్పథంతో రైతుకు - సహకార రంగం సాయం పాత్ర పెరిగింది. చిన్న- సన్నకారు రైతులకెంతో వుపయోగపడింది. ఈ రంగంలో కూడా భూస్వాములు పాత్ర పెరిగినందువల్ల సహకార బ్యాంకులు దివాళాతీశాయి. ఉదాహరణకు మన రాష్ట్రంలో 6 వేల కోట్లతో నడుస్తూ వున్నప్పుడు భూస్వాముల ఉద్దేశ పూర్వక బకాయిలు 1500 కోట్ల రూపాయలు వున్నవి. గతంలో 69 శాతం గ్రామీణ రుణాలిచ్చేవి. ఇందులో 57 శాతం ఇన్‌పుట్స్ కొనుగోలు జరిగేవి.

నేడు పూర్తిగా నిర్వీర్యం అయింది. మొదట్లో 80 శాతం రైతాంగం వీటి మీద ఆధారపడే వారు. కానీ నేడు 10 శాతం కంటే తగ్గింది. ఈ విధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు దెబ్బతిని రైతాంగానికి పెట్టుబడి సహాయం నేడు దీనంగా మారుతున్న సందర్భంలో గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థ ఏర్పడింది.

గ్రామీణ బ్యాంకులు

చిన్న- సన్నకారు రైతులకు సహాయం లక్ష్యంగా ఈ బ్యాంకులు 1975లో ప్రారంభమయ్యాయి. సహకార బ్యాంకులలో భూస్వాముల పెత్తనం, రాజకీయ పెత్తనాలతో వ్యవసాయ రంగానికి సరియైన మేలు జరగనందున గ్రామీణ బ్యాంకులను స్థాపిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 196 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 10 వేల శాఖలు, 350 జిల్లాల్లో ప్రారంభమయ్యాయి. 478 లక్షల కోట్ల డిపాజిట్లు వున్నవి. 298 లక్షల కోట్లు లోన్లు ఇచ్చినారు ఇందులో 72 లక్షల కోట్లు చిన్న, సన్నకారు రైతులకిచ్చారు. మొండి బకాయిలు జాతీయ బ్యాంకులలో 20 శాతం దాకా వుంటే గ్రామీణ బ్యాంకులలో మాత్రం 10 శాతం మాత్రమే వుంది. అంటే రైతులు ఎంత కష్టాల్లో ఉన్నా తీసుకున్న బ్యాంకు రుణాల్లో చెల్లింపులు నిజాయితీగా చేస్తున్నందు వల్లనే ఈ మాత్రం గ్రామీణ బ్యాంకులు విధి నిర్వహణల్లో ఆరోగ్యకరంగా వుందని ఋజువయ్యింది. ఇటువంటి బ్యాంకులను నేడు 25 శాతం తగ్గించి విలీనం చేశారు. వ్యవసాయ రుణాలను 40 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. వ్యవసాయానికి ప్రధాన పట్టుగొమ్మలైన సహకార బ్యాంకులు, పిఎసిఎస్‌లు గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయి.

నాబార్డు (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ డెవలప్‌మెంట్)

భారత ప్రభుత్వం ఆధీనంలోని సంస్థ - 1982 సం॥లో ప్రారంభమైంది. 336 జిల్లా కార్యాలయాలను కలిగి దారిద్ర్య నిర్మూలనా లక్ష్యంతో పాటు వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా నాబార్డ్ మొదలైంది.

6 ట్రెనింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఉన్నాయి. జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకులపై (డిసిసిబి) - ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులపై (ఆర్ఆర్‌బి) పర్యవేక్షణ కలిగి వున్నవి. ప్రపంచ బ్యాంకు నుంచి, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి నిధులను స్వీకరిస్తుంది. ప్రస్తుతానికి - 1,57,480 కోట్ల సహాయాన్ని వ్యవసాయ రంగానికి అందించింది. 6 లక్షల కో ఆపరేటివ్ సెక్టార్స్ పరిధిలోని వారికి ఆర్థిక సహకారాన్నిస్తుంది. కొవిడ్-19 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహకారం -30 వేల కోట్ల క్రాప్ లోన్స్ గాని, రూరల్ కో ఆపరేటివ్ బ్యాంకులకు అందజేసిన - 90 వేల కోట్లు కాని నాబార్డు ద్వారానే అందాలి. అమలు జరుగుబడాల్సి వుంది. ఇటీవల ఆర్‌బిఐ ద్వారా అమలు చేస్తున్న నూతన విధానం వల్ల ఈ సంస్థ పని విధానం చాలా నష్టపోయింది.

జాతీయ బ్యాంకులు - విలీన విధానం ఎవరి కొరకు ?

పైన చర్చించిన విధంగా రైతాంగానికి సహకారం అందించే సహకార బ్యాంకులను, గ్రామీణ బ్యాంకులను, నాబార్డును ప్రభుత్వాలు క్షీణింపజేశాయి. ఇందులో ముఖ్యంగా గమనించాల్సిన అంశం ఏమిటంటే వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే ఏ విధానమైనా దీని ప్రభావం కేవలం వ్యవసాయ రంగంపైనే పడదు! మొత్తం దేశ పురోగమనానికి ఆటంకం ఏర్పడుతుంది. అన్ని రంగాలపై దీని ప్రభావం వుంటుంది. ఉదాహరణకు ఆహార భద్రత, ఆర్థిక సుస్థిరత, కొనుగోలు సామర్థ్యం, ఎగుమతి, దిగుమతులు, తదితర అంశాలన్నింటిపై ఈ ప్రభావం వుంటుంది.

కాబట్టి దేశ స్వావలంబన కొరకు మన గత ప్రణాళికా రంగంలో వ్యవసాయ రంగ సంక్షేమం గురించి చర్చ ప్రధానంగా వుండేది. అమలులో లోపాలు ఎలా వున్నా దిశానిర్దేశాలు ఈ పద్ధతినే సూచించేవి. (అటువంటి ప్రణాళికా సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం లేకుండా చేసింది.) అందులో భాగంగానే 1969లో జాతీయం చేసిన జాతీయ బ్యాంకుల విధానంలో 18 శాతం రుణాలను వ్యవసాయానికి కేటాయించాలని వున్నది. నరసింహం కమిటీ సిఫార్సులు 1991 ద్వారా రైతు సహకారానికి తూట్లు పొడిచారు. అప్పటి నుంచి జాతీయ బ్యాంకుల ద్వారా రైతు కందే సహాయం ప్రతి సంవత్సరం క్షీణిస్తూ వచ్చింది. చివరికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయం దండగ అనే స్థితికి వ్యవసాయాన్ని దిగజార్చారు.

ప్రస్తుతం బ్యాంకుల విలీనం ఎందుకు ? అని ప్రభుత్వాన్ని సమర్థించుకునే వాదన చూస్తే చాలా బరితెగింపు కనబడుతుంది. బ్యాంకుల విలీనం వల్ల బ్యాంకుల వ్యవస్థ బలపడటంకోసమంటున్నారు. తద్వారా వ్యవసాయ రంగానికి బలహీన వర్గాలకు వుపయోగపడుతుంది. ఎన్‌పిఎలను తగ్గించుకోవచ్చు అంటున్నారు. ఇది వాస్తవమా? బ్యాంకులు దివాళాకు కారణం గత కాంగ్రెస్ నేటి బీజేపీ ప్రభుత్వ విధానాలే కదా నీరవ్ మోడీ లాంటివారి ఎన్‌పిఎలు గతం కన్నా ఎప్పుడూ లేని విధంగా పెరిగిందనేది అందరికీ తెలిసినదే కదా! బ్యాంకుల విలీనం ద్వారా బాగుపడేది ఈ దొంగలేకదా? నష్టం జరిగేది ప్రధానంగా గ్రామీణ రైతాంగానికి. ఎందుకంటే 80 శాతం గ్రామీణ శాఖలే మూతబడుతున్నాయి. రైతులు తమ స్వల్పకాలిక రుణాల కొరకు నేరుగా ఆధారపడే గ్రామీణ శాఖలు మూతబడితే వారు తిరిగి ప్రైవేటు వడ్డీ వ్యాపారుల కోరల్లో చిక్కుకోవాల్సిందే. అవసరమైనప్పుడల్లా పట్టణాలకు రైతు రాలేడు. అందువల్లనే గ్రామీణ బ్యాంకుల ఆసరా వల్ల గుడ్డిలో మెల్లగా వున్న రైతులు నేటి విలీనాలు - బ్రాంచీల కుదింపు వల్ల పూర్తిగా మునిగిపోతారు. దీనిని ఆసరాగా బడా కార్పొరేట్లు విదేశీ కార్పొరేట్లు వ్యవసాయ రంగాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకుంటారు. ఈ విలీనాలు అనే ప్రయోగాలు కొత్తవా? గతంలో అమెరికాలో ఈ ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకుల విలీన ప్రయోగాలు బెడిసికొట్టి అమెరికా వ్యవసాయ రంగం దెబ్బతినటం మాత్రమే కాక దేశ ఆర్థిక వ్యవస్థే అల్లకల్లోలం కాలేదా?

అదే చైనాలో బ్యాంకుల వికేంద్రీకరణ, ఎక్కువ బ్రాంచీలను రైతాంగానికి, వ్యవసాయ అనుబంధ రంగాలకు అందుబాటులో వుండే విధంగా నడపడం. బలమైన వ్యవసాయ కో ఆపరేటివ్ సహకార రంగాలను జాతీయ బ్యాంకుల అనుసంధానంతో నడపడం వల్ల చైనా వ్యవసాయ రంగం చాలా మెరుగైనదిగా వున్నది అని ప్రపంచ బ్యాంకు నిపుణులు కొనియాడుతున్నారు కదా. అదే విధంగా సోషలిస్టు దేశం వియత్నాంలో కూడా తమ దేశ జిడిపిని మెరుగు పరుచుకోవడానికి తీసుకున్న ప్రధాన నిర్ణయం బ్యాంకులను, శాఖల పెంపుదలతో గ్రామీణ రైతులకు అందుబాటులో తేవడమే అని అందరూ అంగీకరిస్తున్న సత్యం.

ఇటువంటి అనుభవాలన్నింటినీ చవిచూసి కూడా మన కేంద్ర ప్రభుత్వం తిరిగి బ్యాంకుల విలీనం, శాఖల కుదింపు నిర్ణయం కేవలం బడా కుబేరులకు రుణ వ్యవస్థను దారాదత్తం చేసి, చిన్న, సన్నకారు వ్యవసాయ వుత్పత్తిదారులను దారుణంగా దెబ్బతీయడం కాదా?

బ్యాంకుల విలీనం - కుదింపు ద్వారా జరిగే నష్టాలు

- గ్రామీణ బ్యాంకులకు జాతీయ బ్యాంకులు తమ స్పాన్సర్ వాటలను క్రమేణా తగ్గించుకోవడం వల్ల గ్రామీణ బ్యాంకులు మూతబడతాయి. తద్వారా రైతులు కనీస రుణ సహాయం కోల్పోతారు.
- రైతులకివ్వాల్సిన 18 శాతం రుణ సౌకర్యం కోల్పోతారు.
- కార్పొరేట్ వ్యవసాయానికే ప్రోత్సాహం అందుతుంది
- చిన్న, సన్నకారు రైతుల రుణాలు కుదించుకుంటూ చివరకు ఏమీ లేకుండా చేస్తారు
- వ్యాపార వర్గాలకే ప్రోత్సాహం. ఇందువల్ల విదేశీ స్వదేశీ బడా పారిశ్రామిక వ్యాపారవేత్తలను ఆకర్షించాలి అనేది లక్ష్యంగా మారింది
- బ్యాంకులు తమ సామాజిక సేవా బాధ్యతల నుంచి పూర్తిగా తప్పుకోవడం జరుగుతుంది.
- ఎగుమతి పంటల సేద్యానికే రుణాలు ఇవ్వడం జరుగుతుంది
- వ్యవసాయ రంగానికి తోడ్పాటు అనే దానికి అర్థాన్నే మారుస్తారు. రైతులకు నేరుగా అందే సబ్సిడీలు సహాయం లేకుండా పోతుంది ఉదా: కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం అందించిన 1 లక్ష కోట్ల వ్యవసాయ సహాయ నిధిలో సింహ భాగాన్ని శీతల గిడ్డంగుల ఏర్పాటుకు కేటాయించారు.
- ఎఫ్‌పీవోలను క్రమేణా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చే విధానాలకు ప్రోత్సాహకాలివ్వడం జరుగుతుంది. తద్వారా రైతు కార్పొరేట్లకు కూలీలుగా మారుతారు.
- చివరగా వ్యవసాయ రంగాన్ని కాపాడుకునే విధంగా బ్యాంకింగ్ వ్యవస్థను నడపాలనే విధానానికి పూర్తిగా తిలోదకాలివ్వడం జరుగుతుంది.
- కాబట్టి మనదేశ స్వావలంబన కొరకు
- చిన్న, సన్నకారు రైతులను కాపాడుకోవడం కొరకు
- దేశ వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించే విధానాన్ని ఎదుర్కొనేందుకు

రైతు సంఘాలన్నీ ఐక్యంగా దేశంలోని వామపక్ష ప్రజాతంత్ర శక్తులతో కలసి పోరాటాలు చేసి బ్యాంకుల విలీనాన్ని గ్రామీణ బ్రాంచీల కుదింపు నుండి రక్షించుకోవాలి.

ఆధిక్యతావాదానికి అనేక కోణాలు

అజయ్ గుడవర్తి (జె.ఎన్.యు. అసోసియేట్ ఆచార్యులు)

మైనారిటీ మత వివక్షతతో మాత్రమే మెజారిటేరియనిజం సహ సంబంధం కలిగి ఉంటుంది. నిస్సందేహంగా దాని స్వభావం శక్తివంతంగా ఉంటుంది. సారాంశంలో ఆధిపత్యవాదం వస్తుగతంగా ఆధిపత్యం కలిగి ఉండటం, ఏకపక్షంగా తిరిగి తన స్థానాన్ని పొందడం ప్రధానమైనవి. మౌలికంగా రిపబ్లిక్, ప్రజాస్వామ్య భావాలతో ఘర్షణ పడుతుంది.

మైనారిటీల మతానికి వ్యతిరేకంగా దురభిమానాన్ని, ద్వేషాన్ని పెంచడం అవసరమైతే వాక్చాతుర్యంతో చట్టబద్ధమని తాత్పర్యం చెప్తుతుంది. మెజారిటేరియనిజం మైనారిటీలకు వ్యతిరేకంగా వివక్షతతోనే ఆగదు, అది రాజకీయ వివక్షతా సంస్కృతిని పెంపొదించి వ్యవస్థీకృతం చేస్తుంది. హింసను ప్రేరేపిస్తుంది. మరో ప్రక్క తనకు శత్రువులుగా ఎంచుకున్నవారికి భయోత్పాతాన్ని కలిగిస్తుంది. తన ప్రయోజనాలకు ఉపయోగపడనివారెవరైనా కావచ్చు వారిని ప్రమాదకారులుగా పరిగణిస్తుంది.

మెజారిటేరియనిజానికి నిరంతరం నిరంకుశాధికారాన్ని ప్రదర్శించడం, భావాలు, సిద్ధాంతాలు అణకువగా ఉండటం తప్పనిసరి గుర్తింపు, డిమాండ్‌లు దానికిలోబడి ఉండాలి. మైనారిటీ వర్గాలు మెజారిటేరియనిజానికి లొంగి ఉండేట్లుగ చేసుకోవడంతోనే సరిపెట్టుకోదు. వాళ్ళను అణచివేస్తుందని చరిత్ర తెలియజేస్తుంది. వాళ్లతోపాటు ఇతర ప్రజలను గూడ అణచివేస్తుంది. చట్టాలను వ్యవస్థలను, వ్యక్తులను, వారి విశ్వసనీయతను ధ్వంసం చేసిన సుదీర్ఘ చరిత్రదానిది. తన మనుగడ కోసం ప్రతిదాన్ని సమూలంగా నాశనం చేయడమే దాని విధానం. మతం, వ్యక్తులు, సంస్కృతిపై తన ఆధిక్యతను చాటుకోవడానికి తప్పుడు సమాచారాన్ని ఇస్తుంది. బహుముఖ రూపాలలో ఉండే మెజారిటేరియనిజాన్ని అర్థం చేసుకోవడం అవసరం.

ఈ రోజు భారతదేశంలో ముస్లింలను అణచివేయడాన్ని ప్రధాని నరేంద్రమోడి లక్ష్యంగా చేసుకున్నాడు. భౌతికంగా వారి రక్షణకు ప్రమాదం కలిగించడం, ఆర్థిక అవకాశాలను దెబ్బతీయడం, సామాజిక కార్యకలాపాలు, పౌరసత్వం స్థితిపై ఆంక్షలు విధించడం ఒక విధానంగా పెట్టుకున్నాడు. ఇది సాధ్యమైనంత వరకు ఎన్నికల ప్రక్రియలో వ్యక్తమవుతుంది. ఏది ఏమైనప్పటికి మెజారిటేరియన్ వాదానికి అడ్డుకట్ట వేయకపోతే రాజకీయంగా సామాజికంగా అది చిక్కు సమస్యలను సృష్టిస్తుంది.

దేశ వ్యతిరేకత పేరుతో ముస్లింలు నక్సల్స్, మావోయిస్టులు, కాశ్మీరీలు, భీమా కోరెగాం హింసాత్మక చర్యలు తదితరులందరను అంతర్గత శత్రువులుగా సృష్టిస్తున్నారు. మెజారిటేరియన్ వాదం అంతర్గత శత్రువుల ప్రమాదంతోనే ఆగిపోదు. నిరంకుశాధికారాన్ని, కండబలాన్ని ప్రదర్శించడం తదితర చర్యలను వ్యవస్థీకృతం చేయడానికి పూనుకుంటుంది.

అంతర్గత శత్రువుల పేరు చెప్పి స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలను, వాటితో అనుబంధం కలిగిన వ్యక్తుల విశ్వాసాన్ని నిర్వీర్యం చేయడానికి మెజారిటేరియనిజం ముందుకు పోతుంది. ప్రముఖ న్యాయవాది ప్రశాంతభూషణ్‌కు సంబంధించిన భావ ప్రకటనా స్వేచ్ఛ సంక్షోభం, న్యాయవ్యవస్థ విశ్వసనీయత మెజారిటేరియనిజం మనస్తత్వానికి అద్దం పడుతున్నాయి. సుప్రీంకోర్టు అసాధారణంగా విశ్వసనీయత కోల్పోవడం సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. ఢిల్లీ అల్లర్లకు సంబంధించి ఢిల్లీ పోలీసులు వక్రమార్గాలననుసరించి తమ విశ్వసనీయతను పోగొట్టుకున్నారు.

మీడియా, ఉన్నత విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు గురించి తక్కువ చెప్పుకోవడం మంచిది. అవి అన్నీ ఒకదానికొకటి అద్దంలో ప్రతిబింబాలు. అవి మెజారిటేరియనిజం అనే ఒకే ఒక తర్కంద్వారా నడుస్తాయి. మతం సంస్కృతి అనబడేవి అవశేషాలుగా మిగిలిపోతాయి. అయితే వాటి స్వీయ నిర్ణయాత్మక విధానాన్ని అనుసరిస్తాయి.

మెజారిటేరియనిజం తప్పనిసరిగా వ్యక్తిగత తటస్థతను ప్రోత్సహిస్తుంది. తటస్థం అనేది మెజారిటీ వర్గాల సంస్కృతి యొక్క వ్యవస్థాపరమైన అవసరం. మెజారిటేరియన్‌ల పాలనలో ప్రతిభ, నూతన ఆవిష్కరణలు చాలా అరుదుగా మనగడ సాగిస్తాయి. మెజారిటేరియన్ సాంస్కృతిక వాదం ప్రారంభం నుండి మోసపూరితంగా వాగాడంబరత్వం కలిగి ఉంటుంది. ఉన్నతమైన ప్రాచీన సంస్కృతి గురించి అయినా లేదా నాగరికతల ఘర్షణల గురించి అయినా వాస్తవికతను తెలియజేయడంలో లేదా అటువంటి వాదన ప్రామాణికతను కాపాడుటలో మెజారిటేరియన్ వ్యవస్థ తటస్థతను ఎన్నుకుంటుంది. స్వతంత్ర ప్రతిభను వదులుకుంటుంది.

అన్ని ప్రభుత్వాలు క్రింది స్థాయిలో సమర్థత కలిగిన వారున్నప్పటికి ప్రతిభావంతులను ఉన్నతస్థానాలలో ఉపయోగించుకోవడం, వారిని ఉన్నత స్థానాలలో నియమించడం జరుగుచున్నది. వాస్తవానికి మధ్యస్థంగా ఉన్నవారు ఎవరైతే వ్యవస్థను కాపాడుతున్నారో వారు మాత్రమే సమర్థవంతమైన ఏజెంట్లుగా నిరూపించుకుంటున్నారు. గట్టి

మద్దతుదారులతో సహా మిగిలిన వాళ్ళందరను చెవిటి వాళ్ళ క్రింద నెట్టబడతారు. కేవలం బయటవారికే కాకుండా అంతర్గతంగా ప్రధానమైన వారు కూడా మెజారిటేరియనిజాన్ని అర్థం చేసుకోవడానికి మంత్రుల పేర్లు, వారు నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖలను గుర్తుపెట్టుకోవడానికి పోరాటానికై ఎవరో ఒకరు' పిలుపివ్వాలి. ఆర్థిక సలహాదారుల నుండి, ఆర్.బి.ఐ, ఇతర అధికారుల వరకు ప్రస్తుత పాలనలో రాజీనామా చేసిన అధికారుల సంఖ్యను గుర్తు చేసుకోవాలి.

ఒకరి విశ్వశనీయతను రాజీపెట్టడం మరొకరి ప్రతిభను, ప్రతిష్ఠను త్యాగం చేయుట ద్వారా మాత్రమే మెజారిటేరియన్ ఉద్యమానికి అంగీకార యోగ్యంగా ఉంటుంది. ఏకశిలాక్రమాన్ని నిర్మించే ప్రక్రియకు వ్యక్తిగత ప్రతిభలు, వ్యక్తిత్వాలను పూర్తిగా వదులుకోని ఉపవర్గాలుగా లేదా రెండవ తరగతిగా మారాలి. ఇది ఒక సంఘటన కాదు. వ్యతిరేకించటానికి నిలబడే వ్యక్తులు మాత్రమే కాదు. మెజారిటీరియన్ చట్రంలో, రాజకీయాలలో ఉండే వ్యక్తులు సైతం తీవ్ర అభద్రతా [illegible] అణచివేతకు గురవుతారు. వ్యతిరేకంగా ఉండేవాళ్ళను అణచివేసేటట్లుగా అంతర్గత అణచివేత కూడా దానికి చాలా అవసరం.

మెజారిటేరియన్ వాదం యొక్క తర్కం బాహ్య శత్రువుల అణచివేయడంతో పాటు అంతర్గత శత్రువులు కూడా అణచివేత గురవుతారు. వ్యవస్థాపరమైన తర్కం నిరంకుశత్వానికి, వ్యక్తిగత తటస్థ అణచివేతకు దారి తీస్తుంది. అనంతరం అది ఆర్థిక వ్యవస్థపై ప్రభావ చూపుతుంది.ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత మెజారిటేరియన్ నియమాల కారణంగా ప్రపంచ ఆర్థిక మందగమనంతో పాటు కోవిడ్ - సంక్షోభంతో భారతదేశం మరోసారి ఆర్థిక సంక్షోభంలోకి దిగజారడమే దీనికి సాక్ష్యం. పారిశ్రామికవేత్త రాహుల్ బజాజ్ చెప్పినట్లు అధి కేంద్రీకరణ అనిశ్చిత, భయకంపిత వాతావరణానికి దారితీస్తుం అంతిమంగా ప్రస్తుత ప్రభుత్వం అసమర్ధత కారణంగా సమగ్ర విధానాల రూపొందించుకోలేకపోయింది.

ఉదాహరణకు సామాన్య ప్రజల్లో నగదు, కొనుగోలు శక్తి ఉండ[illegible] ప్రస్తుత ఆర్థిక వ్యవస్థకు అవసరం. అయితే ఈ అవసరా[illegible] ఎందుకని? నయా ఉదారవాదులనైజం అది తప్పు కాక [illegible] ఎందుకంటే సమాజ క్రమశిక్షణలో భాగంగా [illegible] ప్ర[illegible] అధికారాలను కత్తిరించడమే మెజారిటేరియనిజం నీతి

వలస సంక్షోభం, అసంబద్ధమైన నిర్లక్ష్యం క్రమశిక్షణ [illegible] ప్రక్రియలలో భాగమే. ప్రాథమిక ఆదాయం, కోనుగోలు శక్తి [illegible] అవకాశాలను నిరాకరిస్తుంది. సబ్సిడీలను మాత్ర[illegible] క్రమశిక్షణ, బలహీనపరిచే పరిమితులకు లోబడి [illegible] అందిస్తారు. కాబట్టి ఆత్మ నిర్భర పథకంలో భాగంగా [illegible] ఆమోదయోగ్యమే అయితే ప్రాథమిక ఆదాయానికి [illegible] మాత్రం కాదు. అధికారాలు, హక్కులు మెజారిటేరియన్ [illegible] విరుద్ధం. అవి రెండూ సహజీవనం చేయలేవు. హక్కులు [illegible] మెజారిటేరియన్ వ్యవస్థను దానికి సంబంధించిన [illegible], అధికారాలను తగ్గిస్తుంది.


ప్రస్థుత ఆర్థిక సంక్షోభం, సామాజిక, పౌర [illegible] వాస్తవానికి మెజారిటి ప్రజలను తన స్వాధీనంలో [illegible] దోహదపడతాయి. శాశ్వత సంక్షోభ పరిస్థితుల్లోకి చేరడం [illegible] నిజానికి అవసరమైన మరోకోణం.

> **మెజారిటేరియన్ వాదం యొక్కతర్కం బాహ్యా శత్రువులను అణచివేయడంతో పాటు అంతర్గత శత్రువులు కూడా అణచివేతకు గురవుతారు. వ్యవస్థాపరమైన తర్కం నిరంకుశత్వానికి, వ్యక్తిగత తటస్థత అణచివేతకు దారి తీస్తుంది. అనంతరం అది ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత మెజారిటేరియన్ నియమాల కారణంగా ప్రపంచ ఆర్థిక మందగమనంతో పాటు కోవిడ్ - 19 సంక్షోభంతో భారతదేశం మరోసారి ఆర్థిక సంక్షోభంలోకి దిగజారడమే దీనికి సాక్ష్యం. పారిశ్రామికవేత్త రాహుల్ బజాజ్ చెప్పినట్లు అధిక కేంద్రీకరణ అనిశ్చిత, భయకంపిత వాతావరణానికి దారితీస్తుంది. అంతిమంగా ప్రస్తుత ప్రభుత్వం అసమర్ధత కారణంగా సమగ్ర విధానాలను రూపొందించుకోలేకపోయింది.**

భౌతికవాదిగా వేమన

రచయిత - రచనా కాలం

డా. కె.వి కృష్ణ రచనలు



కొందరు చెప్పే ప్రకారం వేమన యువరాజు కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలు కలిసిన ప్రాంతాన్ని ఏలిన వేమారెడ్డి కుటుంబానికి చెందినవాడు. జెఎన్ ఫర్గుహార్ "యాన్ ఔట్‌లైన్ ఆఫ్ ది రెలిజియస్ లిటరేచర్ ఆఫ్ ఇండియా" 1920 (పుటలు 346-7), ఇంకొందరు చెప్పే ప్రకారం వేమన ఒక అద్వైత మార్మికవాది. ప్రపంచాన్ని పరిత్యజించిన ఒక సన్యాసి. (పి.చెంచయ్య అండ్ యమ్.బి.రావు : "ఏ హిస్టరీ ఆఫ్ తెలుగు లిటరేచర్. పు.99) సి.ఇ. గ్రోవర్ 'ఫోక్ సాంగ్స్ ఆఫ్ సదరన్ ఇండియా" 1872 పు. 265–268 కూడ చూడండి) మరికొందరి కథనం ప్రకారం వేమన సన్యాసి అయ్యుండదు కాని, జైనుడయ్యుంటాడు. (గ్రోవర్ గ్రంథం : పు.288 – 289) ఈయన ఎవరయినా అయ్యుండవచ్చును గాని సన్యాసి మాత్రం కాదు; అందుకు బ్రాహ్మణులపై పద్యమే సాక్ష్యం. (పై గ్రంథం : 289) ఈయన జన్మస్థానం కూడ వివాదాంశమే. కొందరు సర్కారు జిల్లాలోని కొండవీడు అంటే కొందరు ఈయన సమాధివున్న కటారుపల్లి అంటారు. ఆయన జీవించిన కాలాన్ని కూడ రమారమిగా అయినా అంచనా వేయజాలం. చాలా మంది చాలా రకాలుగా సూచించటం జరిగింది గాని ఒక్కటి కూడ విశ్వసనీయంగా లేదు. బహుశా ఈయన క్రీ.శ. 15వ శతాబ్ది ప్రారంభంలో జీవించి వుండవచ్చు. ఈయన ఆంధ్రులకు కడుగొప్ప నైతిక గురువు (పి.చెంచయ్య అండ్ ఎంబి రావ్ గ్రంథం : పు.99)

> **కులస్పర్థలు వ్యర్థం అన్నాడు. అన్ని కులాలకు కుదురు ఒకటేనన్న ఎవర్ని పొగడాలో, ఎవర్ని తెగడాలో ఈ భూమిమీద నిర్ణయం చేయగలిగే దెవ్వరు? అని ప్రశ్నిస్తాడు.**
>
> **వాళ్ల రక్తం కూడ మన లాంటిదే అయినప్పుడు మనం అంటరానివారని వాళ్లను దూరంగా వుంచటం ఎందుకు? సర్వవ్యాప్తిగా మనందరిలా వుండే వాని కులం ఏమిటని నిలదీస్తాడు.**

ఈయన కృతులు ఆంధ్ర భాషలో వ్రాయబడినవి.. సంస్కృత రచయిత తెలుగును "ఆంధ్రభాష" అని అంటారు. ఇది రెండున్నర కోట్ల మంది మాట్లాడే భాష. (ఇది ఆంగ్లమూలం వ్రాసిన కాలానికి చెందిన అంచనా – క్రీ.శ. 1930-1932 మధ్య భారతదేశపు తూర్పు భాగానికి చెందిన ప్రధాన భాష – దక్షిణాన మద్రాసు నుండి ఉత్తరాన ఒరిస్సా వరకు హైదరాబాద్ సంస్థానానికి తూర్పు దిశన, మధ్య ప్రాంతపు దక్షిణాన బీహార్ వైపునకు కూడ ఈ భాష వాడుకలో వుంది. దాని లిపి దానికి వుంది. విస్తృత సాహిత్య సంపద గల భాష. (ఎ.ఎ. మాక్‌డొనెల్ "ఇండియాస్ పాస్ట్" నేటికీ వేమన ఆంధ్రులకు అప్పుడే.

హేతువాద చింతన

వేమన ఎంతో ప్రాచుర్యాన్ని పొందిన కవి. ఈయన ప్రజలకు అర్థమయ్యే భాషలో ఆనాటి సనాతనత్వాన్ని దుయ్యబట్టాడు. ఈయన శతకం కులవ్యవస్థకు గొడ్డలిపెట్టు.

పరగ బొమ్మ గుడ్డు (బరికించి చూచిన)
గులములన్నియందె కూడిపుట్టె
నందబొకటంగలియ నన్న దమ్ములె కదా
విశ్వదాభిరామ వినురవేమ.
కూడదేమిఁసేఁసె? గులమేమి చేసెను
భూమి యేమి చేసె? బొందికట్టె
నరుడు పడెదు పాట్లు నగుబాట్లు చూడగా
విశ్వదాభిరామ వినురవేమ.

కులస్పర్థలు వ్యర్థం అన్నాడు. అన్ని కులాలకు కుదురు ఒకటేనన్న ఎవర్ని పొగడాలో, ఎవర్ని తెగడాలో ఈ భూమిమీద నిర్ణయం చేయగలిగే దెవ్వరు? అని ప్రశ్నిస్తాడు.

వాళ్ల రక్తం కూడ మన లాంటిదే అయినప్పుడు మనం అంటరానివారని వాళ్లను దూరంగా వుంచటం ఎందుకు? సర్వవ్యాప్తిగా మనందరిలా వుండే వాని కులం ఏమిటని నిలదీస్తాడు.

కర్మకాండల్ని పాటించే విషయంలో (గోవర్ గ్రంథం పు. 269-27..) పలు బ్రాహ్మణ భావనల్ని వేమన గేలి చేస్తాడు.

పూజిస్తూ, ప్రార్థించే వాళ్లు స్వచ్ఛంగా లేకుంటే... మంచిగా మనలేరు. మన చేష్టల్ని బట్టి మన పాపాలు పెరుగుతాయి.

ఎవరి దయకోసమో ఎదురు చూడక మన అవసరాలను మనం

గుర్తించి తీర్చుకోవాలి. పాపాలు చేసేవాడు కాశీవంటి ప్రాంతాలు అందించే పుణ్యాలకు నోచుకోడు. వంచకులు ధ్యానం చేసినా వాళ్లు పవిత్రతను పొందజాలరు. పవిత్ర వాహినులు కలిసేచోటె నిర్మలత్వం నెలకొనివుండదు. భగవంతుడే మనల్ని మన వర్ణాన్ని బట్టి, దుస్తుల్నిబట్టో గుర్తించడు. ఇంటివద్ద భగవంతుడు కన్పించడనుకునే తీర్థయాత్రికులెంతటి వెర్రివాళ్లు వాళ్లెంతో ఆతురతతో ప్రయాగ, కాశీ, మధుర, కంచి వంటి తీర్థాలను దర్శించుకొంటారు. వీటన్నింటివల్ల ఏం ప్రయోజనం ఇది వ్యర్థమే కాదు అవివేకం కూడ. యజ్ఞయాగాదుల కంటే బీదసాదల అన్నదానం మేలు. కొందరు శరీరాలను శుష్కింపజేసుకొని యోగులవుతారు అయినా వాళ్ల హృదయాల్ని మాత్రం శుద్ధి చేసుకోలేరు. అవివేకులు చేసే యజ్ఞాలు పరిపూర్ణాలు కావు. వాటివలన ప్రయోజనం వుండదు.

సత్ప్రవర్తన లేకుండా చేసే ప్రార్థనల నిష్ప్రయోజకత్వాన్ని వేమన యిక్కడ దుయ్యబట్టటం జరిగింది. అలాగే తీర్థయాత్రలు వర్ణవివక్షను, యజ్ఞయాగాదుల కర్మకాండల వంటివాటి ప్రయోజన శూన్యతను గేలి చేయటం జరిగింది.

"రాతి బొమ్మకేల రంగైన వలువలు" అంటూ దేవతార్చనను గేలిచేస్తాడు. విగ్రహం ముందు అలా సాష్టాంగ పడటం దేనికి? రాయిమారేదే ముంటుంది? దేవుడు వుండేది ఆత్మలో మరి అటువంటప్పుడు విగ్రహారాధన ఎందుకు? వేమన ఉపవాసాల్ని వెక్కిరిస్తాడు. అలాగే ఆస్తి పాస్తుల్ని స్వచ్ఛందంగా వదిలేసి సన్యాసి కావటాన్నికూడ.

ఇంకా ఆయన సనాతనత్వాన్ని ఈ విధంగా ఎదిరిస్తాడు.

"కాశీబోవ పంది గజము కాదు" అంటాడు. వేదాలు వల్లించినంత మాత్రాన పాపి యోగి కాజాలడంటాడు. ఆనందం బయట ఎక్కడో వుండదు. నీ లోపలే వుంటుంది చూచుకోమంటాడు.

అడవుల్లో నివశించటం, నిశ్చలంగా ధ్యానముద్రలో మునిగి నిలుచునే వుండటం, భగవంతుని కీర్తిస్తూ మంత్రాలు వల్లెవేయటం, ప[illegible] చేయటం. సనాతన యోగి చేసే పనులు. కవి దృష్టిలో అట[illegible] కొన్ని జంతువులు యింకా బాగా చేయగలవు. కొం[illegible] నిలుచుండగలదు. గాడిద అరవగలదు. కప్ప నిరంతరం [illegible] ఆచరిస్తూనే వుంటుంది. మరి ఋషులకు ఈ జీవులు మధ్య [illegible]? కనుక ఇటువంటి సాధనలు ఋషులే చేయనవసరంలేదు. [illegible] ఏమంటారంటే

ముఖంనిండా చేతులనిండా విభూతి పూస్తావు
మెడకు దేవతామూర్తులు వెండివి తగిలిస్తావు
ఇదంతా నీ సంపదను మదించేందుకు పనికివస్తా[illegible]
వచ్చే జన్మలో అదంతా హుళక్కేనంటాడు.

ఇక్కడ అంతరంగ ప్రవర్తన సరిగా లేకుండ బాహ్య [illegible] ప్రయోజనం లేదంటూ బ్రాహ్మణ వాదం చూపే పూజా పున[illegible] దండెత్తుతాడు. వేదాలను శాస్త్రాలను వల్లెవేయటం, ఒం[illegible] పూయటం వలన ఏ వ్యక్తి యోగి కాజాలడన్నాడు.

"రాతి బొమ్మకేల రంగైన వలువలు" అంటూ దేవతా[illegible] గేలిచేస్తాడు.

విగ్రహం ముందు అలా సాష్టాంగ పడటం దేనికి [illegible] ముంటుంది? దేవుడు వుండేది ఆత్మలో మరి అ[illegible] విగ్రహారాధన ఎందుకు?

వేమన ఉపవాసాల్ని వెక్కిరిస్తాడు. అలాగే ఆస్తి పాస్తు[illegible] వదిలేసి సన్యాసి కావటాన్నికూడ. ఈయన నందిని పూజిం[illegible] ఏమంటున్నాడో వినండి.

పని పాటలు చేసే ఎద్దుకు మేత వేయకుండా ఆక[illegible]
మలమలమాడ్చేట్లు చేసి కొడతావు – అయితే అ[illegible]
శిలతో మలిస్తే నువ్వు పూజిస్తావు. ఎంత పాపిని [illegible]
అలాగే శిలా విగ్రహాలకు మొక్కుబడులు చెల్లించటా[illegible]
"గుడులలోని రాతి విగ్రహాలకు ఎందుకు అలా [illegible]
చెల్లిస్తారు? రాతితో చెక్కబడిన ఆ దేవతా మూర్తు[illegible]
ఎన్నడయినా కొంచమయినా వాటిని రుచిచూడట[illegible]

ఇక మరణం విషయంలో ఆయన పరకాయ [illegible] దిగాడు. (గోవర్ పు. 276-977)

– ఆత్మ నశించక ముందు దానిని జాజ్వల్యమాన[illegible] సకల చర్యలు గైకొనవచ్చు. ఆత్మ నశించిన తరువాత [illegible] కొట్టుకోవలసినపనేముంది?

– ప్రతివాడు బట్టలు కూడ లేకుండానే జ[illegible] మరణించేప్పుడు కూడ ఏమీ లేకుండానే మరణిస్తాడ[illegible].

– ఇనుము వంటిది ఏదయినా యిరిగిపోతే క[illegible] అతికి సరిజేస్తాడు. మరి ఆత్మకు నష్టం వాటి[illegible] సరిచేయగలరు?

– మనం ఎంతకాలం జీవించినా, తెలుసుకు[illegible] ఆర్జించినా అదంతా క్షణికమే – మన కౌశలాలన్నీ మట్టి[illegible]

– తన ఇల్లనీ, సంపదని మూర్ఖుడు లెక్కలు కడతా[illegible] ఒక్కడిగానే పుడ్చుబడతాడు. పోయినప్పుడు అతని [illegible]

తీసుకుని వెళ్ళేది వుండదు.

– మనం మరణించేప్పుడు మనకెవరు సాయమందించలేరు.

– మన శరీరం మట్టి కుండవంటిది. అది తప్పక అంతమొందుతుంది. ఆరోగ్యం బాగుంటే శృంగారంలో మునిగి తేలుతారు. మరణం ముంచుకొస్తే ప్రాయశ్చిత్తం కోసం ప్రాకులాడతారు.

ఈ విధంగా వేమన ఆత్మలు మరో శరీరంలోకి ప్రవేశించడం గేలిచేసినా ఆత్మపై విశ్వాసం కలిగివున్నట్లుగా కన్పిస్తుంది. మరణం తరువాత ఆత్మ పరమాత్మలో కలిసిపోతుంది. అంతే పునర్జన్మ అంటూ వుండదు.

ఇక బ్రాహ్మల విషయంలో ఎన్ని ఎకసెక్కాలు పోవటం జరిగిందో....

ఎవరైతే శూద్రులుగా జన్మించికూడ వాళ్లవాళ్లను దూషిస్తారో, ఎవరైతే ద్విజులుగా జన్మించి కూడ పాపం చేసేందుకు ఉవ్విళ్లూరుతారో వాళ్లకంటె అధములైన శూద్రులుండరు.

పాలభాగంపై పవిత్రమైన గుర్తులు, ముఖం చూస్తే తోడేలు ముఖం, హృదయం సిగ్గెరుగని రాకాసి హృదయం! అయినా తమకు మాత్రమే భగవంతుడు తెలుసనేది చెప్పటం మానదు.

మాదిగ యనవలదు । మణి వసిష్ఠునకును
మాదిగ చెలియెట్లు । మగువ యయ్యె?
మాదిగ గుణమున్న । మహిద్విజుండెట్లౌను?
విశ్వదాభిరామ వినురవేమ.

యెన్ని మతములైన । నే మంత్రమైనను
సత్యమింత లేక జూడc దగదు
సత్యము గలిగిన । జగతిలో ద్విజుడయ్యె
విశ్వదాభిరామ వినురవేమ

బ్రహ్మ పరువు చెడును । బ్రాహ్మణులా దొడ్డ
బ్రహ్మ వలనc బుట్టి । పరగిరనగ;
బ్రహ్మవేత్తయగును । బ్రాహ్మణుండేయైన
విశ్వదాభిరామ వినురవేమ.

యజ్ఞ సూత్రముc గట్టిన । విజ్ఞుయగునె?
మగ్న చిత్తములోనైన । మహిమcగాంచు
బ్రహ్మమయుండైన వాcడెపో । బ్రాహ్మణుండు
విశ్వదాభిరామ వినురవేమ.

"అన్ని జాతులందు । నధికుల మనుచును
యజ్ఞపశువు జంపి । యగ్ని నిడుచు;
మల్ల మందుంబెట్టి । మాంసంబు దిందురు"

ఆపైన సోమయాజి వస్త్రాలు ధరించి కబుర్లెన్నో చెప్తారు.

వంటినిండా విభూతి పూసుకుంటారు – అయినా
అమృతపుకంపును ఎలా వదల్చుకోగలరు? మెడలో
రుద్రాక్షలు ధరిస్తే వాళ్లు ద్విజులు కాగలరా?
వంటినిండా అలా బూడిద పూసుకొని ప్రయోజనమేముంది.
ఆలోచనలు ఉన్నతమైనవిగా వుండాలి. లేనట్లయితే
గాడిద బూడిదలో పొర్లాడినట్లు గానే నిష్ప్రయోజనం.
వేష భాషలెరిగి కాషాయ వస్త్రముల్
గట్టినపుడె ముక్తి కలుగ బోదు
తలలు బోడులైన తలపులు బోడులా..
విశ్వదాభిరామ వినురవేమ
భార్యా బిడ్డల్ని వదలి, ఇనుప కచ్చడాల్ ధరించి,
ఏదిబడితే అది తింటూ అడవుల్లో మృగంలా జీవిస్తే పరమానందం
ఎలా లభిస్తుంది?

వేమన కూడ కృష్ణ మిశ్ర, చార్వాకుల వంటి హాయిని గొలిపే శైలినే ఆ కాలంనాటి బ్రాహ్మణులపై నేరారోపణ చేసేందుకు వాడటం జరిగింది. తన కవిత్వంలో బ్రాహ్మణుల ప్రతి డాంబికాన్ని బహిరంగపరిచాడు.

సారాంశం

వేమనకు ఆయన కృషిని సరిగా అంచనా వేసేందుకు చారిత్రక ఆధారాలు స్పష్టంగా లభించకపోవడం దురదృష్టకరం. ఆయన కాలంలో భారతదేశంలోని ఈ ప్రాంతపు విశేషాలు అంతగా తెలియవు. ఆనాటి భారత తరంగిణులకు సంబంధించిన సమాచారం కూడా లభించదు. దానివల్ల సమకాలీన ఆలోచనాపరుల దృష్టిలో వేమన స్థానం ఎక్కడ అనేది కూడా గ్రహించలేకపోతున్నాం. రచయిత సామాజిక స్థితిగతుల విషయంలోనూ సందేహాలే. ఏది ఏమైనా ఆనాటి అవకతవకల మీద ధ్వజమెత్తారు. సరికొత్త ఆలోచనపై వెలుగులు విరజిమ్మాడు. అయితే ఈ విధంగా నిరసన తెలియజేయడమనేది కొత్తేమీ కాదు. ఇదే విధంగా పలు పర్యాయాలు ఇంతకు ముందటి ఆలోచనాపరులు ఇటువంటి అంచనా వేయటం జరిగింది. అయితే ఈ కాలంలో భారతదేశంలో ఈ విధంగా చెప్పటం కొత్తగానే కనిపించింది.

మరో విధంగా చూస్తే వేమన ముందుతరం చింతనాపరులకు భిన్నంగా కనిపిస్తాడు. చర్వాకులు, భౌతికవాదులు, ప్రభోదచంద్రోదం, ఆనాటి సనాతనత్వంపై దాడికి ఇంద్రియ భోగలాలసత్వాన్ని వాడుకోవడం జరిగింది. వేమన భౌతిక వాదాన్ని, ఇంద్రియ సుఖాలను కాకుండా ప్రయోజనాన్ని ఆయుధంగా మలుచుకున్నాడు. ప్రయోజనాత్మక దృక్పథంతోనే ఆనాటి చెడుపై పోరాడాడు. ఈ ప్రతిఘటన కూడా బౌద్ధుల విమర్శ వలె మితంగా హుందాగా సాగింది.

వేమన మొగ్గు సంస్కరణవైపే. ఈయన భగవంతుణ్ని కాదనలేదు ఆత్మను కాదనలేదు. ఈయన ప్రార్థనల, విగ్రహాల తీర్థయాత్రల యజ్ఞయాగాదుల నిష్ప్రయోజకత్వాన్ని బహిర్గతం చేయటం జరిగింది. బ్రాహ్మణుల లాభదాయక చర్యలపై కన్నేసి ఎదుర్కోవటం జరిగింది. అందులో పడిపోయిన వేమన బ్రాహ్మణ వాదపు ఆర్థిక పునాదుల్ని గురించి అంతగా పట్టించుకోనలేదు.

వేమన ఏ మేరకు ఆ కాలపు ప్రజలను తన ఆలోచనల ద్వారా ప్రభావితం చేయగలిగాడన్నది తేల్చి చెప్పటం కష్టమే. బుద్ధుని వలె ఈయన ఒక ఉద్యమాన్ని ప్రజలకు అందించలేదు. ఈయన వ్యతిరేకత అంతా దాదాపుగా ఒంటరి పోరాటంగానే సాగింది. ఈయనకు ఎంత ప్రజానురంజకత్వం లభించినా ప్రజల మనోభావాలపై చెరగని ముద్ర వేయలేకపోయాడు. ఈయన ఒంటరి కేకలు సనాతన సంద్రపు ఘోషలో వినిపించకుండా పోయాయి.

(తెలుగు : రావెల సాంబశివరావు)

కమ్యూనిస్టు పార్టీల సమాచారం

ఎం.సి. వెంకటేశ్వర్లు

పార్టు -1


బెలారస్‌లో సామ్రాజ్యవాదుల కుట్రలు ఆపాలి: కెనడా కమ్యూనిస్టు పార్టీ

బెలారస్‌లో ఎన్నికైన లుకషెంకో ప్రభుత్వాన్ని అస్థిరం చేయడానికి అమెరికా, యూరోపియన్ యూనియన్, నాటో దేశాలు ఆ దేశ అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవడాన్ని కెనడా కమ్యూనిస్టు పార్టీ నిరసించింది. కెనడా ప్రభుత్వం జోక్యం చేసుకోరాదని, లుకషెంకో ప్రభుత్వంతో సాధారణ సంబంధాలను కొనసాగించాలని కోరింది. ఆ మేరకు కమ్యూనిస్టు పార్టీ చేసిన ప్రకటన ఇలా ఉంది.

ఆగస్టు 9న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో లుకషెంకో స్పష్టమైన మెజారిటీతో గెలిచాడు. కమ్యూనిస్టు పార్టీతో సహా ప్రగతిశీల పార్టీలన్నీ బలపరిచాయి. ప్రతిపక్ష అభ్యర్థి స్వెత్లానా త్సికనోవస్కయాకు కేవలం 10 ఓట్లు మాత్రమే వచ్చాయి. అయినా తాను గెలిచానని, తనకు అధికారం బదిలీ చేయాలని కోరాడు. ఎన్నిక జరిగిన కొన్ని గంటల్లోనే త్సికనోస్కయా అమెరికా డిప్యూటీ కార్యదర్శిని కలిసి ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహించడానికి కో ఆర్డినేషన్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశాడు.

ఎన్నికలను అంతర్జాతీయ పరిశీలకులు పర్యవేక్షించారు. ఎన్నికలు చట్టబద్ధంగా, ప్రతిష్టాత్మకంగా జరిగాయని ఇండిపెండెంట్ స్టేట్స్ ఆఫ్ కామన్‌వెల్త్ ప్రతినిధి సెర్గి వెబదెవ్ ప్రకటించాడు. ఆర్గనైజేషన్ ఫర్ సెక్యూరిటీ అండ్ కో ఆపరేషన్ ఇన్ యూరప్ (సిఎస్‌సిఇ) ఎన్నికల పరిశీలకునిగా రాలేదు. కొవిడ్-19 వలన రాలేమని ఒకసారి, మమ్ములను ఆహ్వానించలేదని మరొకసారి పరస్పర విరుద్ధ ప్రకటనలు జారీ చేసింది. అంతిమంగా ఆహ్వానం ఆలస్యంగా అందిందని (ఎన్నికల ప్రకటన జూన్‌లో వచ్చింది) తెలిపింది.

అమెరికా, ఇ.యు, కెనడా, బ్రిటన్ దేశాలు ఎన్నికల్లో అక్రమాలు జరిగాయి, త్సికోనోవస్కయా విజయాన్ని తాము గుర్తిస్తున్నామని వెంటనే ప్రకటించాయి. ఎన్నికల అక్రమాలపై వాస్తవికమైన ఆధారాలు లేవు. ఒఎస్ఇసి పరిశీలకులు ఎందుకు వెళ్ళలేదో చెప్పలేదు. లుకషెంకో గత సోవియట్ విధానాలను అమలు జరుపుతున్నాడని, యూరప్‌లో చివరి నియంత అని అసత్య ఆరోపణలను పునరుద్ఘాటించారు.



ఎన్నికల అవకతవకలపై ఒఎస్‌సిఇ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించి తిరిగి ఎన్నికలు నిర్వహించాలని కెనడా విదేశాంగ మంత్రి ఆగస్టు 17న ప్రకటన చేశాడు. త్సికనోవస్కయాకి ఆ విధమైన హామీ కూడా ... డిమాండ్లను ప్రతిబింబించే విధంగా కెనడా లేబర్ కాంగ్రె... హసన్ యూసఫ్ ఒక ప్రకటన చేశాడు. ముందుగానే వే... ప్రకారం సామ్రాజ్యవాద దేశాలు ప్రభుత్వ మార్పు కోసం తీ... ఖండనలు చేస్తున్నాయి.

సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశా... పతనమైన తరువాత నయా ఉదార విధానాలైన ... ప్రపంచీకరణ ఆర్థిక విధానాలను అమలు జరప... కార్యక్రమాలను అమలు జరుపుతున్న ఏకైక పూర్వపు సో... బెలారస్ మాత్రమే. అది సోషలిస్టు దేశం కాదు. ... పరిశ్రమలన్నీ ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయి. సో... సాధించుకున్న ఉత్పత్తి విధానం, సామాజిక సౌకర్యాలను కొ... స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటున్నది ... దేశాల ఒత్తిళ్ళను ఎదిరిస్తున్నది. ఈ విధానాలు ... లుకషెంకోకు మద్దతు ఏర్పడింది.

2004లో బెలారస్ ప్రజాస్వామిక చట్టం చేసినప్పటి... బెలారస్ ప్రభుత్వ వ్యతిరేక సంస్థలకు నిధులిచ్చి రెచ్చ... సౌకర్యాలను రద్దు చేయడం జరుగుతున్నది. దాంతో ... ఎండోమెంట్ ఫర్ డెమొక్రసి సంస్థ (ఎన్ఇడి) అమెరి... ప్రభుత్వ వ్యతిరేక ముఠాలకు నిధులివ్వడాన్ని తీవ్రం చే... 1983లో రీగన్ ప్రభుత్వం స్థాపించింది. గత 30 ... అమెరికా అనుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేయడ... పనిచేస్తున్నది. గత సంవత్సరం ఎన్ఇడి బెలారస్‌లో ... నిధులు మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని లుకషెంకో ...

బలపడటానికి, వాటి మధ్య సమన్వయ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడాన్ని వినియోగించారు.

ఇయు, అమెరికాల ప్రయత్నాలకు లుకషెంకో అడ్డంకిగా ఉన్నాడు. త్సికోవస్కయా వర్గం అనుకూలంగా ఉంది. సంక్షేమ కార్యక్రమాలలో కోత విధించడానికి, భూమిని వ్యాపార సరుకుగా మార్చడానికి, ఆరోగ్యం-గృహ వసతులను ప్రైవేటీకరించడానికి, ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న పరిశ్రమలను ప్రైవేటు సంస్థలకు అమ్మడానికి త్సికోవస్కయా నాయకత్వంలో ప్రతిపక్షం సిద్ధంగా ఉన్నది.

రాంబౌలిట్ ఒప్పందం పేరుతో 1999లో ఇదే విధమైన నయా ఉదార విధానాలను యుగోస్లోవియాలో అమలు జరిపారు. అప్పటి ప్రభుత్వం నిరాకరిస్తే నాటో సైన్యాలు 10 వారాల పాటు యుగోస్లోవియాపై బాంబుల వర్షం కురిపించాయి. దాని చిహ్నాలే 2014లో ఉక్రెయిన్‌లో చోటు చేసుకున్న ఘటనలు. ఉక్రెయిన్‌ను నాటో - ఇయు పరిధిలోకి రాబట్టుకోవడం ద్వారా రష్యాను దిగ్బంధం చేయడానికి సామ్రాజ్యవాద దేశాలు ఫాసిస్టు శక్తులతో కలిసి ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలను ప్రోత్సహించాయి.

అదే విధంగా ప్రధాన స్రవంతిలో మీడియా లుకషెంకోకు మద్దతుగా జరుగుచున్న ప్రదర్శనలను ఉపేక్షించి ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలకు ప్రాధాన్యతనిస్తున్నది. పశ్చిమ దేశాలలోని కొంతమంది వామపక్షవాదులు, కార్మిక నాయకులు అనైతిక, అవకాశ వాదనలు వల్లిస్తున్నారు. అత్యధిక ప్రజామద్దతు లుకషెంకోకు ఉన్నా ప్రభుత్వ వ్యతిరేక ప్రతిపక్ష పార్టీలు లుకషెంకో రాజీనామాకు మధ్యవర్తిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ జోక్యం చేసుకోవాలని కోరుతున్నాయి.

హింసాత్మక ఘటనలను రెచ్చగొట్టి, అంతర్యుద్ధ వాతావరణాన్ని సృష్టించడానికి అమెరికా, ఇయులు జోక్యాన్ని ముమ్మరం జేశాయి. యుగోస్లోవియాలో సామ్రాజ్యవాదులు జోక్యం ఫలితంగా 2 వేల మంది చనిపోగా, 2 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. సామాజిక పారిశ్రామిక మౌలిక వసతులు విచ్ఛిన్నమయ్యాయి. ఉక్రెయిన్‌లో రష్యన్ భాష మాట్లాడే ఉక్రెన్‌లకు వ్యతిరేకంగా హింసాత్మక ఘటనలను రెచ్చగొడుతూ ట్రేడ్ యూనియన్‌లను, వామపక్ష రాజకీయ గ్రూపులను విచ్ఛిన్నం చేయుటకు నాటో - ఇయు దేశాలు పూనుకున్నాయి. ఫాసిస్టు శక్తులకు ఆర్థిక, రాజకీయ, నైతిక సహాయం చేయుటతో పాటు ఆయుధ శిక్షణ కూడా ఇస్తున్నాయి.

మూడు దశాబ్దాలుగా నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా, ప్రస్తుత సామ్రాజ్యవాదుల దురాక్రమణ, జోక్యందారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న బెలారస్ ప్రజలకు, కమ్యూనిస్టు పార్టీకి కెనడా కమ్యూనిస్టు పార్టీ సంఘీభావం ప్రకటిస్తున్నది.

ఒక దేశం అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదన్న అంతర్జాతీయ సూత్రాలను గౌరవించాలని, బెలారస్ అస్థిర రాజకీయ పరిస్థితులు సృష్టిస్తున్న అమెరికా, ఇయులకు మద్దతును ఉపసంహరించాలని, బెలారస్‌తో పూర్తి దౌత్య ఆర్థిక సంబంధాలను పునరుద్ధరించుకోవాలని, ఎన్నికైన ప్రభుత్వంతో సత్సంబంధాలను కొనసాగించాలని కెనడా కమ్యూనిస్టు పార్టీ ఆ దేశ ప్రభుత్వాన్ని కోరుతున్నది.

కమ్యూనిస్టు పార్టీల సమాచారం

వెనుజులా కమ్యూనిస్టు పార్టీకి మద్దతు ప్రకటించిన స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీ

సామ్రాజ్యవాదాన్ని, తిరోగామి సంస్కరణ వాదాన్ని ఎదుర్కోవడానికి ప్రజా విప్లవ ప్రత్యామ్నాయ ఏర్పాటుకు వెనుజులా కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతిస్తున్నట్లు స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. వెనిజులా ప్రభుత్వం 2018లో కమ్యూనిస్టు పార్టీ (పిసివి) పిఎస్‌యుతో చేసుకున్న ఒప్పందానికి కట్టుబడి లేదు. అరువు తెచ్చుకున్న పెట్టుబడిదారీ విధానంపై ఆధారపడుటతో వెనుజులా సంక్షోభంలో కూరుకుపోయింది. దీనికి ప్రత్యామ్నాయంగా విప్లవాత్మక కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడం, రాజకీయ, సైద్ధాంతిక, నిర్మాణ స్వతంత్రతను కాపాడుకొనుటకు వెనుజులా కమ్యూనిస్టు పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీ అభినందించింది.

ప్రభుత్వం, అధికారంలో ఉన్న పిఎస్‌యువి పార్టీ కమ్యూనిస్టు పార్టీపైన, స్వతంత్ర నిర్ణయాలపైన దాడి చేస్తున్నాయి. కాబట్టి కమ్యూనిస్టు పార్టీ, ఇతర ప్రజాస్వామిక శక్తులతో ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేయుట ద్వారా డిసెంబర్ 6న జరిగిన ఎన్నికల్లో పిఎయువితో కలిసి పోటీ చేయరాదని, ఆ పార్టీతో కలిసి ఐక్య సంఘటనలో పాల్గొనరాదని నిర్ణయించింది. వెనుజులా కమ్యూనిస్టు పార్టీ 1931లో ఆవిర్భవించినప్పటి నుండి అనేక ఎదురు దెబ్బలను ఎదుర్కొన్నది. రహస్య, చట్టబద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సోషలిస్టు విప్లవాన్ని ముందుకు తీసుకుపోవడానికి నిర్విరామంగా కార్మికవర్గ పోరాటాలను నిర్వహించింది. 1999లో అధికారానికి వచ్చిన ప్రభుత్వం పెట్టుబడిదారీ విధానాన్ని బద్దలు చేయలేదు. అమెరికా ఇయు దేశాలు స్పెయిన్‌తో సహా దాడులతో సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. పెట్టుబడిదారీ విధాన చట్రాన్ని కదిలించకుండా 20 సంవత్సరాలుగా ఆధారిత - అరువు తెచ్చుకున్న పెట్టుబడిదారీ నమూనాలు అమలు చేయడం సంక్షోభానికి తోడయింది.

వెనుజులా కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర కార్యకలాపాలు నిర్వహించుట సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు ఉపయోగపడుతుందని, జాతీయ, అంతర్జాతీయంగా వచ్చిన ఒత్తిళ్ళు అనివార్యంగా 2006లో సిపిఎస్‌యువితో పిసివి ఐక్యం కావలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అనేక దాడులు ఎదురైనా అవసరమైనప్పుడు తన అసమ్మతిని తెలియజేస్తూనే బహిరంగంగా ప్రభుత్వాన్ని కమ్యూనిస్టు పార్టీ బలపర్చింది. అదే విధంగా పెట్టుబడిదారీ విధానాన్ని అధికమించాలనే ప్రతిపాదనను నిరంతరం ప్రభుత్వం ముందుంచింది. ఇతర రాజకీయ శక్తులను విమర్శలు ఎదురైనా, అభివృద్ధి నిరోధక శక్తుల దాడుల నుండి తనను తాను కాపాడుకుంటూ ప్రభుత్వానికి మద్దతు కొనసాగించింది. వెనుజులా కమ్యూనిస్టు పార్టీ తీసుకున్న స్వయం నిర్ణయాలకు మద్దతునిస్తూ, ఆ దేశ అంతరర్గత వ్యవహారాలలో స్పెయిన్ జోక్యాన్ని ఖండిస్తూ, రాజకీయ స్వయం ప్రతిపత్తిని, సార్వభౌమాధికారాన్ని వెనుజులా కమ్యూనిస్టు పార్టీ కాపాడుకోవాలని కోరుతూ స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది.

ప్రమాదంలో వ్యవసాయ రంగం

బొల్లిముంత సాంబశివరావు (రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రైతు కూలి సంఘం)


రైతు ఆందోళనలను ఏ మాత్రం పట్టించుకోకుండా మోడీ ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించిన మూడు బిల్లులను ఉభయసభల్లో ఆమోదించుకొంది. రాజ్యసభలో ఓటింగ్ జరపకుండా గందరగోళం మధ్య మూజువాణి ఓటుతో ఆమోదం పొందినట్లు తెలిపింది. రాష్ట్రపతి సంతకంతో ఇవి చట్టంగా మారుతాయి.

ఈ బిల్లులు ప్రవేశపెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలు బట్టబయలైనాయి. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని, రైతుల ప్రయోజనాలకే ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పిన మాటలు గారడీయేనని తేటతెల్లమైంది. కార్పొరేట్ సంస్థల, బడా వ్యాపారుల ప్రయోజనాలే ముఖ్యమని, దేశీయత, దేశ ప్రయోజనాలు అంటూ వల్లించే మాటల భూటకత్వం కూడా బట్టబయలైంది.

ప్రభుత్వం పెట్టిన మూడు బిల్లుల ప్రమాదాన్ని ఒక్కొక్కటిగా పరిశీలిద్దాం.

మొదటిది : నిత్యావసర చట్టంలో మార్పులు :

1955లో చేసిన ఈ చట్టం వ్యాపారులుగానీ, కంపెనీలుగాని ఆహారధాన్యాలను, ఇతర వ్యవసాయోత్పత్తులను ఎంత పరిధిలో నిల్వ చేసుకోవచ్చు. వాటి ధరలను ఎలా నిర్ణయించవచ్చు అన్న విషయాలపై అదుపును ప్రభుత్వానికి కల్పించింది. కొత్త బిల్లులో చట్టంలో ఒక సబ్ సెక్షన్ పొందుపరిచారు. అదేమిటంటే అసాధారణ పరిస్థితుల్లో తప్ప, అంటే యుద్ధం, కరువు, ప్రకృతి విలయాల్లో ప్రభుత్వం ధాన్యాలు, పప్పు దినుసులు, బంగాళా దుంపలు, ఉల్లిపాయలు, వంట నూనెలు మొదలగు వాటి సరఫరాను క్రమబద్ధీకరించేందుకు నిల్వ చేయదగిన ఆహార ఉత్పత్తులకు 50శాతం, ధరలు పెరిగితేనూ, ఉద్యానవన పంటలకు నూరుశాతం ధరలు పెరిగితేనే, వాటిని అదుపు చేయడానికి మాత్రమే ప్రభుత్వం పూనుకొంటుంది. ఆ పరిస్థితి లేనప్పుడు ఎటువంటి నియంత్రణ విధించదు.



చట్టంలో చేసిన కొత్త సెక్షన్ ప్రకారం పరిమితి లేకుండా ఎంతైనా నిల్వ చేసుకోవచ్చు. ఇది బడా వ్యాపారులకు, భూస్వాములకు ప్రయోజనకరమైంది. రైతాంగానికి నష్టదాయకమైంది. వ్యాపారులు తక్కువ ధరకు ధాన్యాన్ని ఇతర వస్తువులను కొని నిల్వ చేసుకోవచ్చు. ధర పెరిగాక వీరికి [illegible] అవసరం ఉండదు. చిన్న రైతులు పంట చేతికి రాగానే అమ్ముకోక తప్పదు. వేసి చూద్దామన్నా సిండికేట్ వ్యాపారులు ధర పెరగనివ్వరు.

వ్యవసాయోత్పత్తుల నిల్వలపై, ధరలపై [illegible] తొలగించటమంటే, బడా వ్యాపారులు అధిక నిల్వలు వేసి కృత్రిమ కొరత సృష్టించి వారి ఇష్టానుసారం ధరలు పెంచుకోవటానికి అవకాశం ఇవ్వటమే. నిత్యావసర చట్టంలో మార్పులు చేయకముందే ఉల్లిపాయల ధర విషయంలో చాలాసార్లు ఇలాగే జరిగింది.

భారతదేశంలో 20కోట్లకు పైగా ఒంటిపూట పస్తులుంటున్నారు. చట్టంలో చేసిన మార్పులు వారిని మరింత కష్టాలు [illegible] 1961లో 73.4 కిలోల తలసరి వార్షిక బియ్యం లభ్యత అంటే 2019లో 69.1 కిలోలకు తగ్గిందని కేంద్ర వ్యవసాయ శాఖ నివేదిక వెల్లడించింది. 1956లో పప్పుధాన్యాల సగటు లభ్యత 25.7 కిలోలు ఉండగా 2019 నాటికి 17.5 కిలోలు పడిపోయింది. కోటి టన్నుల [illegible] దిగుమతికి ప్రతి సంవత్సరం 70వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం ఖర్చు చేస్తున్నాం. 1965 నుంచి 2019 వరకు ఒక మనిషి తీసుకునే ఆహార ధాన్యాల పెరుగుదల 26 గ్రాములు మాత్రమే. 1965[illegible] ప్రజ రోజుకి 14 గ్రాములు వీటిని తక్కువ తీసుకుంటున్నారు. [illegible]

సక్రమంగా రాకపోయినా, కరవు పరిస్థితి ఏర్పడినా 20కోట్లమంది ప్రజలు ఆకలి కష్టాల్లోకి నెట్టబడతారు.

రెండవది : స్వేచ్ఛా వాణిజ్య చట్టం :

ఈ చట్టం దేశంలో ప్రస్తుతం ఉన్న వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళు, అమ్మకాలను పూర్తిగా ధ్వంసం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా లైసెన్సు పొందిన వ్యక్తులకుగాని, కమీషన్ ఏజెంట్లకు గాని విక్రయించేవారు కొనుగోలు ధరలో ఒకశాతం

ఇప్పటికే కొన్నిచోట్ల ఉన్న కాంట్రాక్టు సేద్యం ఒప్పందాలను కంపెనీలు ఉల్లంఘించాయి. దాని వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు. చట్టం అమల్లోకి వస్తే కార్పొరేట్ సంస్థల హస్తాల్లో రైతులు బంధించబడతారు. అంతిమంగా కొత్తగా చేసిన వ్యవసాయ చట్టాలు, రైతులను భూముల నుండి గెంటివేసి, కార్పొరేట్ సంస్థలకు, కాంట్రాక్టు సేద్యానికి అప్పగించటం జరుగుతుంది. రైతులు ఆ సంస్థల వద్ద కూలీలుగా, పట్టణాల్లో అపార్ట్‌మెంట్ల వద్ద వాచ్‌మెన్‌లుగా అతి తక్కువ వేతనాలతో దుర్భరమైన జీవితాల వైపుకు నెట్టబడతారు.

రుసుం వ్యాపారులు యార్డులకు చెల్లించేవారు. దేశవ్యాప్తంగా 2477 ప్రధాన మార్కెట్ యార్డులు, 4843 అనుబంధ మార్కెట్ యార్డులు ఉన్నాయి. వీటి ప్రధాన ఉద్దేశం బడా వ్యాపారుల నుండి రైతాంగాన్ని రక్షించటమే. అంతేకాకుండా ఆహారధాన్యాల సేకరణకు ప్రభుత్వ కేంద్రాలుగా కూడా ఉన్నాయి.

కొత్తచట్టం ద్వారా దేశంలో ఎక్కడైనా రైతులు స్వేచ్ఛగా తమ ఇష్టమైన ధరలకు పంటలు అమ్ముకోవచ్చని, మార్కెట్ యార్డుల్లో రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఇది రైతాంగానికి ఎంతో ప్రయోజనమైందని మోడీ ప్రభుత్వం చెప్పటం రైతాంగాన్ని మోసగించటమే. దేశంలో 80శాతం పైగా చిన్న రైతులు ఉన్నారు. వారు సుదీర్ఘ ప్రాంతాలకు పంటలు తీసుకెళ్లి అమ్ముకోలేరు. అందుకు అయ్యే రవాణా చార్జీలు భరించలేరు. ఒకవేళ తీసుకెళ్లి నా ఎక్కువ ధర వస్తుందనే నమ్మకం లేదు. సిండికేట్ వ్యాపారులు ఇవ్వరు. మార్కెట్ యార్డుల్లో రుసుం చెల్లించకపోవడం వలన వాటికి ఆదాయం లేక మూతపడతాయి. ఫలితంగా బడా వ్యాపారులు తమ ఇష్టానుసారం పంటలను కొనుగోలు చేసి రైతులను, వినియోగదారులను దారుణంగా దోచుకొంటారు.

స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధరలు ప్రకటన విరమించుకొనే అవకాశం ఉంది. మద్దతు ధరలు ప్రకటించినా, ఆ ధరలకు వ్యాపారులు కొనటంలేదు. రాష్ట్రంలో మొక్కజొన్న, జొన్న పంటలను మద్దతు వారికన్నా చాలా తక్కువగా కొంటున్నారు. అయినా ప్రభుత్వం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. స్వేచ్ఛా వాణిజ్యం ద్వారా బడా వ్యాపారులు పంటలు ధరలను మరింతగా తగ్గించినా వారిపై ఎటువంటి చర్యలు ఉండవు.

మూడో బిల్లు : కాంట్రాక్టు సేద్యం చట్టబద్ధం :

పంటలకు ముందే వాటి ధరలపై ఒప్పందం చట్టబద్ధంగా ఉంటుందని, దానిద్వారా ఏ పంటకు ఎంత ధర వస్తుందో ముందే రైతులకు తెలుస్తుందని, అప్పుడు రైతు ఏ పంట వేయాలో నిర్ణయించుకొని లాభపడవచ్చని చట్టంగా మారనున్న బిల్లులో పేర్కొన్నారు. కాంట్రాక్టు సేద్యం దేశంలో ఇప్పటికే అక్కడక్కడా అమలు జరుగుతుంది. దీనిపై అనేక న్యాయపరమైన విమర్శలు వెల్లువలా వచ్చాయి. అయినా ఇదే రైతులకు అత్యుత్తమైందని ప్రభుత్వం చెప్పటం ఆశ్చర్యం.

ఈ ఒప్పందం వలన భవిష్యత్తులో పంటల ధరలు తగ్గే ప్రమాదం ఏర్పడుతుంది. సాగు స్పాన్సర్ చేసే కంపెనీలు తమ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయిస్తాయి. తమ లాభాలను దృష్టిలో పెట్టుకొని కంపెనీలు కొన్ని తరహా పంటలే వేయాలని రైతులపై ఒత్తిడి చేస్తాయి. దేశ ప్రజలు యొక్క ఆహార అవసరాలు వాళ్ళు పట్టించుకోరు. దీని వలన ఆహార భద్రతకు ప్రమాదమౌతుంది. రైతులు, కంపెనీల మధ్య కుదిరే ఒప్పందాలు సమానంగా ఉండవు. కంపెనీలు ఆర్థికంగా బలంగలవి. ఇద్దరి మధ్య వివాదం వస్తే రైతులు అత్యంత అన్యాయానికి గురౌతారు. భూమిని నిజంగా దున్ని సాగు చేస్తున్న చిన్న రైతులు, కౌలు రైతులు భూమినుండి గెంటి వేయబడతారు. మార్పు చేసిన చట్టంలో వ్యవసాయ కూలీల గురించి, వారి వేతనాల గురించి, హక్కుల గురించి చెప్పనే లేదు.

ఇప్పటికే కొన్నిచోట్ల ఉన్న కాంట్రాక్టు సేద్యం ఒప్పందాలను కంపెనీలు ఉల్లంఘించాయి. దాని వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు. చట్టం అమల్లోకి వస్తే కార్పొరేట్ సంస్థల హస్తాల్లో రైతులు బంధించబడతారు. అంతిమంగా కొత్తగా చేసిన వ్యవసాయ చట్టాలు, రైతులను భూముల నుండి గెంటివేసి, కార్పొరేట్ సంస్థలకు, కాంట్రాక్టు సేద్యానికి అప్పగించటం జరుగుతుంది. రైతులు ఆ సంస్థల వద్ద కూలీలుగా, పట్టణాల్లో అపార్ట్‌మెంట్ల వద్ద వాచ్‌మెన్‌లుగా అతి తక్కువ వేతనాలతో దుర్భరమైన జీవితాల వైపుకు నెట్టబడతారు.

రైతాంగానికి నష్టదాయకమైన వ్యవసాయరంగ మూడు బిల్లులను రాష్ట్రపతి ఆమోదించరాదని యావన్మంది రైతులు ఉద్యమించాలి.

ట్రేడ్ యూనియన్ రంగంలో విప్లవకరమూ, సంస్కరణవా[illegible]!

వెలుగూరి రాధాకృష్ణమూర్తి (ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్)

మనందరం గమనిస్తున్నట్లుగానే కార్మిక ఉద్యమం తనంతతానుగా సహజ సిద్ధంగా అభివృద్ధి చెందింది. తమ జీవితాలను మెరుగు పరచుకునేందుకు కార్మికులు తమంతట తాము సంఘటితం కావటం ద్వారా కార్మిక ఉద్యమం అభివృద్ధి గావించింది. కట్టు బానిస స్థాయి నుండి విముక్తి పొందేందుకు కార్మికులు ఎంచుకున్న మార్గం సంఘటితం కావటం, పోరాటాలు నిర్వహించడం! ఈ క్రమంలోనే కార్మిక ఉద్యమ ఆవిర్భావం, అభివృద్ధి జరిగాయి. కనుక సహజంగానే కార్మికులు తక్షణ సమస్యలపై పోరాటాలు నిర్వహించడం కార్మిక సంఘాల కర్తవ్యంగా ఉంటుంది. మెరుగైన వేతనాలు, పని పరిస్థితులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం, పని ప్రదేశంలో రక్షణ తదితర డిమాండ్లపై కార్మిక సంఘాలు నిరంతరం కృషి చేస్తూనే ఉంటాయి. లేదంటే కార్మికులు కార్మిక సంఘాలలో సభ్యులుగా చేరరు కదా! కార్మిక సంఘాల కార్యాచరణ సరిగ్గా ఇక్కడ నుండే ప్రారంభమవుతుంది. ఈ డిమాండ్లపై జరిగే పోరాటాల క్రమంలో వర్గ చైతన్యం చిగురించడం, వర్గ సంఘాల నిర్మాణాన్ని సంఘటితం గావించుకోవటం ప్రారంభమవుతుంది. అందువల్ల రోజువారీగా నిర్వహించుకునే కార్యకలాపాలను తక్కువ చేసి చూడరాదు. ప్రతి రోజూ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాల్సిందే. పెట్టుబడిదారీ వ్యవస్థలో రోజువారీగా జరిగే ట్రేడ్ యూనియన్ కార్యక్రమాలు తప్పనిసరి. వీటిని తక్కువ చేసి చూసినా, లేదా నిరక్ష్యంగా భావించినా ఖచ్చితంగా అది తప్పు.

కార్మిక సంఘాలు సాధిస్తున్న మెరుగుదల ఆహ్వానించదగిందే. కాని ఆ మెరుగుదలే అంతిమం కాదు. తమ పోరాటాల ద్వారా ఎంత గొప్ప ఫలితాలు సాధించుకున్నప్పటికీ, పెట్టుబడిదారీ విధానం కొనసాగినంత కాలం శ్రమదోపిడి కొనసాగుతూనే ఉంటుంది. కార్మికవర్గం ఈ విషయాన్ని బాగా అర్థం చేసుకోవాలి. అర్థమయ్యేట్లు భోధన జరగాల్సి ఉంటుంది. రోజువారీ పోరాటాలు చేస్తూనే, కార్మిక సంఘాలు ఇంకా ఏమిచేయాలి? ఏ లక్ష్యం కోసం పనిచేయాలి? కార్మిక సంఘాల అంతిమ లక్ష్యం ఏమిటి? కార్మిక సంఘాలలో పనిచేస్తున్న నాయకులు ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతకాలి. ఇక్కడ మార్క్సు మహాశయుడు చెప్పిన మాటలు గుర్తుచేసుకోవాలి. వేతన వ్యవస్థలో మెరుగుదల సాధించుకునే రోజు వారీ పోరాటాలకే కార్మికవర్గం పరిమితం కారాదు అని మార్క్స్ బోధించారు. అసలు మూల కారణం వదిలిపెట్టి పైపై ఫలితాల కోసమే పోరాడుతున్నారన్న విషయాన్ని కార్మికవర్గం గ్రహించాలని మార్క్సు హెచ్చరించారు. మెరుగైన వేతనం కోసం పోరాడుతూనే "వేతన వ్యవస్థ రద్దు" అనే విప్లవకర నినాదాన్ని ముందుకు తీసుకుపోవాలని మార్క్సు కార్మికవర్గానికి హితవు పలికారు.

కార్మికవర్గ పోరాటాల అంతిమ లక్ష్యం సోషలిజమేనని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు దృఢ విశ్వాసంతో పనిచేయాలన్నారు. కార్మికులు సంఘటితం కావడం, రోజువారీ డిమాండ్స్‌పై ఉద్యమాలు నిర్వహించడం లాంటివి అంతిమ లక్ష్య సాధనలో మొదటి అడుగు మాత్రమే అని మార్క్సు భావించారు.

కార్మికుల పని పరిస్థితుల్లో మెరుగుదల, రాజకీయ సామాజిక జీవితంలో సంస్కరణలు అవసరమే కాదు ముఖ్యమైనది కూడా! తమ జీవన పరిస్థితుల్లో మార్పు తీసుకునివచ్చే సంస్కరణలు [illegible] కార్మికుల పోరాటాల స్థితి గతుల్లోనూ ఆ సంస్కరణల [illegible] విప్లవ లక్ష్యానికి చేరుకునే పోరాటాల్లోకి మరింత మం[illegible] అవకాశాలు మెరుగుపడవచ్చు. కానీ సంస్కరణలే సర్వ[illegible] గానీ సోషలిజం అనే అంతిమ లక్ష్యాన్ని మరిచిపోవట[illegible] పోరాటాలను అపహాస్యం చేయటమే కాదు నిరర్థకం [illegible] అవుతుంది.

సామాజిక వ్యవస్థను సమూలంగా మార్చకుండ[illegible] రేపు మరికొన్ని చిన్న చిన్న రాయితీలు సాధించు[illegible] కార్మిక వర్గ ఉద్యమాన్ని దిగజార్చటమే అవుతుంది. [illegible] దృమంలో సంస్కరణ వాదం తప్ప మరొకటి కాదు. [illegible] సంఘాలు "సోషలిజం పాఠశాలలు కాజాలవు. [illegible] దృమం అంటే ఏమిటి? తక్షణ పాక్షిక డిమాం[illegible] పోరాటాలను సామాజిక మార్పు, సోషలిజం అనే అం[illegible] జరిగే పోరాటాలతో సమన్వయం గావించటమే [illegible] దృమ విధానంగా ఉంటుంది. ఆర్థిక ప్రయోజన[illegible] పోరాటాలను సోషలిజం అనే ప్రత్యామ్నాయ వ్య[illegible] పోరాటాలతో మమేకం గావించాలి. ఆ విధమైన సమ[illegible] కార్మికవర్గ విమోచన కోసం జరిగే పోరాటాలకు [illegible] బూర్జువ వర్గం చేతిలో పావులా ఉపయోగపడటం త[illegible]

సాధారణంగా కార్మిక ఉద్యమాలు ఆర్థిక డిమ[illegible] కావటమనే జబ్బు నేటి కార్మిక సంఘాల పనిలో స్ప[illegible] దీన్నే "సంస్కరణవాద ట్రేడ్ యూనియనిజం" అని సా[illegible] పిలుస్తుంటారు. ఆచరణలో, అధికారాన్ని హస్తగత [illegible] బానిసత్వాన్ని నిర్మూలించాలన్న కార్మికవర్గం అసలు [illegible] ట్రేడ్ యూనియనిజం మెరుగుపరుస్తుంది. కార్మిక హ[illegible] భత్యం, మెరుగైన వేతనాలు లాంటి తక్షణ డిమా[illegible] పరిమితం కావటం చాలదు.

పేద ప్రజలపై భారాలు మోపి వారి జీవితాలను దు[illegible] విధానాలపై పోరాడాలి. అభివృద్ధి పేరుతో కార్పొరే[illegible] కార్మికుల్ని కట్టుబానిసల్ని గావించే ప్రభుత్వాల విధాన[illegible]

ఉండాలి. ఈ విధానాన్ని అవలంభిస్తున్న పాలకవర్గాలను ఎండగట్టాలి. వర్గ ప్రయోజనాలు, వర్గ శక్తుల పొందికలు, ఏఏ రాజకీయ పార్టీలు ఏ వర్గ ప్రయోజనాలకోసం పాటుపడుతున్నదీ ఎప్పటికప్పుడు కార్మిక వర్గానికి వివరిస్తూ ఉండాలి. అటువంటి విధానాలపై కార్మిక సంఘాలు ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తే విశాల ప్రజానీకం సంఘీభావాన్ని సాధించవచ్చు. తద్వారా కొంతమేరకు వెనుకడుగు వేసేలా పాలక వర్గాల మెడలు వంచటం సాధ్యం కాగలదు. అప్పుడు మాత్రమే పోరాటాలు రాజకీయ స్వభావాన్ని సంతరించుకొని, కార్మికుల వర్గ చైతన్యాన్ని పెంపొందించడం సాధ్యమవుతుంది. ఆ విధంగా సామాజికాభివృద్ధిలో కార్మికవర్గం

> **పెట్టుబడిదారీ వర్గ ప్రభుత్వాల దయా దాక్షిణ్యాల మీద ఆధారపడే కంటే తన విప్లవకరశక్తి, పోరాట పటిమ, సమష్టి కార్యాచరణపై కార్మికవర్గం గాఢమైన విశ్వాసాన్ని పెంచుకోవాలి. బలమైన వర్గం బలీయమైన శక్తితో మాత్రమే అది సాధ్యమవుతుందన్న మార్క్స్ మాటలను గుర్తుంచుకోవాలి.**

నాయకత్వ పాత్ర పోషించగల్గుతుంది. కార్మిక సంఘాల కార్యకలాపాలకు రోజువారీ డిమాండ్స్‌కు మాత్రమే పరిమితం చేయటం, రాజకీయ డిమాండ్స్‌పై నిర్లక్ష్యంగా వ్యవహరించటమనేది కార్మిక సంఘాలు తక్షణమే సరిదిద్దుకోవలసిన ఒక సర్వసాధారణ తప్పిదం.

కొన్ని కార్మిక సంఘాలు ఒకానొక ఆర్థిక పోరాటాల సందర్భంలో తీవ్రమైన మిలిటెంట్ పోరాటాలను కూడా ప్రారంభిస్తాయి. కాని వర్గ దృక్పథం మాత్రం నిర్లక్ష్యానికి గురై మరుగున పెట్టబడుతుంది. దీన్నే కార్మికుల రాజకీయం అంటూ ట్రేడ్ యూనియన్ భాష్యం చెప్పే యత్నం చేస్తుంటారు. ఇది ఆర్థికవాద సిండికలిజం ప్రత్యేకమైన బ్రాండ్. "సోషలిజం వైపు ఒక్కో అడుగు", "సోషలిస్టు తరహా సమాజం", "జనతా పెట్టుబడిదారీ విధానం", ఇంకో అడుగు ముందుకు వేసి "రామరాజ్యం" లాంటి భావనలు రూపుదిద్దుకునేందుకు సంస్కరణ వాద ట్రేడ్ యూనియనిజం అవకాశం కల్పిస్తుంది. కార్మికవర్గాన్ని తప్పుదారి పట్టించేందుకు పెట్టుబడిదారీ వర్గం ఇటువంటి భావనలను ప్రచారం చేస్తూంటుంది. సంస్కరణవాద ట్రేడ్ యూనియనిజం లక్షణాలు ఏమిటి? కోర్టు లిటిగేషన్లు, వివాదాలను ట్రిబ్యునల్స్‌కు, న్యాయస్థానాలకు నివేదించడం లాంటి లీగల్ కార్యకలాపాలపై ఎక్కువగా దృష్టి పెట్టడం, ఆధారపడటం ఒక లక్షణం. ట్రేడ్ యూనియనిస్టుగా కంటే గొప్ప న్యాయవాదిలాగా వ్యవహరించడం సంస్కరణవాద ట్రేడ్ యూనియనిస్టు లక్షణాలలో ప్రధానమైనది. కొన్ని సందర్భాలలో కార్మికుల బలహీనత, నిస్సహాయతలను ఆధారం చేసుకొని వారిపై ఆధారపడి బ్రతుకుదెరువు సాగించే ట్రేడ్ యూనియనిస్టులు తలెత్తేందుకు దోహదం చేస్తుంది.

వివాదాలను కోర్టులు లిటిగేషన్లు, ట్రిబ్యునళ్ళకు నివేదించే ప్రక్రియ కొన్ని సందర్భాలలో తప్పనిసరి అవుతుంది. ఉద్యమ కొనసాగింపులో భాగంగా ఇటువంటి ప్రక్రియలు కొన్ని ప్రత్యేక సందర్భాలలో ప్రయోజనకారిగానే ఉంటాయి. న్యాయస్థానాలు చారిత్రాత్మక తీర్పులు ఇచ్చిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. కాని కార్మికవర్గ ఉద్యమాలకు, కార్యాచరణకు ప్రత్యామ్నాయంగా కోర్టు పక్షులుగా వ్యవహరించటం, అదే ప్రధాన కార్యాచరణగా కార్మిక సంఘాలు వ్యవహరిస్తే మాత్రం వర్గ చైతన్యాన్ని మొద్దుబారేట్లు చేయటమే కాగలదు. బూర్జువా వర్గ న్యాయ ప్రక్రియ పై విశ్వాసం కల్గించే ప్రయత్నం చేయటమే ఇది. చివరికి కార్మికుల్ని తీవ్ర నిరాశ, నిస్పృహల్లోకి నెట్టివేయటమే జరుగుతుంది.

పాలక పార్టీల ప్రాపకంతో టి.యులు

ఇంకోరకం కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు. పాలక పార్టీలతో మమేకమై అధికార వేదికలలో చోటు సంపాదించుకోవడం వీరి లక్ష్యం. వ్యక్తులుగా పరిష్కరించుకోజాలని సమస్యలను పాలకపార్టీ ప్రాపకంతో సాధించుకోగలమని వీరి ఆశ! ఈ విధానంలో పెట్టుబడిదార్లు, ప్రభుత్వం కూడా ధర్మం చేసే వారు గానూ, కార్మికులేమో ధర్మం తీసుకునే వారుగా ఉంటారు. మంత్రులు పాలక పార్టీలతో కలసి ఉండటం వల్ల కార్మికుల ప్రయోజనాలు నెరవేరగలవని ఈ తరహా ట్రేడ్ యూనియనిస్టులు విశ్వసిస్తుంటారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుబంధాన్ని మార్చుకుంటున్న కార్మిక సంఘాల ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. ఈ తరహా ట్రేడ్ యూనియనిజం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని ఆచరణలో రుజువైన వాస్తవం.

కార్మిక ఉద్యమంలో స్వచ్ఛత

పెట్టుబడిదారీ వర్గ ప్రభుత్వాల దయా దాక్షిణ్యాల మీద ఆధారపడే కంటే తన విప్లవకరశక్తి, పోరాట పటిమ, సమష్టి కార్యాచరణపై కార్మికవర్గం గాఢమైన విశ్వాసాన్ని పెంచుకోవాలి. బలమైన వర్గం బలీయమైన శక్తితో మాత్రమే అది సాధ్యమవుతుందన్న మార్క్స్ మాటలను గుర్తుంచుకోవాలి. ప్రస్తుతం కొందరు " "స్వచ్ఛమైన" కార్మిక ఉద్యమ గురించి కూడా మాట్లాడుతుంటారు. కార్మిక ఉద్యమం అన్ని రాజకీయ పార్టీలకూ దూరంగా ఉండాలనేదే వీరి భావన. ఈ భావన చాలా పెద్ద ఎత్తున ప్రచారం గావించబడి వేగంగా అభివృద్ధి అయింది. ఒక్కో కార్మిక సంఘం ఒక్కొక్క రాజకీయ పార్టీకి అనుబంధించబడి, కార్మిక సంఘాల మధ్య చీలికలు ఏర్పడటం, కార్మిక ఉద్యమాలు తీవ్రంగా బలహీన పడటం తదితర కారణాల వల్ల ఈ వాదన బలంగా పాతుకుపోయాయి. కార్మికుల మధ్య ఏర్పడిన ఈ చీలికలనే "స్వచ్ఛమైన కార్మిక ఉద్యమ" నేతలు, పెట్టుబడిదారీ వర్గం తమ ప్రయోజనాలకు అనుకూలంగా

వినియోగించుకుంటున్నారు. రాజకీయాలు, రాజకీయ నాయకులకు దూరంగా ఉండాలని ఈ తరహా శక్తులు కార్మికులకు సలహానిస్తుంటాయి. ఆ రాజకీయ బంధాల నుండి .బయటపడి "ఇండిపెండెంట్"గా వ్యవహరించే కార్మిక సంఘాలలోకి వెళ్ళాలని కార్మికులకు బోధిస్తుంటారు. ఆ విధంగా కేంద్ర కార్మిక సంఘాలకు, వారి రాజకీయ పార్టీలకు కార్మికుల్ని దూరంగా పెట్టే ప్రయత్నాలు చేస్తుంటారు. వర్గ చైతన్యానికి వర్గ పోరాటాలకు దూరంగా ఉంచి కార్మికుల పోరాటాలను ఆర్థిక ప్రయోజనాలకు పరిమితం గావించేందుకు తీవ్ర ప్రయత్నం జరుగుతూంటుంది. సమరశీల కార్యాచరణ లోపించటం, సరి అయిన సమయంలో కార్మికుల మానసిక స్థితిని అంచనా వేయలేకపోవడం లాంటి బలహీనతలు ఇందుకు దోహదం చేస్తుంటాయి. కార్మికుల సహజ బలహీనతలు, స్వల్ప స్వార్థ ప్రయోజనాలను ఆసరా చేసుకొని వాగాడంబరంతో కొందరు ట్రేడ్ యూనియనిస్టులు వర్గ చైతన్యాన్ని నిర్వీర్యపరుస్తుంటారు. కార్మికులకు కావాల్సింది వాగాడంబరులు గాక సమర్థులైన ఆందోళనకారులు, శక్తివంతమైన ప్రచారకులు మాత్రమే.

కార్మిక సంఘాల "తటస్థత, 3 విధాలుగా చెప్పబడుతుంది

1. అన్ని రాజకీయాలకు దూరంగా ఉండటం, పోరాటాలను అధిక ప్రయోజనాలకు పరిమితం గావించడం.

2. అన్ని రాజకీయ పార్టీలకు కార్మికుల్ని దూరంగా ఉంచడం, నిజానికి ఇది ప్రత్యేరించి వామపక్ష పార్టీలపై కార్మికులలో వ్యతిరేకతను రేకెత్తించడంగా ఉంటుంది.

3. గట్టిగా నిలదీస్తే అప్పుడప్పుడు కార్మికుల రాజకీయాలు, ఆశాజనక కార్యక్రమం గురించి అస్పష్టంగా మాట్లాడుతూ ఉండటం.

ట్రేడ్ యూనియన్ 'తటస్థత అనేది దాని సారంలో అది బూర్జువా వర్గ భావన అని అర్థం చేసుకోవాలి. కార్మికవర్గాన్ని వర్గ పోరాటాల నుండి దూరంగా నెట్టివేయటం ద్వారా బూర్జువా వర్గ ప్రయోజనాలకు అది బాసటగా ఉంటుంది.

ట్రేడ్ యూనియన్ తటస్థత !

కార్మిక సంఘాలు స్వతంత్రంగా వ్యవహరించాల్సిందే. రాజకీయ పార్టీల ఆదేశాలకు లోపడి పనిచేయాల్సిన అవసరం లేని మాట కూడా సరి అయినదే. దానర్థం రాజకీయాలన్నిటి నుండి మరీ ముఖ్యంగా కార్మిక సంఘాల గమ్యం ఏమిటో తెలియజెప్పి రాజకీయంగా ప్రభావితం చేస్తూ మార్గదర్శకం గావించే వామపక్ష పార్టీల నుండి కూడా స్వతంత్రంగా వ్యవహరించడం సాధ్యం కాదు. కార్మిక సంఘాలు ప్రజాస్వామిక పద్ధతిలో నిర్ణయాలు గావిస్తూ స్వతంత్రతను పాటిస్తుండాలి. పెట్టుబడిదారీ వర్గ దోపిడికి వ్యతిరేకంగా జరిగే పోరాటాల నుండి "స్వతంత్రం"ను మనం అంగీకరించజాలం. సోషలిస్టు విప్లవ మార్గం నుండి కార్మిక సంఘాలు "స్వతంత్రం"గా వ్యవహరించడాన్ని మనం కోరుకోవడం లేదు. ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఈ తరహా అరాచక, సంస్కరణవాద, సిండికలిస్టు ధోరణులను విప్లవకర కార్మిక సంఘాల నాయకులు తిప్పికొట్టాలి.

పై ధోరణులు గాక కార్మిక ఉద్యమంలో బియంఎస్ సంఘాలు లాంటి మరికొన్ని పెడ ధోరణులు తలెత్తాయి. మతం, కులం, జాతీయత పేర్లతో సంప్రదాయక భావజాలం కార్మిక రంగంలో అభివృద్ధి చెందుతుంది పెట్టుబడిదారీ వర్గ దోపిడిని కాపాడటమే లక్ష్యంగా ఈ శక్తులు పనిచేస్తున్నాయి. ఈ తరహా ట్రేడ్ యూనియనిజం ప్రత్యేకించి భారతదేశంలో కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం గావిస్తుంది.

మరొకవైపు ట్రేడ్ యూనియన్లలో దుందుడుకు వాదం, బాలారిష్ట వామపక్షవాదం, మైనార్టీ గ్రూప్ మిలిటెంట్ కార్యాచరణ లాంటి ధోరణులు కూడా ఉన్నాయి. ఈ ధోరణులన్నింటినీ ఎండగడుతూ నిరక్షైన పోరాటం నిర్వహిస్తూనే ఉండాలి. వాటివల్ల వర్గ పోరాటాలకు ఒనగూడే నష్టాలను వివరిస్తూ ఐక్య పోరాటాలకు గల అవకాశాలను రక్షించుకుంటూ విప్లవకర కార్మిక ఉద్యమమే అంతిమ లక్ష్యంగా ఉండాలి. అవకాశవాద, సంస్కరణవాద, పిడివాద వైఖరులతో పాటు మిలిటెంట్ ధోరణులను సైతం అనేక సందర్భాలలో పెట్టుబడిదారీ వర్గం అన్ని విధాల ప్రోత్సాహిస్తూ ఉంటుంది. కాకపోతే కొన్ని సందర్భాలలో బహిరంగంగానూ, మరికొన్ని సందర్భాలలో పరోక్షంగానూ ఈ సహకారం లభిస్తూ ఉంటుంది. కార్మిక రంగంలో తలెత్తుతున్న ఈ పెడధోరణులపై జరిగే పోరాటాన్ని విశాల కార్మికవర్గ ఐక్యత సాధనకోసం జరిగే ప్రయత్నాలతో సమన్వయం గావిస్తుండాలి. ఒక ధోరణిగా సంస్కరణ వాదంపై రాజకీయంగానూ, సైద్ధాంతికంగానూ పోరాడాలి. అలా చేస్తూనే కార్మికులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపై సంస్కరణవాద కార్మిక సంఘాలతో కలసి ఐక్య కార్యాచరణ కొనసాగిస్తూనే ఉండాలి.

తద్వారా ఆ సంఘాలతో సమీకృతులై వున్న కార్మికులు "సంస్కరణవాద" కార్మిక సంఘాలకు గల పరిమితులు, పొరపాట్లు తమ అనుభవంతో తెలుసుకోగల్గుతారు. విప్లవ కార్మిక సంఘాల తీరును హర్షించటానికి, ఆకర్షితులు కావటానికి సాధ్యపడుతుంది విప్లవ కార్యాచరణపై ఆ కార్మికులలో సానుకూల అభిప్రాయం ఏర్పడేందుకు తగిన సమయం, సహనం అవసరం, ఆ కార్మికులతో దుందుడుకుగా వ్యవహరించటం లేదా తలబిరుసు వైఖరి ప్రదర్శించటం సరైన వైఖరి కాదు. సంస్కరణవాద సంఘాల నాయకులలాగే వారి సంఘాలలోని కార్మికులకు కూడా అదేవిధమైన ఆలోచనా ధోరణులు ఉంటాయని గందరగోళ పడాల్సిన అవసరంలేదు. ఆ కార్మిక విభాగాల పట్ల సౌహార్దత, వారి నాయకుల పట్ల స్నేహభావంతో ఉండి ఐక్య కార్యాచరణకు మార్గం సుగమం చేస్తూనే ఉండాలి. ఇందుకుగాను ఓర్పు, సహనం బాగా అవసరమైన లక్షణాలు! ఐక్య కార్యాచరణ, సరైన ఎత్తుగడలు కార్మికవర్గ అవగాహన స్థాయిని పెంచగలవు. తద్వారా విప్లవకర కార్మిక ఉద్యమం సత్ఫలితాలను పొందగల్గుతుంది.

భారతదేశంలో నూతన పరిస్థితి తలెత్తుతుంది. వర్గ పోరాటం పదునెక్కుతుంది. దీనితో విధాన పరమైన సమస్యలు, రాజకీయ సమస్యలు ముందుకు వస్తున్నాయి. కార్మికుల తక్షణ ప్రయోజనాల కోసం జరిగే పోరాటాలను కార్మికవర్గ అంతిమ రాజకీయ లక్ష్యం కోసం జరిగే పోరాటాలతో మమేకం గావించాల్సిన సమయం ఆసన్నమైంది


సెల్ : 9505680 20

నూరేళ్ళ భారత కార్మికోద్యమం - వర్తమాన స్థితిగతులు

చలసాని వెంకట రామారావు (ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు)

ఇంగ్లండులో ప్రారంభమైన పారిశ్రామిక విప్లవం ప్రపంచగతిని మార్చివేసింది. ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపారం పేరుతో భారతదేశం లోకి ప్రవేశించి మన భూభాగాలను ఆక్రమించింది. బ్రిటిష్‌వారు దేశంలో అంతః కలహాలను రెచ్చగొట్టారు. ఇంగ్లండులో తయారైన మిల్లు వస్త్రాలు, వస్తువులను మనదేశం తీసుకువచ్చి దేశీయ నూలు, వస్త్ర పరిశ్రమలను ధ్వంసం చేశారు. అప్పటివరకు ఎగుమతుల దేశంగా ఉన్న భారతదేశాన్ని దిగుమతుల దేశంగా దిగజార్చారు. మన దేశీయ సరుకుల ఉత్పత్తిపై నిషేధం విధించారు. వివక్షాపూరిత సుంకాలతో ఉక్కు పరిశ్రమపై దాడి చేశారు. దీనితో దేశీయ చేతి వృత్తులు దెబ్బతిన్నాయి. ఉపాధి కోల్పోయి నిరుద్యోగం పెరిగి పోయింది. ఈ స్థితిలో 1825-1900 సంవత్సరాల మధ్య కాలంలో భారతదేశం కరువు కోరల్లో చిక్కుకుని 2 కోట్ల మంది ప్రజలు ఆకలిచావులకు గురయ్యారు. బ్రిటీష్ పాలకులు... ఉపాధి కోల్పోయిన లక్షలాది మందిని వలస కార్మికులుగా బ్రిటీష్ వలస రాజ్యాలకు రవాణా చేశారు. 1857 ప్రాంతంలో బ్రిటీష్ వలసవాదుల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు పెద్దఎత్తున తిరుగుబాటు చేశారు. మీరట్‌లో ప్రజలు, సైనికులు అసంతృప్తికి గురై బ్రిటీష్ అధికారానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. దానితో బ్రిటీష్ ప్రభుత్వం ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనను రద్దు చేసి భారతదేశంలో తమ స్వయం పాలనను నెలకొల్పారు. 1857 తిరుగుబాటు తర్వాత బ్రిటీష్ వారు పాత పద్ధతులలో భారతదేశాన్ని పరిపాలించలేమని గ్రహించి 19వ శతాబ్దం మధ్యకు ఆధునిక పరిశ్రమలు భారతదేశంలో నెలకొల్పారు. రైల్వే లైన్లు, టెలిగ్రాఫ్, ప్లాంటేషన్, బొగ్గుగనులు, బట్టలు, జనపనార వంటి పరిశ్రమలను ప్రారంభించారు. 1839లో బ్రిటీష్ టీ కంపెనీ స్థాపించారు. బొగ్గు తవ్వకం 1774 నుండే ప్రారంభమైంది. 1858లో మొదట జనపనార మిల్లు బెంగాల్‌లో ఉత్పత్తి ప్రారంభించింది. 1852లో మొదటి రైలుమార్గం వేశారు. 1874లో భారతీయ పెట్టుబడిదారీ వర్గం ఆవిర్భవించి పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించారు. 1874లో మిలిటరీ కాంట్రాక్టరు టాటా నాగపూర్‌లో వస్త్ర పరిశ్రమను స్థాపించారు. ఇనుము, ఉక్కు పరిశ్రమలలో కూడా వీరు ప్రవేశించారు.

కరువు కాటకాలతో ఆర్థికంగా చితికిపోయిన రైతాంగం, ఉపాధి కోల్పోయిన చేతి వృత్తుల వారి నుండి నూతన కార్మికవర్గం నాటి ఆధునిక పరిశ్రమలలో ఆవిర్భవించింది. భారత కార్మికవర్గానికి ఎటువంటి హక్కులు లేకుండా దోపిడి చేసే మృత్యు గృహాలుగా నాటి బ్రిటీష్ కంపెనీలు భారతదేశంలో పనిచేశాయి. 12, 16, 18, 23 గంటల పాటు భారతీయ కార్మికులతో పని చేయించేవారు. శెలవు దినాలు లేవు. పిల్లలను సైతం పెద్దలవలె పనిచేయించారు. యంత్రాలలో పడి చనిపోయినా, అవయవాలు కోల్పోయినా ఎటువంటి విలువలేదు. ఆటవిక చట్టాలు రాజ్యమేలేవి. 1852 నుండి 1880 వరకు బ్రిటీష్ దోపిడీకి ఎదురులేదు. గనుల్లో పనిచేసే వారికి అతి తక్కువ వేతనాలు ఇచ్చేవారు. గనులంటే



కార్మికులకు యమ కూపాలుగా మారిపోయాయి. పురుషులు, స్త్రీలు, పిల్లలను తమ స్థావరాలలో మందలుగా ఉంచి పని చేయించేవారు. బ్రిటీష్ కంపెనీలు కార్మికుల కర్కసంగా ఉండేవి. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు పని చేయించేవారు. ఎలక్ట్రికల్ బల్బుల ప్రవేశంతో పని పరిమితులూ తొలగించారు. ఈ కాలంలో యాజమాన్యా లకు లాభాల పంట పుష్కలంగా పండింది. భారతీయ కార్మికులు నిరక్షరాస్యులుగా, రైతు మనస్తత్వంతో వెనుకబడి ఉండేవారు. కుల విభజనతో ఉన్న కార్మికులు తిరగబడేవారు. 1827లో కలకత్తా పల్లకి బోయిలు సమ్మె చేశారు. పడవలు నడిపేవారు, టాంగావాలాలు వారికి మద్దతుగా నిలిచారు. కచార్ తేయాకు తోట కార్మికులు 1855-57 ప్రాంతంలో సమ్మె చేశారు. 1862లో హౌరా రైల్వే కళాసీలు,. ఈస్ట్ ఇండియా రైల్వే క్లర్కులు, 1877లో నాగపూర్ ఎంప్రెస్ మిల్లు కార్మికులు సమ్మెలు చేశారు. 1882-90 మధ్య 25కు పైగా సమ్మెలు జరిగాయి. 1905 బెంగాల్ విభజన భారత కార్మికవర్గ చైతన్యానికి దోహదపడింది.. బెంగాల్, పంజాబ్ కార్మికులతో పాటు దక్షిణాది ప్రాంత కార్మికులు సైతం పోరాటంలో పాల్గొన్నారు. ఈ కాలంలో అనేక కార్మిక సంఘాలు, అసోసియేషన్‌లు ఆవిర్భవించాయి. గవర్నమెంట్ ప్రెస్ వర్కర్స్ యూనియన్(1903),ది ప్రింటర్స్ యూనియన్ కలకత్తా(1905,) ఇండియన్ టెలిగ్రాఫ్ అసోసియేషన్(1906) బోంబే పోస్టుమాన్స్ యూనియన్ (1907), మద్రాసు లేబర్ యూనియన్(1908) వంటి పలు సంఘాలు పుట్టుకొచ్చాయి. ఉన్నత వర్గాలకు చెందిన వారు అమాల్గమేటెడ్ సొసైటీ ఆఫ్ రైల్వే సర్వెంట్స్(1907), కాంగార్ హిత వర్ధక్ సభ, బొంబాయి(1910) తదితర సంఘాలు ఏర్పరచుకున్నారు. 1908లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు బాలగంగాధర్‌తిలక్‌ను దేశద్రోహ నేరంతో అరెస్టు చేసి 6 ఏళ్ళు శిక్షకు గాను బర్మాలోని మాండలే జైలుకు పంపారు. ఈ సందర్భంగా 2 లక్షల మంది బొంబాయి కార్మికులు 6 రోజుల పాటు తొలి రాజకీయ సమ్మె పోరాటాన్ని జరిపారు. 1917లో రష్యా విప్లవం విజయవంతం కావటంతో ప్రపంచమంతా కార్మికవర్గ చైతన్యం వెల్లివిరిసింది. భారత కార్మికవర్గానికి నూతన జవసత్వాలు సంతరించుకున్నాయి. చాలామంది జాతీయోద్యమం నుండి ట్రేడ్ యూనియన్ రంగంవైపు దృష్టి సారించారు. అనిబీసెంట్, బి.పి.వాడియా, చక్కరాయి చెట్టియార్, సింగారవేలు సెట్టియార్, లాలా లజపతిరాయ్, దివాన్ చమన్‌లాల్, సి.ఆర్.దాస్, ఎస్.ఏ.డాంగే, శివనాథ్ బెనర్జీలు యూనియన్ల నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించారు. 1920 నాటికి చిన్న, పెద్ద యూనియన్లు దేశవ్యాపితంగా నిర్మాణంలోకి వచ్చాయి. 1917లో రష్యాలో లెనిన్ నాయకత్వంలో జరిగిన విప్లవం ప్రపంచంలో

పీడితజాతి జనులలో నవ చైతన్యాన్ని కలిగించింది. కార్మికోద్యమాలకు నూతన జవసత్వాలను అందించింది. భారత కార్మికవర్గం నూతన దృక్పథంతో ముందుకు సాగేందుకు అక్టోబరు మహావిప్లవం ఎంతో దోహదకారిగా పనిచేసింది. దీనికి తోడు రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ దేశ కార్మికవర్గాన్ని తట్టిలేపింది. దేశం అన్ని ప్రాంతాలలో కార్మికవర్గం అంతకు ముందెన్నడూ చూడని రీతిలో ఆందోళనలు, సమ్మెలు నిర్వహించింది. 1919 ప్రారంభం నాటికి 1,25,000 మంది కార్మికులు సమ్మెలలో ఉన్నారు. 1920 అర్ధ సంవత్సరం నాటికి 15 లక్షల మంది కార్మికులు పాల్గొన్న 200 సమ్మె పోరాటాలు దేశంలో జరిగాయి. వేల్సు యువరాజు బొంబాయి సందర్శిస్తే వేలాది మంది కార్మికులు నిరసన సమ్మె ద్వారా ఘన స్వాగతం చెప్పారు. ఈ సమ్మె పోరాట వెల్లువలో దేశవ్యాపితంగా ఒకే వేదిక ద్వారా కార్మిక వర్గాన్ని సంఘటితం చేయాల్సిన కేంద్ర కార్మిక సంఘం ఆవశ్యకత ఏర్పడింది. దీనితో అక్కడక్కడ ఉన్న కార్మిక సంఘాలు, గ్రూపులు 1920 అక్టోబరు 31న బొంబాయిలోని ఆంపైర్ థియేటరులో ప్రముఖ దేశభక్తుడు లాలాలజపతిరాయ్ అధ్యక్షతన జరిగిన సభలో ఎఐటియుసి పేరుతో తొలి కేంద్ర కార్మిక సంఘం ప్రారంభించారు.

ఎఐటియుసి ఆవిర్భావమే ఒక చారిత్రక సంఘటన, భారత కార్మికవర్గంపై ఇది విశేష ప్రభావం కనబర్చింది. జాతీయ స్థాయిలో కార్మికులను సంఘటితం చేస్తూ దేశం వెలపలి కార్మికులతో సంఘీభావం పెంపొందించుకుంది. పెట్టుబడిదారీ వర్గ దోపిడీకి వ్యతిరేకంగా తమ డిమాండ్ల సాధనకు పోరాటం సాగిస్తూ స్వరాజ్యం కోసం క్రియాశీలక పాత్ర వహించింది. భారతదేశంలో సోషలిస్టు రాజ్యస్థాపన, సంపూర్ణ స్వాతంత్ర్యం, కార్మికులను వర్గ దృక్పథంతో హక్కుల సాధనకోసం పోరాటాలకు సిద్ధపర్చటం, అంతర్జాతీయ కార్మిక సంఘీభావ దృక్పథం కల్పించడం, కార్మికులను స్వాతంత్ర్య ఉద్యమానికి సన్నద్ధం చేయటం లక్ష్యాలుగా ఎఐటియుసి పనిచేసింది. యావత్తు భారతశ్రామిక వర్గం ఒకే సైన్యంలా అరుణ పతాకం నీడన తమ హక్కుల సాధనకోసం పోరాడేందుకు ఎఐటియుసి ఆవిర్భావం తోడ్పడింది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి భారతదేశంలో ఎఐటియుసి ఊపిరిగా నిలిచింది. అంతర్జాతీయ కార్మికవర్గ సంఘీభావానికి ఒక ప్రతీకగా నిలిచింది. ఎఐటియుసి ఆవిర్భావం భారత కార్మికవర్గాన్ని తట్టి లేపింది. తమ హక్కుల సాధన దిశగా ఒక ముందడుగు వేసింది. 1921లో జరిగిన ద్వితీయ మహాసభల నాటికి ఒక్క ఏడాదిలోనే 3 లక్షల మందికి పైగా పాల్గొన్న 183 సమ్మెలు దేశవ్యాపితంగా జరిగాయి. సమ్మెల వెల్లువ, కార్మిక పోరాటాల నేపథ్యంలో 1926 ట్రేడ్ యూనియన్ల రిజిస్ట్రేషన్ చట్టం వచ్చింది. 1923 ఫిబ్రవరి 3న సైమన్ కమిషన్ బొంబాయిలో కాలుపెట్టగానే 30 వేల మంది కార్మికులు సైమన్ గో బ్యాక్, సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలి అంటూ ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. 8 గంటల పని దినం కావాలని డిమాండ్ చేశారు. 1928లో జరిగిన 203 సమ్మెలలో 5లక్షలకు పైగా కార్మికులు పాల్గొన్నారు. 3 కోట్ల 16లక్షలకు పైగా పనిదినాలు నష్టం జరిగింది. ఈ సమ్మెలు దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ జరిగాయి. రైల్వే, జౌళి కార్మికులు, బట్టల మిల్లు కార్మికులు, ఓడరేవు, డాక్, మెరైన్ కార్మికులు సమ్మెలు చేశారు. జంషడ్‌పూర్‌లోని టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, నిజాం స్టేట్ రైల్వే, కలకత్తా మున్సిపల్ కార్మికులు మరెన్నో పరిశ్రమలలో ఈ సమ్మెలు జరిగాయి. ...చింది. పోలీసు కాల్పులు, లాఠీ ఛార్జీలు, అరెస్టులు నిర్బంధాలు కార్మికుల దృఢ సంకల్పం ముందు నిలబడలేకపోయాయి. బ్రిటీష్ ప్రభుత్వం 1928లో కార్మిక వివాదాల బిల్లును తీసుకువచ్చింది. దీనిని ఎఐటియుసి తీవ్రంగా వ్యతిరేకించింది. 1929లో బ్రిటీష్ ప్రభుత్వం కూలదీసే కుట్ర పన్నారనే ఆరోపణతో మీరట్ కుట్ర కేసులో 31 కార్మిక, రైతు నాయకులపై బనాయించి అరెస్టు చేశారు. నాలుగు సంవత్సరాలు విచారణ జరిపి నాయకులకు యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్షలు విధించారు. కార్మిక సంఘాల శక్తిని అంచనా వేసి మొగ్గలోనే కమ్యూనిస్టు భావాలను చిదిమివేయాలనే ప్రభుత్వ కుట్ర నీతిలో భాగమే ఈ మీరట్ కుట్రకేసు. గాంధీజీ సైతం నాయకుల అరెస్టును ఖండించారు. మోతీలాల్ నెహ్రూ స్వయంగా కోర్టుకు వచ్చి ముద్దాయిల తరపున వాదించారు. బొంబాయి కార్మికోద్యమానికి కేంద్ర బిందువుగా ఉన్న గిర్నికాంగార్ యూనియన్‌ను చిదిమివేయాలనే బ్రిటీష్ పాలకుల కుతంత్రాలను సంఘటిత కార్మికవర్గం ఎదుర్కొని నిలబడింది. గూండా చట్టం, నేరస్థాయి బెదిరింపు చట్టం, ట్రేడ్ యూనియన్ల సమావేశాల నిషేధం, సమ్మెలలో పోలీసుల అనవసర జోక్యం వంటి చర్యలను ఎఐటియుసి తీవ్రంగా ప్రతిఘటించి నిలబడింది.

పని గంటలు తగ్గింపు కొరకు ఎఐటియుసి జరిపిన పోరాట ఫలితంగా 1920లో 10 గంటల పనిదినం నిర్ణయమైంది. 1930-పోరాటల వల్ల 9గంటల పనిదినం సాధించారు. స్వాతంత్ర్యానంతరం 1948లో 8గంటల పనిదినాన్ని అమలులోకి తెచ్చుకున్నాం. సామ్రాజ్యవాదం, వలసవాదం, యుద్ధ వ్యతిరేక పోరాటాలకు ఎఐటియుసి నేతృత్వం వహించింది. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కార్మికుల క్రియాశీలక పాత్రకు ఎఐటియుసి నాయకత్వం తోడ్పడింది. దేశ కార్మికుల ఆర్థిక, రాజకీయ సామాజిక హక్కుల సాధనలో అగ్రభాగాన నిలిచింది. దేశ కార్మికవర్గ మహోజ్వల భవిష్యత్తు కోసం, చట్టబద్ధ హక్కుల కోసం పోరాడి ఎన్నో విజయాలను సాధించింది. సోషలిజం లక్ష్యంగా దోపిడీ లేని నూతన సోషలిస్టు రాజ్యస్థాపన కోసం అసమాన త్యాగాలను చేసింది. వర్గ దృక్పథంతో ఉత్పత్తి సాధనాల పంపిణీ, సామాజికీకరణ కోసం పోరాడింది. కార్మికవర్గ ఐక్యత, పోరాట స్ఫూర్తి, త్యాగంతో పోరాడి విధానాన్ని అనుసరించి కార్మికవర్గ ప్రయోజనాలకు ఒక కరదీపికగా ఎఐటియుసి నిలిచింది.

జాతీయోద్యమంలో అతివాద, మితవాద పోకడల మధ్య సైద్ధాంతిక ఫలితంగా కార్మిక రంగంలోని కమ్యూనిస్టుల వామపక్ష భావాలు గల జాతీయవాదులు, మితవాద సంస్కరణ వాదులకు రాయల్ కమిషన్ పట్ల అంతర్జాతీయ కార్మికసంస్థ అనుబంధంపై ఏర్పడ్డ విభేదాలు చీలికకు దారితీసింది. మితవాదులు 10వ మహాసభ నుండి బయటకు వెళ్లి పోటీ సమావేశం నిర్వహించడంతో ఎఐటియుసి మొదటి సారిగా చీలికకు గురైంది. చీలికవాదులు 1929 డిసెంబరు 1న వేరే సమావేశం జరిపి "ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్" (ఐటియుఎఫ్) ను నెలకొల్పారు. తరువాత కార్మికవర్గ స్వతంత్ర రాజకీయ పాత్ర విషయంపై కాంగ్రెసు కమ్యూనిస్టు శక్తుల మధ్య సిద్ధాంత విభేదాల ఫలితంగా ఎఐటియుసిలో

మరో చీలిక వచ్చింది. విప్లవ రాజకీయ సిద్ధాంతాలపై విశ్వాసమున్న కొందరు "రెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్" అనే నూతన సంస్థను స్థాపించారు. 1935 ఏప్రియల్ 14న జరిగిన 14వ మహాసభలో తిరిగి ఎఐటియుసిలో విలీనం అయ్యారు. ఐతే 1946లో ఎఐటియుసి వర్గ పోరాట సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నాయకత్వం తమ స్వంత రాజకీయ, సిద్ధాంత అవగాహనతో పనిచేసే కార్మిక సంస్థను స్థాపించాలని నిర్ణయించింది. 1947 మే 3, 4 తేదీలలో ట్రేడ్ యూనియన్ల లో పనిచేస్తున్న కాంగ్రెసు నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని ఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అనే (ఐఎన్‌టియుసి) సంస్థను ఏర్పాటు చేశారు. 1946లో జరిగిన ఎన్నికలలో పంజాబు, సింధు, బెంగాల్ మినహా మిగిలిన ప్రాంతాలలో కాంగ్రెసు మంత్రివర్గాలను ఏర్పాటు చేసినా కార్మిక వ్యతిరేక వైఖరిని అవలంబించారు. రిట్రెంచ్‌మెంట్లు, కరువుభత్యం వంటి సమస్యలపై పోరాటాలు కొనసాగాయి. డాॱసురేష్ చంద్ర బెనర్జీ అధ్యక్షునిగా, ఖండూభాయ్ దేశాయ్ కార్యదర్శిగా మరో 19మందితో తాత్కాలిక కార్యవర్గం ఏర్పడింది. ఐఎన్‌టియుసికి యజమానుల ఆశీస్సులు పుష్కలంగా అందాయి. 1948లో సోషలిస్టుల నాయకత్వంలో హింద్ మజ్దూర్ సభ (హెచ్.యం.ఎస్) ఏర్పడింది. రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ టియుసిసిని స్థాపించింది. 1955లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) భారతీయ మజ్దూర్ సంఘ్ (బియంఎస్)ను ఏర్పాటు చేసింది. 1970లో సిపిఐ(యం) ద్వారా ఎఐటియుసిని చీల్చి సిఐటియు వచ్చింది. సిపిఐ(యం.ఎల్) నాయకత్వంలో ఎఐసిసిటియు ఏర్పాటయ్యింది. ఆ తర్వాత ప్రతి రాజకీయ పార్టీ తమ అనుబంధ కార్మిక సంఘాలను నెలకొల్పాయి. దీనితో కార్మిక ఐక్యత దెబ్బతిన్నది. ప్రస్తుతం అధికార బలంతో బిఎంఎస్, ఐఎన్‌టియుసి 1, 2 స్థానాలలో ఉన్నాయి. ఎఐటియుసి 3వ స్థానంలో, హెచ్.ఎం.ఎస్ 4వ స్థానంలో, సిఐటియు 5వ స్థానంలో ఉన్నాయి. స్వాతంత్ర్యం అనంతరం దేశ వ్యాపితంగా ఎఐటియుసి తదితర కార్మిక సంఘాలు నిర్వహించిన ఉద్యమాల ఫలితంగా పారిశ్రామిక వివాదాల చట్టం-1946, ఫ్యాక్టరీల చట్టం-1948, గనుల చట్టం-1952, మోటారు రవాణా కార్మిక చట్టం-1961, కాంట్రాక్టు కార్మికచట్టం-1930, బాల కార్మిక నిషేధ చట్టం-1986 వంటి పలు చట్టాలు అమలులోకి వచ్చాయి. దేశంలో వివిధ రంగాలలో పనిచేసే లక్షలాది మంది ఉద్యోగులు స్వతంత్ర ఫెడరేషన్లు ఏర్పాటు చేసుకున్నారు. బ్యాంకులు, ఇన్సూరెన్స్, బిఎస్ఎన్ఎల్, రైల్వే వంటి రంగాలలో ఈ ఫెడరేషన్లు ఆవిర్భవించాయి. ఎటువంటి రాజకీయ అనుబంధం లేని కొన్ని స్వతంత్ర కార్మిక సంఘాలు, కాన్ఫెడరేషన్లతో ఉమ్మడి సమస్యలపైన ప్రభుత్వాల ఉద్యోగ కార్మిక విధానాలపైన దేశ వ్యాపిత ఐక్య కార్యచరణను ఈ సంస్థలు నిర్వహించాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో ప్రభుత్వాలు ప్రభుత్వ రంగానికి ప్రాధాన్యత ఇచ్చాయి. అనేక సంస్థలు ప్రజల సంపదతో నిర్మితమయ్యాయి. ప్రభుత్వ ప్రైవేటు రంగాలకు సమ ప్రాధాన్యత కల్పించారు. కానీ ఇటీవల కాలంలో ముఖ్యంగా 1990 దశకం ప్రారంభం నుండి సంస్కరణల పేరుతో ప్రభుత్వ రంగం నిర్లక్ష్యానికి గురైంది. ప్రైవేటు గుత్త పెట్టుబడిదారుల పాత్ర పెరిగి దేశ అభివృద్ధి ఫలాలు కొద్దిమంది చేతుల్లోకి వెళ్ళి అనేక బహుళజాతి కంపెనీలు, విదేశీ కంపెనీల ప్రాబల్యం పెరిగింది. విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పేరుతో కార్మికవర్గం హక్కులపై దేశంలో ప్రభుత్వాలు దాడులు ప్రారంభించాయి. సెజ్‌ల పేరుతో పారిశ్రామిక వాడలు నిర్మించి కార్మిక చట్టాలు, ప్రజాస్వామిక హక్కులు లేకుండా కార్మికవర్గ దోపిడికి తెరతీశారు. ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు తిలోదకాలు ఇచ్చారు. తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ పని చేయించేకునే విధానం ప్రవేశపెట్టారు. ఐఎల్ఓ లాంటి అంతర్జాతీయ సంస్థలలో భాగస్వాములుగా ఉన్న ప్రభుత్వాలు వాటి నిబంధనలను నిర్లక్ష్యం చేస్తూ వచ్చాయి. దేశంలోని కార్మిక చట్టాలను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు ప్రభుత్వ రంగంలో సైతం శాశ్వత స్వభావం కలిగిన పనులలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమిస్తూ ఉద్యోగ భద్రతకు తిలోదకాలు ఇచ్చారు. రవాణా, వైద్యం, మున్సిపల్ వంటి సర్వీసు రంగంలో కాంట్రాక్టు ఉద్యోగుల, కార్మికుల సంఖ్య పెరిగిపోయింది. దీనికి తోడు ప్రభుత్వ ఉద్యోగాలను సంస్కరణల పేరుతో తగ్గించివేయడం, కాంట్రాక్టీకరణ ఫలితంగా ఉపాధి అవకాశాలు తగ్గిపోయి నిరుద్యోగం తీవ్రస్థాయిలో పెరిగి పోవటంతో అసంఘటిత రంగంలో పనిచేసే వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. మొత్తం దేశంలో 48 కోట్ల మంది శ్రామిక జనం ఉంటే వారిలో 45కోట్ల మందికి పైగా అసంఘటిత రంగంలో అరకొర వేతనాలతో కనీస వేతనాలు అమలు కాక దోపిడీకి గురవుతున్నారు. ప్రభుత్వ స్కీంలలో 1కోటి మంది అత్యధిక భాగం మహిళలు అత్యంత దారుణ పరిస్థితులలో గౌరవవేతనం పేరుతో శ్రమదోపిడీకి గురవుతున్నారు. వీరిపై కనీస సానుభూతి కూడా పాలకులకు లేదు. వీరికి ఎటువంటి కార్మిక చట్టాలు, హక్కులు వర్తించవని చెబుతున్నారు. వీరి ఉపాధిలో తరచు రాజకీయ జోక్యం కల్పిస్తూ బ్రతుకు భయంతో జీవిస్తున్నారు. ఇక ఫార్మా, సిమెంట్, కెమికల్, రంగులు, పంచదార, కాగితం పరిశ్రమ, జూట్, స్పిన్నింగ్, జిన్నింగ్, ఆటో మొబైల్, సెక్యూరిటీ ఏజెన్సీలలో పనిచేసే కార్మికుల పరిస్థితి దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్నట్లుగా ఉంది. ఇక స్వయం ఉపాధి రంగాలైన ఆటో, హమాలీ, భవన నిర్మాణ, వీధి విక్రయదార్లు, డ్వాక్రా, పొదుపు సంఘాలు, చేతి వృత్తులు, చేనేత, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, టైలరింగ్, రజక వంటి అసంఘటిత కార్మికులకు ఎటువంటి చట్టం గాని రక్షణ గాని లేదు. స్వాతంత్ర్యం అనంతరం దేశం ఎంత అభివృద్ధిని సాధించినా ప్రభుత్వాల ప్రోత్సాహకం వల్ల కొద్ది మంది కార్పోరేట్ వర్గాలు మాత్రమే ప్రయోజనం పొందుతున్నారు. 1991 సంస్కరణలు... దేశంలో పెట్టుబడిదారి కార్పోరేట్ వర్గాలు అభివృద్ధి చెందడానికి, దేశీయ విదేశీ బహుళ జాతి కంపెనీలు తమ నయా ఉదారవాద ఆర్థిక విధానాలతో దేశ సంపదను దోపిడీ చేయడానికి మాత్రమే తోడ్పడ్డాయి. ఈ విధానాలను నిరసిస్తూ దేశవ్యాపితంగా అన్ని కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలను నిర్వహించాయి. 20 దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలు, 1990 దశకం నుండి నేటి వరకు జరిగాయి. పలుసార్లు చలో పార్లమెంట్, మహాపడావ్ ఆందోళనలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో పాలకవర్గాలకు ప్రాతినిధ్యం వహించే ఐఎన్‌టియుసి, బిఎంఎస్ కార్మిక సంఘాలు కూడా పాల్గొనడం విశేషం.

(తరువాయి వచ్చే సంచికలో)



అయిపోయింది. అందువల్ల, ఆయన సహాయం పంపలేక పోయాడు.

తరువాత ఢిల్లీని బ్రిటిష్ సైనిక దళాలు స్వాధీనం చేసుకున్నాయి. మొగల్ దర్బారు రికార్డులన్నింటిని బ్రిటిష్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. సైనిక సహాయం కోరుతూ బహదూర్‌షాకు హుకుంసింగ్, మీర్జాలు వ్రాసిన లేఖ ఆ రికార్డులలో లభించింది. వెంటనే బ్రిటిష్ ప్రభుత్వం హుకుంసింగ్, మీర్జాలపై చర్య తీసుకొనవలసిందిగా వారిద్దరు నివసించే హిస్సార్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది.

వెంటనే బ్రిటిష్ సైనికులు హంసిలోని హుకుంసింగ్, మీర్జాల గృహాలను సోదా చేశారు. వారిద్దరిని అరెస్టు చేశారు.

హుకుంసింగ్ పై ప్రభుత్వం కేసు పెట్టి, విచారణ జరిపించింది. రాజద్రోహ నేరారోపణపై హుకుంసింగ్‌కు మరణశిక్ష విధించ బడింది. మీర్జాకు కూడా ఉరిశిక్షనే విధించారు.

కోర్టు విచారణలో వారిద్దరు కూడా ఒకేరకమైన ప్రకటన చేశారు.

భారతదేశ స్వాతంత్ర్యాన్నే మేము కోరాము. సేచ్చా వాయువులు పీల్చే హక్కు ప్రతి మానవుడికి వుంది, ఈ హక్కును కోరడమే తప్పయితే, ఆ తప్పు చేసినందుకు ఎలాంటి శిక్ష అయినా, చివరికి ప్రాణ త్యాగమైనా చేయడానికి మేము సిద్ధమే.

"హిందూ– ముస్లిం సోదరులారా! మనలో మనమధ్య విభేదాలు కల్పించి, మనల్ని తమ బానిసత్వంలో కలకాలం వుంచాలని ఈ సామ్రాజ్యవాదులు పన్నే వలలో మీరు పడకండి. జాతి, మత, కులసంప్రదాయాల పాటింపును మీ గృహాల వరకే పరిమితం చేసుకోండి. మన సామాజిక, రాజకీయ, జాతీయ జీవితంలో మత, కుల భేదాలను పాటించకండి. జాతి ఏదైనా, మతం ఏదైనా, కులం ఏదైనా భారతీయులందరం ఒక్కటే. ఈ దేశంలో లభించే సౌభాగ్యాన్ని కాని, విపత్తునుకాని మనం సమానంగా పంచుకొనక తప్పదు. అందువల్ల, మనమందరం సమైక్యంగా మన స్వాతంత్ర్య సాధనకై పోరాడదాం. మేము మరణించినా, ఈ పోరాటం ఆగకూడదు. బానిసత్వంపై మనం ఎత్తినకత్తి స్వేచ్ఛా వాయువులు పీల్చే వరకు దించకూడదు, ఈ మహాపోరాటాన్ని కడకంటా కొనసాగించండి. విజయం మనదే"

బహుభాషా పండితుడైన హుకుంసింగ్ రచించినట్టు భావించబడే ఈ ప్రకటన ఎంత ఉత్తేజకరంగా వున్నది! భావి భారతదేశంలో జాతీయ సమైక్యం, సర్వజన సౌభాగ్యసాధన, సమతా సమాజ వ్యవస్థలను గురించి ఎంతటి బంగారుకలలను కన్నారు ఈ హిందూ ముస్లింసోదరులు! –

1858 జనవరి 19వ తేదీ ఈ ఇద్దరి మిత్రులను ఉరితీసే రోజు వారిని ఉరితీయనున్నందుకు బంధుమిత్రులు కొందరు కంటతడి పెట్టారుగాని, ఈ మిత్ర ద్వయం మాత్రం గంభీరంగా ఉరికంబానికి వెళ్ళి, వుచ్చుమెడకు తగిలించుకొన్నారు. వారిని ఉరితీసింది ఎక్కడో కాదు, హుకుంసింగ్ ఇంటి ముందే!

సామ్రాజ్యవాద ప్రభుత్వానికి హృదయంవుండదు. హుకుంసింగ్ అన్న కుమారుడు, పదమూడు సంవత్సరాల బాలుని కూడా అతనికి మరణశిక్ష పడకపోయినా, శత్రుశేషం వుండరాదని కాబోలు, వురితీశారు దారుణంగా, అమానుషంగా!


అంతేకాదు – ఈ స్వాతంత్ర్య యోధులను అవమాన పరచాలన్న ఉద్దేశంతో, వారి మత విశ్వాసాలను భగ్నపరచాలన్న దుశ్చింతతో దహన సంస్కారం జరగవలసిన హుకుంసింగ్ శరీరాన్ని సమాధి చేసింది. సమాధి చేయవలసిన మీర్జా శరీరానికి దహన సంస్కారం చేయించింది.

ఇలాచేసి, ఆ మృతవీరుల తోటి భారతీయులను బ్రిటిష్ ప్రభుత్వం మరింత రెచ్చగొట్టిందేగాని, వారిలో మరింతగా ప్రతీకారేచ్ఛను, స్వాతంత్ర్య పిపాసను రగల్చ గలిగిందేకాని మత విభేదాలకు అతీతులైన ఆ మహా వీరులిద్దరిని తాము ఏదో అవమానపరచినట్టు భ్రమపడడం హాస్యాస్పదం.

– తుర్లపాటి కుటుంబరావు

R.N.I. Regd.No. 27682/75 Postal Regd.No. VJ/171/2018-2020
Communism (Telugu Monthly) Vol : 45 No. 10 October 2020
Postage Date : 2, 3 Pages 44 Publishing on 28th

కమ్యూనిజం



పత్రికలో వెలువరించిన వ్యాసాల్లోని అభిప్రాయాలు ఆ వ్యక్తులకు మాత్రమే పరిమితం. సి.పి.ఐ.కి ఏవిధమైన సంబంధం లేదు.

సమకాలీన రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, తాత్విక, చారిత్రకాంశాలపై మార్క్సిస్టు దృక్కోణం నుండి అమూల్యమైన వ్యాసాలను అందించే "కమ్యూనిజం" పత్రిక చందాదారులుగా చేరండి.

వివరాలకు సంప్రదించవలసినవారు

మేనేజర్, కమ్యూనిజం, 0866-2431301; Cell : 8121223457, 9492366328

చందా వివరాలు

విడి ప్రతి	రూ.	15-00
సంవత్సర చందా	రూ.	150-00
జీవిత చందా	రూ.	1500-00

Email : editorcommunism@gmail.com
editcommun@gmail.com

చందాను ఎం.ఓ. లేక డి.డి. లేక పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆన్‌లైన్ అకౌంటు నెం. 3629002100011823 ద్వారా పై అడ్రసు పేర పంపగోరుతాం.

Printed and Published by **E. Nageswara Rao** for Visalaandhra Vignana Samithi
at Visalaandhra Press, Chandram Buildings, Vijayawada-520 004
Editor : **M.C. Venkateswarlu**

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA102M196
పుస్తకం పేరు	కమ్యూనిజం
తారీఖు	07 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	45
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	sk sharmila
పేజీలు విడదీసినది	sk sharmila
స్కాన్ చేసినది	akshaya
పరీక్ష చేసినది	LAKSHMI
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good